
# సూర్య విజ్ఞాన్ ఉపన్యాసాలు



# సూర్య విజ్ఞాన్ ఉపన్యాసములు

డా॥ ఎం. శ్రీరామకృష్ణ,

ఎం. ఎస్. సి. పి. హెచ్. డి.

తపస్సు, బ్రహ్మచర్యం - శ్రద్ధ - విద్యలతో ఏ ఆత్మను
అన్వేషించి ఆ ఆదిత్యుని పొందుచున్నారో వారు
మరలా జన్మించరు.

1995 వసంత పంచమి జ్ఞాన ఘట స్థాపన ధనముచే
సందర్భముగా ముద్రింపబడినది.

ప్రతులు : 1000

ALL RIGHTS RESERVED

వెల :

ప్రతులకు :
**Y. P. రామసుబ్బయ్య**
Dr No. 3-18-22
3వ లైను, పాత పట్టాభిపురం,
గుంటూరు-6
522 006

ముద్రాపకులు :
శ్యామలా ప్రింటర్స్
చీరాల - 523 155

# విషయ సూచిక

గురుదేవులు శ్రీరామ శర్మగారి పరిచయం
మాతృ శక్తి భగవతీ దేవి
అనుభూతుల ఆనంద హేల
మన సారధి - మన సచివుడు భూమిక
1. సువతి కర్మాణిలోకం ప్రేరయ తీతి సూర్యః
2. సమస్త బ్రహ్మాండం ఒకే చైతన్య శరీరం.
3. బ్రహ్మ చేతనపు ధృవ కేంద్రం.
4. ఋషు లిచ్చిన వెలలేని కానుక మధు విద్య.
5. జీవన విద్యను చక్కగా నేర్పె గురువు సూర్యుడు.
6. ప్రాణతత్వ మహాసాగరం - మహా ప్రాణం సవితా దేవత.
7. సూర్యరశ్మి యొక్క గుహ్య విజ్ఞానం అలౌకికం- అద్భుతం.
8. గాయత్రి మంత్రం అక్షయ శక్తి స్రోతంతో కలుపుతుంది.
9. రిద్ధి సిద్ధుల ద్వారం నాభి చక్రం.
10. సూర్యవేధన ప్రాణాయామంలో తనయందుగల
ప్రాణాగ్ని యొక్క జాగరణ.
11. నిద్రాణమైయున్న దానిని జాగృతం చేసే విశ్వాత్మయగు
సూర్యుని గూర్చిన ధ్యాన ధారణ.
12. ఆరోగ్యదాత - జీవన ప్రదాత సూర్యదేవుడు.
13. సర్వాంగ పూర్ణ చికిత్స దేవాధి దేవుడైన సూర్యుని
మహతీ భూమిక.
14. ఆదివారం ఉపవాసం ఎందుకు ?
15. సూర్య గ్రహణం, సాధనాత్మక రహస్యాలు.
16. సౌర కళంకములు - దైవీ ప్రకోపము-మహాక్రాంతి.

# తపోనిష్ఠ, యుగద్రష్ఠ, గురుదేవులు 'శ్రీరామశర్మ'గారి సంక్షిప్త పరిచయం

మహాత్ముల జీవన సరళిని పవిత్ర గంగానదితో పోలుస్తూ ఉంటారు. గంగ పుట్టిన ప్రదేశంలో దోసెడు జలంగా కనిపిస్తుంది. క్రమక్రమంగా విరాట్ స్వరూపంగా రూపు దాలుస్తుంది. ఎత్తైన కొండల చీల్చి వానికొక వినూత్న అందాన్ని కల్పిస్తుంది. లోతైన లోయలలో దిగి, వానిని సస్యశ్యామలం చేస్తుంది. అనేక భూములను తన శీతల స్పర్శతో పులకింప చేస్తుంది. ఇంకెన్నో జీవుల తపన తీరుస్తూ, దివ్యపదవికి అర్హులుగా చేస్తుంది. గంగ తనలోని బండరాళ్ళకు సైతం ఒక గుండ్రని అందమైన రూపుదిద్ది. వానిని సాలగ్రామంగా మార్చి పూజార్హతను కల్పిస్తుంది. అవతార పురుషుల జీవన సరళికూడా అలాగే దర్శన మౌతుంది.

ప్రజ్ఞావతారులైన, పరమపూజ్య గురుదేవులు శ్రీరామశర్మ ఆచార్య ఉత్తరప్రదేశ్‌లో, ఆగ్రా జిల్లాలోని అవల్ ఖేడా అనే గ్రామంలో 1911వ సం॥లలో సెప్టెంబరు 20న జన్మించారు.

మొదటి 15 సం॥ల వయస్సు వరకు గురుదేవుల జీవితం మామూలుగానే గడిచింది. ఉపనయనం నాటినుండి గాయత్రి మంత్రం చేసేవారు. వసంత పంచమి తిథినాటి బ్రహ్మీ ముహూర్తంలో అనేక జన్మలుగా తనకు మార్గదర్శకులైన దేవాత్మ సర్వేశ్వరానందుల సాక్షాత్కారం లభించింది. గత జన్మలలో ముఖ్యమైన జన్మలను తాను చేసిన లోక కల్యాణ కార్యక్రమాలను అతి స్పష్టంగా దర్శించారు. ఈ జన్మలో తన రాకకు కారణమైన క్రియా కలాపాలను, తాను సరిదిద్దవలసిన అనేక ప్రణాళికలను అపక్వంగా మిగిలి, ఈ కాలం మొలకెత్తవలసిన ఋషిపరంపర విశిష్ఠ బీజారోపణలను, రాబోయే కాలంలో భారతదేశాన్ని జగద్గురు స్థాయికి లేవనెత్తవలసిన 'గోవర్ధనగిరి' ప్రక్రియను గుర్తించారు. ఆ పరమ గురు చరణాలకు తన సంపూర్ణ జీవితాన్ని దత్తత చేశారు. నాటినుండి వసంతపంచమి తిథినే గురుదేవుల జన్మదినంగా జరుపుతారు. దాదాగురువుల ఆదేశానుసారం ప్రచండ తపస్సుతో విశ్వ స్థాయిలో అద్భుతమైన ప్రణాళికలను సాధించారు. ఈ కాలంలో శ్రీరామశర్మ గురుదేవుల ద్వారా ఈ పనులు నెరవేర్చుకున్న గురుసత్తా గురించి, గురుదేవులు విశ్వ ఉద్యానవనాన్ని వికశింప చేయడానికి చేసిన విశిష్ఠ కార్యకలాపాల గురించి సంక్షిప్తంగా తెలిసికొనగల్గడం మనందరి అదృష్టం.



భౌతిక విజ్ఞానానికి పాశ్చాత్య దేశాలు ఏ విధంగా అయువు పట్టో, అదే విధంగా ఆధ్యాత్మిక విజ్ఞానానికి భారతదేశం అందులో ముఖ్యంగా హిమాలయ క్షేత్రం చాలా ముఖ్యమైనవి. కొన్ని వేలమంది ప్రయోగ ఫలితాలు ఒక శాస్త్రజ్ఞుని మనోభూమిలో, ఒక 'వైజ్ఞానిక సిద్ధాంతంగా' – 'ఒక నియమంగా' రూపొందుతుంది. అదే విధంగా అనేక మంది చేతనత్వముమీద జరుపబడిన ప్రయోగాలు కొంతమంది విశిష్ట వ్యక్తుల ద్వారా ఆధ్యాత్మిక శక్తి కేంద్రాలుగా (లేక) గురుపరంగా, ఆధ్యాత్మిక నియమావళి వారిదైన విశిష్ఠ పంథాగా రూపొందుతుంది. కానీ, వీటన్నిటి వెనుక సృష్టి, స్థితి, లయ (లేక) బ్రహ్మ, విష్ణు, శివ, శక్తి కేంద్రాలుగా ఒకేఒక గురుసత్తా రూపు దాలుస్తుంది. దానినే గురుబ్రహ్మ,గురుర్విష్ణుః,గురుదేవో మహేశ్వరః అంటారు. ఈ Three in one Type చేతనత్వం తనని తాను భూః, భువః, స్వః లోకాలకు అంకితం చేసుకుంటుంది కనుక (లేక) దత్తమౌతుంది గనుక దీనిని దత్తావతారమని, ఇతర దేశాలలో 'నాథ్' సాంప్రదాయమని, ఆనంద సాంప్రదాయమని, సరస్వతీ సాంప్రదాయమని కూడా పిలుస్తూంటారు. శక్తిపరంగా దీన్ని తెలియపరచ వలసినప్పుడు "బ్రాహ్మీ-వైష్ణవి-రుద్రాణి"ల యొక్క కలయికగా (లేక) గాయత్రిగా, గుర్తిస్తారు. మూడు లోకాలకూ అతీతమైన శక్తియైనపుడు గురుసత్తాగా, మూడు

లోకాలలోనూ తన శక్తి నుపయోగిస్తున్నపుడు చేతనత్వంగా వ్యవహరింపబడుతున్న విషయాన్ని సూక్ష్మదృష్టితో అర్థం చేసికోవాలి. అందువల్లనే దేవతలనుంచి కూడా గురువు కాపాడగలడనే నిత్యసత్యం భావిస్తోంది.

5 వేల సం॥ల నుండి ఒక చేతనత్వం తనదైన విశిష్ట బాణిలో, గురుసత్తాయొక్క, దేవసత్తాయొక్క విభిన్న అంశములను ప్రయోగ పూర్వకమైన పరిశీలన చేస్తూ, ఈ రెండు వర్గాల సాధనా పరాక్రమం చూపించ గలిగే వ్యక్తులను 1980-2000 సం॥ల మధ్య, సూక్ష్మజగత్తులో జరుగుతున్న మహాభారతానికి 5 వర్గాలుగా కార్యోన్ముఖులను చేయడానికి మార్గదర్శక సూత్రాలనిచ్చి (ఇదే గురుదేవులు వేసిన పంచ వీరభద్ర సాధన) యుద్ధరంగంలో వారికి తగిన Flexi Bility [సరళత] నిచ్చి 5 సం॥లను తయారుచేసింది. కానీ, ప్రకృతిలోని విచిత్రమేమంటే, సంస్థలలో వున్న వ్యక్తులకంటె, సంస్థ బయట వున్న వ్యక్తులే ఆ సంస్థ ఆదర్శాలకు తగిన రూపకల్పన చేయగల్గుతారు. ఉదా:- అనేక ఆధ్యాత్మిక సంస్థలలో "ఈనాడు నారీయుగం ని" చెప్పబడుతోంది. అంతేగాక ప్రతీ ఆధ్యాత్మిక సంస్థా 'తాగుడు ఒక దురలవాటని' గొంతుక చించుకొని అరుస్తున్నాయి. కానీ, ఆంధ్రప్రదేశ్‌లో మద్యపాన నిషేధానికి నడుం కట్టింది స్త్రీ శక్తియే యైనా, మద్యపానం నిషేధించాలని ఆందోళన చేసిన



వారిలో ఆధ్యాత్మిక సంస్థల ప్రమేయం అంత ఎక్కువగా వున్నట్లు కనిపించలేదు. అందరం ఈ మధ్యనే జరిగిన పై విషయాన్ని గుర్తుంచుకోవాలి. "కబీరు లాహిరి మహాశయ, సమర్థ రామదాసు, శివాజి, మెహర్‌బాబా దత్త సాంప్రదాయంలోని [ప్రపంచానికి జీవితం అంకితం చేసిన] అనేక గురువులు శ్రీ రామకృష్ణ పరమహంస, మాతా-అరవిందులు, C. V. V. - బ్లావెట్స్కీ మొదలగు అనేక శక్తిధారల సమగ్ర, దీర్ఘ సూత్రమైన 'చేతనత్వ ధార' పూజ్యగురుదేవుల ద్వారా 5 ప్రచండ శక్తి ధారలుగా విభజింపబడి, సూక్ష్మ జగత్తులో ఒక ప్రచండ మహాభారత మీనాడు కొనసాగించబడుచున్నది. పాఠకులు వారి వారి భౌతిక జాతి, మత, కుల, లింగ, ఆధ్యాత్మిక నామకరణాలను దృష్టిలో వుంచుకోకుండా, కొంచెం నిష్పక్షపాత దృష్టితో తమని తాము పరిశీలించుకోగల్గితే, ప్రతీ ఒక్కరూ ఈ 5 సమూహాలలో ఏదో ఒకదానికి వారు తప్పనిసరిగా చెందుతారు. దానిని గుర్తించి అచేతనంగా (అన్ కాన్షస్‌లో) చేస్తున్న తమ కార్యకలాపాలను గుర్తించి, సచేతనంగా (Ac.ive in కాన్షస్) క్రియలుగా అభివ్యక్తపరచగలగాలి,

గాయత్రి పరివార్ :-

కేవలం గాయత్రి మంత్ర ఉపాసకులే గాక ప్రజ్ఞ నుపయోగించి, నిష్ఠగా, శ్రద్ధా పూర్వకమైన (కేవలం లక్ష్యదృష్టి

గల) సమూహం. భగవద్గీత 17వ అధ్యాయంలో చెప్పబడిన యోయచ్ఛ్రద్ధ స్స ఏవచ. అన్నదే నిజమైన గాయత్రి పరివార్. ఇంతేగాక త్రికరణ శుద్ధితో (మనో వాక్కాయ కర్మలచే) ఆచరణ ప్రధానమైన సమూహమే గాయత్రి పరివార్.

2. యుగ నిర్మాణ యోజన ;-

యుగమును మార్చుట అనగా ఆలోచనా విధానాన్ని మార్చివేయుట. త్రికరణ శుద్ధి లేనిదే ఆలోచనా సరళి మారదు. గాయత్రి పరివార్ వ్యక్తి మాత్రమే [ఆచరణ] యుగనిర్మాణ యోజనలో పాలుపంచుకొనగలడు. స్థూల, సూక్ష్మ, కారణ సంయమనం చేసికొన్న వ్యక్తి మాత్రమే మహర్లోక ప్రజ్ఞను [లేక] జ్ఞానగంగను క్రిందికి తేగలడు. ఈ స్థాయిలో చేసే పని యుగనిర్మాణ యోజన.

3. శాంతికుంజ్ ;-

మహర్షుల ద్వారా ఉంపబడిన, అనేక యుగములలోనున్న అపక్వమైన వారి 'జ్ఞాన గంగ ధార'లను, హిమాలయాలలో ఉచ్ఛశిఖరాల నుంచి హరిద్వార్ మైదానపు ప్రాంతం వరకు తీసుకువచ్చే ప్రయత్నమే శాంతికుంజ్. అనగా ప్రజ్ఞామయ స్థితిలో నున్న వ్యక్తుల సమూహం. సూక్ష్మలోకాలలోవున్న మహర్షుల చేతనత్వాలతో సంపర్క్మేర్పరచుకొని, వారి క్రియా కలాపాలను బీజరూపంలోనే గాక, అనంతమైన శాంతిచ్ఛాయనిచ్చే



ధృఢ మనోభూమి కలిగిన ప్రజ్ఞా పుత్రుల విశిష్ఠ పరిశోధనా కేంద్రం.

4. బ్రహ్మ వర్చస్ :-

5 కర్మేంద్రియములు, 5 జ్ఞానేంద్రియములు, 5 ప్రాణాలు 5 తన్మాత్రలు, మనోబుద్ధి చిత్త అహంకారములు ఈ 24 గురు సత్తాయొక్క ఆధీనంలో కెళ్ళిపోయిన 24 శక్తి కేంద్రాలుగా పని చేయుటమే బ్రహ్మవర్చస్ అనే సంస్థ, నిజానికి 'అనసూయ, అత్రి' పుత్రుడైన దత్తుడు తనకి వున్న 24 గురువుల గురించి, 'గురుగీత'గా చేసిన ప్రస్థాపనే ఈ 24 శక్తి రూపాలు. వీనికి వున్న వర్ణములు, మంత్రములు, యంత్రములు, స్వరూపము లను అర్థం చేసికొని, తన శరీరమును, విరాట్ శరీరములో కలపడమే ముఖ్యోద్దేశ్యంగాగల వ్యక్తుల సమూహం బ్రహ్మవర్చస్.

5. విశ్వకుండలినీ మంథన :-

భారతదేశ కుండలినీ జాగరణ, శ్వాసనుపయోగించి అంతర్ముఖయాత్ర చేసి, సావిత్రీ శక్తిని ఉపయోగించుకుంటూ సౌరకుటుంబంలోని పృథ్వీగ్రహముయొక్క భూత, వర్తమాన పరిస్థితిని స్పష్టముగా అవగాహన చేసికొని, భవిష్యత్‌లో సౌరకుటుంబములోని పృథ్వీ గ్రహం యొక్క పాత్ర, దానిలో అఖండ భారతదేశం యొక్క పాత్రను గుర్తించిన దధీచిస్థాయి సమర్పణగా సంకల్పం కల్గిన వ్యక్తుల సమూహమే ఈ పరిధి

లోని కొస్తుంది. సహస్ర కుండీయ గాయత్రి యజ్ఞ పరంపరలో [అశ్వమేథ మాల] ఈ స్థాయిలో పని చేసే వ్యక్తుల యొక్క అత్యంత నగణ్య మైన క్రియాకలాపముల ప్రతిబింబము మాత్రమే.


ప్రఖర ప్రజ్ఞామూర్తులైన పూజ్య గురుదేవుల బహుముఖ మైన విశ్వకల్యాణ కార్యకలాపాల గురించి తెలిసిన మీకు కల్గిన సహజ స్పందనను క్షణికం కానివ్వకండి. ఆ అగ్నిని చల్లారనివ్వకండి, అది మీలో నవభారత శిఖరాలను నడుముకట్టి ఎక్కుతామనే సంకల్పంగా శాశ్వతమవ్వాలి.

అనేక వేల సంవత్సరాల నుండి పవిత్ర భారతదేశంలో జన్మించిన ప్రతీ వ్యక్తీపైన చెప్పబడిన 5 సంస్థలలో తనకి తెలియకుండానే తన పాత్రను నిర్వహిస్తున్నాడు. ప్రబుద్ధ వ్యక్తిత్వములు సంస్థపేరుబట్టి, వ్యక్తుల ఆచరణలను నిర్ణయించుకోకుండా, తమ సహజ ప్రాకృతిక చేతనత్వ అభివ్యక్తి, పై 5 సమూహాలలో దేనికి చెందుతుందో గుర్తించి, తీవ్రసంకల్పంతో తాము చెందిన సమూహాల మనో వైజ్ఞానిక లక్షణాలుగల వ్యక్తులతో సంపర్కమేర్పరచుకొని, కార్యోన్ముఖులౌతారని గురుసత్తాకి ప్రతినిధియైన యుగద్రష్ట, తపోనిష్ఠ వేదమూర్తి 'శ్రీరామశర్మ' ఆచార్య ఆకాంక్ష.

'కృష్ణం వందే జగద్గురుం'



# గురుపత్ని



భగవతీదేవి

# మాతృ శక్తి భగవతీదేవి

యోగనిద్రాస్థితుడైన ఆదిపురుషునకు అనంతంగా మారలేనను సంకల్పం కల్గించిన ఆ పరాశక్తి జగన్మాత. ఆ సంకల్పానుసారం కల్పారంభమున కన్ను విచ్చిన బ్రహ్మ దేవునకు సృష్టి సంరచనకు కావలసిన ప్రజ్ఞ నొసంగినదియు ఆమెయే. అలా దిగివచ్చిన సృష్టికి అసురీశక్తులు అడుగడుగునా అవరోధాలు కల్గించు సమయములో త్రిమూర్తులకు అండగా నిలచి, స్త్రీ మూర్తిగా ఇలకు దిగి వచ్చి, రాక్షస సంహారం గావించిన దుర్గ, అలనాటి మూలశక్తి స్వరూపమే. ఈ యుగంలో కూడా యుగసంధిలో ఏర్పడు విపత్కర పరిస్థితులను గమనించి విశ్వాన్ని రక్షించడానికి ఆనాటి విశ్వమాతయే భగవతీదేవిగా మన మధ్య తిరుగాడినది.

మాతాజీ 1923 వ సంవత్సరంలో ఆగ్రాలో జస్వంతరాయ్ కుటుంబంలో 14వ సంతానంగా జన్మించారు. స్త్రీ శిశువు జన్మించినందుకు విచారపడిన కుటుంబ సభ్యులపై కోపించిన ఆమె తాతగారు మాతాజీ జన్మ సమయాన్ని చూచి జగన్మాతే, ఈ ఇంట భగవతిగా జన్మించినదని ఆనందంతో చెప్పారు. ఆ నాటి

నుండి ఆద్య శక్తియైన ఆ శిశువు భగవతీ దేవిగా పెరిగి పెద్దవారైనారు.

తాను వచ్చిన పని తనకు తెలుసు. బాల్యంనుండి అమ్మ ప్రేమ, ఆప్యాయతలను అందరికీ పంచుతూ, స్నేహభావంతో వుండేవారు. సూర్యోపాసన చేసేవారు. 1943వ. సం॥లో పూజ్య గురుదేవులైన శ్రీరామశర్మ ఆచార్యగారి గృహిణిగా, వారి ఆధ్యాత్మిక జీవన సహచరిగా మారారు. అత్తగారింట అడుగిడిన నూతన వధువు "జీవన ప్రవంతిలో వ్యధలకు గురైన వారికి సేవ చేయటానికి హిందూ సంస్కృతిని పునరుద్ధరింప చేయడానికి నిర్ణయం తీసుకున్నారు". గురుదేవుల మార్గంలో నడిచే వారికి నాటి గురుకులంలోవలె తల్లి ప్రేమను పంచారు. పూజ్య గురువరుల సాధనకు ప్రేరణ-సహకారం సంపూర్ణంగా మాతాజీదే. వారి జీవిత చరిత్రే మాతాజీ చరిత్ర.

దాదా గురువుల అనుజ్ఞ ననుసరించిన గురుదేవుల సాధనా త్రిపుటిలో మొదటి 24 సం॥ల 24 మహాపురశ్చరణల గాయత్రి అయితే రెండవది అఖండ దీపస్థాపన. ఈ బాధ్యత పూర్తిగా మాతాజీదే. పసివాడిని చూసినంత జాగ్రత్తగా అఖండదీపాన్ని చూసుకునేవారు. ఈనాటికీ శాంతికుంజ్ తీర్థస్థలిలో దీన్ని మనం దర్శించుకుని, అనేక కఠిన సమస్యల నుండి సులభంగా పరిష్కారం పొందవచ్చు.



గురుదేవులు స్వాతంత్ర్య ఉద్యమంలో పనిచేసే రోజులలో కుటుంబ నిర్వహణకూడా మాతాజీదే అయింది. కొంచెం ధనంతో అతిథి మర్యాదలు కూడా నెరిపారు. రోజు కొంతసేపు నూలు వడికే వారు. అతిథులకు, శిష్యులకు స్వయంగా భోజనం తయారుచేసి పెట్టేవారు. మాతాజీ వివాహ జీవనంలో రెండు వసంతాలు గడిచాయో లేదో గాయత్రి పరివార్‌యొక్క సంపూర్ణ సంరక్షణ, అఖండజ్యోతి పత్రిక నిర్వహణ, పరివార్ పరిజనులకు ఉత్తర ప్రత్యుత్తరాలు మాతాజీ స్వయంగా నిర్వహించి లక్షల మందికి మార్గదర్శకురాలైనారు. ఈ పనులు నిర్వహిస్తూనే గురుదేవులు అజ్ఞాత వాసంలో వ్రాసిన ఒక పుస్తకాన్ని 'ఏకాంత సహచరులను' పేరిట విడుదల చేశారు.

1971లో గురుదేవులు హరిద్వార్‌లో శాంతికుంజ్ నిర్మాణం పూర్తిచేసి, హిమాలయ యాత్రకు వెళ్ళారు. శాంతికుంజ్ నిర్మాణానికి తన నగల నిచ్చేశారు. ఈ సమయంలో మాతాజీకివున్న బాధ్యతలతో పాటుగా శాంతికుంజ్ భూమిలో నిద్రాణమైయున్న సంస్కారాలను జాగృతం చేయడానికి 24 మహాపురశ్చరణల గాయత్రి అనుష్ఠానం చేయవలసి వచ్చింది. కొందరు కన్యలచే ఈ అనుష్ఠానం చేయించటమే గాక, వారికి చదువు నేర్పించారు. సంగీతము-చేతిపనులలో శిక్షణ నిప్పించారు. సంగీత ప్రవచనా విద్యగల దిట్టలుగా వారిని తీర్చిదిద్ది, యోగ్యులైన వరులకిచ్చి

కల్యాణంగూడా జరిపించారు. ఈ నాటికీ అక్కడి గాయత్రి మందిరంలో నియమాను సారంగా కన్యలు గాయత్రి జపం చేయడం మనం చూడగలం. ఇంతేగాక స్త్రీలకు టైలరింగ్, అలంకరణ, బిస్కట్లు, బ్రెడ్లు, స్వీట్సు తయారీలాంటి అనేక చేతి పనులు ఉచితంగా స్వావలంబన విద్యాలయంలో నేర్పబడతాయి. స్త్రీలలో పరదా పద్ధతిని తొలగించి, వారికి తగిన విద్య నేర్పించి, ఆర్థిక పరమైన స్వేచ్ఛకు తగిన అనేక శిక్షణలు మాతాజీ నేతృత్వంలో జరుగుతున్నాయి.

500 మంది సుశిక్షితులైన పురుషులు 50 సం॥లలో చేసే పనిని, 50 మంది సుశిక్షితులైన స్త్రీలు 5 సం॥లలో చేయగలరని, మాతృశక్తిని జాగృతం చేయాలని వివేకానంద చెప్పారు. అదే విషయాన్ని శాంతికుంజ్‌లో మాతాజీ సక్రియంగా మనకు చూపుతారు. శాంతికుంజ్‌లో, వేకువలో వ్యాయామశిక్షణనిచ్చిన స్త్రీ ఒక గంట అనంతరం యజ్ఞశాలలోను, మరొక గంటకు కార్యాలయంలో పనిచేస్తూ, ఇంకొక 3 గం॥ల అనంతరం సంగీత శిక్షణనిస్తూ, కొంత సమయం ఆశ్రమంలో పాఠశాల అధ్యాపకురాలిగా బహుముఖంగా అలసట ఎరుగని చిరునవ్వుతో మనకు కన్పిస్తుంది. పూర్తిగా ఇది మాతాజీ ఆశీఃఫలమే. ప్రఖర ప్రజ్ఞామూర్తులైన గురుదేవులు నాటిన ప్రాచీన ఋషి పరంపర బీజాలను మాతాజీ స-జల పూరకంతో మొలకెత్తింప చేశారు.




1983వ. సం॥లో గురుదేవులు సూక్ష్మీకరణ సాధనలో కెళ్ళి తెరమరుగైనారు. విశాల విశ్వాన్ని సత్యయుగం వైపు మరలించే బాధ్యత అమ్మ భుజానికి పూర్తిగా ఎత్తబడింది. (1990 లో) ఒకనాడు గురుదేవులు మాతాజీతో హఠాత్తుగా "శారదాదేవి" ఏం చేశారో మీకు తెలుసుకదా! అని అడిగారు. గురుదేవుల అంతరంగం అవగతమైన మాతాజీ "మీకేం కావాలో చెప్పండి" అన్నారు. రామకృష్ణ పరమహంస శరీరం వదిలాక, శారదామాయి తన పరివ్రాజక శిష్యులను లోకరక్షకులుగా శక్తివంతులుగా తీర్చిదిద్దింది. దేశవిదేశాలలో భారతీయ సంస్కృతి యొక్క శంఖారావం పూరింపచేసింది. భారతీయ ధర్మాన్ని ప్రతిష్ఠించింది అన్నారు. ఆ మాటలు విన్న మాతాజీ "మీకేం కావాలో చెప్పమని అడిగారు గురుదేవులను. గాయత్రీ జయంతికి తాను స్థూల శరీరం వదిలేయబోతున్నానని ప్రకటించే, కోట్లాది బిడ్డల భారాన్ని మాతాజీ చేతులలో వుంచారు గురుదేవులు.

భౌతికమైన దుఃఖాన్ని కనురెప్పల వెనుక దాచేసుకున్నారా తల్లి. "శ్రద్ధాంజలి" కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి, చెదరిన పరిజనుల గుండెలకు ధైర్యాన్ని ఇచ్చారు. వారి కన్నీరు తుడిచారు. గురుదేవుల వియోగంతో కార్యకలాపాలు క్షణం కూడా ఆగకుండా కళ్ళాలను చేత పట్టుకున్నారు. "శక్తిసంచార్ సాధనా దీక్షను" ఇచ్చి గాయత్రి పరివార్‌ని విశేష శక్తి సంపన్నులుగా

నా తరువాత అంతా నీదేగా" అన్నారు. ఆ మాట శిరసావహించిన మాస్టారు శ్రీరామశర్మగారి ప్రణాళికకు వారధిగా నిలిచారు.

పూజ్య గురుదేవుల వాణిని తనదైన బాణిలో అందచేస్తూ, అనేకానేక సాధనా శిబిరాలను వివిధ ప్రాంతాలలో నిర్వహిస్తూ ఋషివిద్యను మానవజాతి కందించుచున్నారు. గురుదేవుల మానస పుత్రులైన శ్రీరామకృష్ణులు నేటి ఆధ్యాత్మిక సాధకులకు మేటి సారధి. పంచకోశ జాగరణ, సూక్ష్మీకరణ సాధన, 'శ్రద్ధాతయ విభాగ యోగం అశ్వమేధం, అశ్వమేధ ఉపన్యాసాలు, సాధనా రహస్యాలు, గురుదేవుల ఆత్మకథ, సంస్కారాలు. (ఆధ్యాత్మిక సాధనలతో గూడిన లేఖా మాలలు) మొదలగు ఆధ్యాత్మిక పుస్తకాలు వీరి నుండి వెలుగు చూశాయి. సీక్రెట్ డాక్ట్రిన్ అను ఆధ్యాత్మిక గ్రంధములో ఒక భాగము ప్రస్తుతము వెలుగు చూడబోవుచున్నది. వీరు, గుంటూరు పట్టణములోని T. J. P. S. కాలేజీనందు కెమిస్ట్రి లెక్చరర్‌గా పనిచేయుచున్నారు.





డా॥ ఎం. శ్రీరామకృష్ణ

తీర్చిదిద్దారు. భారతీయ సంస్కృతి పరిరక్షణకు హిందూధర్మ
స్థాపనకు కృషి చేస్తామని లక్షల పరిజనులచే ఒకే వేదికపై శప
థం చేయిస్తూ "శపథ్ సమారోహ్" శిబిరాన్ని నిర్వహించారు.
50 లక్షల మందికిపైగా స్త్రీ, పురుషులు మాతాజీ మార్గ దర్శక
త్వంలో నడుస్తామని గురుదేవుల జన్మభూమి వృత్తికను చేతిలో
వుంచుకుని ప్రతిజ్ఞ చేశారు. (రామకృష్ణ పరమహంస నిర్యాణా
నంతరం స్వామి వివేకానంద నేతృత్వంలో ఇలాంటి శపథ్
సమారోహ కార్యక్రమం జరిగింది). చరిత్రాత్మకమైన నాటి
సంఘటనతో విశాల విశ్వం ఏకతా సూత్రంతో బంధింపబడేలా
చేశారు వందనీయ మాతాజీ. ఆనాడు వేదికపై నున్న మాతాజీ
"పూజ్య గురుదేవులు చేపట్టిన సాధనా ప్రణాళికకు ప్రేరణాశక్తిని
నేనే. మీలో ఎందరికో అన్నం తినే యోగ్యత లేకపోయినా
నేనే మీకు అన్నం పెడుతున్నాను. మీరు నిద్రలో మీ బాధ
లన్నీ మరచి పోతున్నారు. కానీ, నేను మీ అందరి బాధలు
తీసివేయడానికి క్షణం కూడా విశ్రాంతి తీసుకోడం లేదు. ఎందు
కని? మీరు నా బిడ్డలని. మీ ఉజ్వల భవిష్యత్ కొరకు నేను
కన్నీరు కార్చని రోజులేదు, మీరు సింహపు పిల్లలని గుర్తుంచు
కోండి. మీ తండ్రి ధర్మమే మీ ధర్మం. మీరంతా దేవసం
స్కృతియైన భారతీయ సంస్కృతి పునరుద్ధరణకు నాతో భుజం
భుజం కలిపి పనిచేస్తారని చూస్తున్నాను. నాకు తెలుసు మీ



ఆలోచనలు. నేను కాళినై వెంటపడతా. కొరడా తీసుకుని మిమ్ము
తరుముతూ మీచే పనిచేయిస్తాను" - అంటూ తన అవతారాన్ని
అప్రయత్నంగా ప్రకటీకరించారు జగజ్జనని. ఒకే వేదికపై అనేక
లక్షల మందిని ధర్మతంత్రానికి సిద్ధం చేయగల్గిన విదుషీమణి.

శ్రీరాముడు-శ్రీకృష్ణుడు కాలంలోవలె ఆ స్థాయిలో ఉచ్ఛ
స్తరీయమైన మేధాయజ్ఞాలు "అశ్వమేధ శృంఖలగా" మాతాజీ
కొనసాగించారు. ఇది మేధా జాగరణ కొరకు జరుగుతున్న విల
క్షణ ప్రయోగం. వీని ప్రభావం విశ్వస్థాయిలో వుంటుంది. సం
పూర్ణ ధరిత్రిపై దేవసంస్కృతి విశ్వసంస్కృతిగా రూపొందించ
డానికి జరుపబడుతున్న ఈ దిగ్విజయ యాత్రా సారధి మాతా
జీయే. అశ్వమేధ యజ్ఞాలు. కోట్లాది చేతనను ప్రభావితంచేస్తూ,
సత్యయుగ స్వప్నాన్ని సాకారితమొనరుస్తున్నాయి.

ఈనాటికీ శాంతికుంజ్ దర్శించే వేలమంది యాత్రికులకు,
(రోజుకు 5 వేల సంఖ్య) వివిధ సాధనా శిబిరాలలో పాల్గొనే
సాధకులకు, వివిధ హోదాలలోని వ్యక్తులకు, (అనేక పరిశోధ
కులు) ఉచిత భోజన, ఆధునిక వసతి సౌకర్యములు కల్పింప
బడుచున్నాయంటే అవి సాక్షాత్తు అన్నపూర్ణయైన మాతాజీ ప్రజ్ఞ
వలననే. గురుదేవులు అధిరోహించిన ఆధ్యాత్మిక సోపానాలలో
ఒక పాదం మాతాజీది మరొకటి గురుదేవులది. ఇచ్ఛాశక్తి, జ్ఞాన
శక్తి, క్రియాశక్తుల ఏకరూపం భగవతీదేవి అంటే అతిశయోక్తి

కాదు. తాను 70 సం॥లలో చేసిన వివిధ సాధనలు మాతాజీ కేవలం 6 నెలలో పూర్తిచేస్తారని ఆ శక్తిని గురించి గురుదేవులు స్వయంగా చెప్పారు.

పృథ్వీపైన స్వర్గం - మనుష్యులలో దైవత్వం యొక్క అభ్యుదయం స్పష్టంగా ఋజువయ్యే వరకు అవిరామంగా మన విధిని మనం నిర్వహించాలని మాతాజీ ఆకాంక్ష.

"బలిదాన క్షేత్రమే, మా-హం పూత్ తుమారే హై"

★



# అనుభూతుల ఆనందహేల

ప్రాంతమా అమలాపురం. అందులోనూ గీతాశ్రమం. "ఋషికల్పన సాధనా శిబిరం. నేతృత్వం,డా॥ మారెళ్ళ శ్రీరామకృష్ణగారు. (తేదీ 2-5-1994 నుండి 22-5-1994 వరకు)

ఎటుచూసినా సాధకుల ఆనందం, పరస్పర పలుకరింపుల కలకలారావాలే. ఉపదేశికులు గాకండి, సాధకులుగా తయారవ్వండనీ" లేఖనం ప్రతి ఒక్కరినీ ఒక్క క్షణం ఆపి, అడుగు ముందు వేయించింది.

శిబిరం ప్రారంభింపబడింది. శ్రీ రామకృష్ణగారి కంఠం శ్రావ్యంగా వినిపిస్తోంది. "పూజ్యగురుదేవుల" ఆనతి ననుసరించి మీరి "ఋషికల్పన సాధనా శిబిరం"లో పాల్గొనడానికి సంకల్పించారు. ప్రతీ విద్యకూ కొంత సిలబస్ వున్నట్లే ఆధ్యాత్మికతకూ ఒక సిలబస్ వుంది. దీనినే ఆధ్యాత్మిక భాషలో 'చతుర్దశ భువనాలు' (7+7=14) అంటాం. ఈ సాధనా కాలంలో మిమ్ము ఆ పదునాల్గు భువనాలలో త్రిప్పి తీసుకువస్తాను"

"సూర్యవిజ్ఞాన్, గురుదేవుల ఆత్మకథ-గాయత్రి మంజరి-[illegible]కరణ సాధన - కుండలినీ మహావిజ్ఞాన్ - అశ్వమేధం ఈ సాహిత్యాన్ని ఇక్కడ అధ్యయనం చేయాలి."

'మధువిద్య' అంది పుచ్చుకోమంటోంది. ప్రకృతియొక్క నియమమును తనకు అనుకూలంగా మార్చుకునే వాడే నిజమైన వైజ్ఞానికుడు. సూర్యుని యాంత్రికశక్తి, కాంతి, మాగ్నటిజం ఇవన్నీ భౌతిక పరమైన శక్తిధారలే. వీనిని మించి పైకి వెడితే దైవీ పరమైన శక్తులు లభ్యం "మహాప్రాణం సవితా దేవత" ద్వారా. ఈ సృష్టిలో ఏ విధమైన దైవత్వ లక్షణాలు ఎక్కడ కన్పించినా అదంతా సూర్యప్రభావమేనంటూ అనేక గుప్తసాధనల గుట్టును గమ్మత్తుగా విప్పిందీ ఉప-న్యాసమైన "గుహ్యవిజ్ఞానం అలౌకికం". సూర్యునియొక్క ప్రాణశక్తితో సంబంధం పెట్టుకోవాలంటే, మన శరీరంలోని 24 శక్తికేంద్రాలతో, శబ్ధోచ్చారణతో లింకు పెట్టుకోమంటూ మనందరిని మరింతగా విరాట్‌ని చేరువ చేస్తుందీ "గాయత్రి అక్షయ శక్తిస్రోతం."

అనేక రిద్ధి-సిద్ధులకు మూలకేంద్రం నాభి చక్రమే నను సత్యాన్ని నిరూపిస్తూ, విశేష శక్తిసంపన్నులయ్యే మార్గాన్ని మనకు చూపిందా అంశం. మన శరీరంలోని రత్నాల ఖనిని గుర్తింపచేసి, అవి మనసొంతం అయ్యే విధి విధానాన్ని మనకిచ్చిందీ "ప్రాణాగ్ని జాగరణ" భాగవతంలో దశమ స్కంధానికి ఎంతటి ఔన్నత్యం వుందో మనందరికి తెలిసిన విషయమే. పరమ గురువులు ఇక్కడా సరిగ్గా అదే స్థానంలో ప్రాణాగ్ని జాగరణ గురించిన విశిష్ట సూచనలిచ్చారు.



సౌరమండలం యొక్క దైవీయ జ్ఞానంతో చికిత్సా అనుసంధాన ప్రక్రియను జోడిస్తే రోగాల కారణం, నివారణల సూత్రం చేజిక్కుతుందంటూ డాక్టర్సుకి కొన్ని దిశా నిర్దేశిక సూత్రాలనిస్తోంది 'సర్వాంగ పూర్ణ చికిత్స'.

కేవలం ఆధ్యాత్మిక విజ్ఞాసులకు, సాధకులకేగాక, వైజానికులకు శాస్త్రవేత్తలకు డాక్టర్సుకు, యువతకు, అన్నిమతాల వారికి, అన్ని రంగాల వారికి ఈ పుస్తకంఎంతో మార్గదర్శకంగా నిలుస్తుంది. విజ్ఞానంతో ఆధ్యాత్మికతను జోడించ గల్గినపుడు, ఆలోచనా దిశను మార్చుకున్న క్షణంలో ఎలాంటి లాభాలను పొందగలమో స్పష్టంగా చెప్తూ మణిదీపికగా నిలచిన దీన్ని, మీరు కరదీపికగా చేసికొని అనంత లాభాలు పొందగలరని ఆశిస్తున్నాం. ఏ కోణంలో చూచి నా, మణి తనదైన ప్రత్యేక దర్శనం ఇవ్వగలదు. ప్రతీ వ్యక్తిని ప్రజ్ఞావంతునిగా తీర్చదిద్దగలిగే దీనినుపయోగించుకొని, వారసత్వంగా మనకు లభించే అపురూప ఆధ్యాత్మికతను అనుభవిస్తారని, ఇతరులకు ఆ దారిని చూపించగలరని ఆశిస్తున్నాను.

ఈ జ్ఞాన యజ్ఞంలో నా కింత చోటిచ్చిన కరుణామూర్తులైన గురుదేవుల పాదపద్మములకు శ్రద్ధాపూర్వక నమస్సుమాంజులులతో—

"రశ్మి"

పూజ్య గురుదేవులు "శ్రీ సర్వేశ్వరానందజీ" కార్యక్రమమేగాక, అనేక ఋషుల ప్రణాళికను చేపట్టారు. మీరందరూ గురుదేవుల ప్రేరణచే ఋషిచింతన, ఋషి జీవనం కావాలనే ఇక్కడ ఆశీనులయ్యారు. మరి మన శిబిర కార్యక్రమాన్ని ఏ ఋషి కార్యక్రమంతో ప్రారంభిద్దాం?

అంతే చర్చ ప్రారంభమై సరదాగా ఓటింగ్ పెట్టుకుని చూస్తే "పతంజలి" Ist Place. యోగాసనాలలో ప్రభుత్వ అవార్డు గ్రహీతలైన శ్రీ భైరవస్వామి మాస్టారిచే యోగాసనాలు- ఆశ్రమ నిర్వాహకులైన శ్రీ రెడ్డిగారిచే సూర్య నమస్కారాలు, శ్రీ శ్యామలరావుగారిచే ప్రాణాయామం"లతో ఉదయం 5 గంటలకే శిబిరం ప్రారంభించబడేది.

అలా, ఆ శిబిరంలో డా॥ శ్రీరామకృష్ణగారినుండి, గురుదేవుల వాణితో దిగి వచ్చినదే ఈ "సూర్యవిజ్ఞాన ఉపన్యాసాలు"

రెండవ వారంలో మాస్టారే స్వయంగా యజ్ఞకార్యక్రమం నిర్వహిస్తూ "సూక్ష్మీకృత యజ్ఞ ప్రక్రియ" చేయబోతున్నాం. జరిగే దాన్ని మౌనంగా గమనించండన్నారు. "అగ్నిస్థాపన" అనగానే ఒకే ఒక్క సూర్యకిరణం దిట్టమైన పై కప్పుగల(Top) యజ్ఞశాలనుండి సరిగా యజ్ఞకుండీలో సాక్షాత్కరించేది. అది △ త్రికోణం డైమన్ ○ వృత్తము" ఇలా మూడు రూపాలుగా మారి స్థిరంగా నిలిచేది. ఆ కిరణం, గాయత్రీ స్తవనం



పూర్తవగానే అగ్నిలో విలీనం అయ్యేది. ఇలా సరిగ్గా 3 రోజులు జరిగింది.

మూడవ వారంలో 'మాస్టర్'అమితోత్సాహంతో 'శాస్త్రజ్ఞులు చెప్పిన సూర్యకళంకాల ప్రమాదం మనకు లేదని ప్రకటించారు. అప్పుడు గుర్తు వచ్చింది అందరికీ.... ప్రతి వార్తాపత్రిక పత్రికలోనూ "సూర్యునిలో కళంకాలు ఏర్పడిన మూలంగా 1994 మే 16, ఉదయం 11 గంటలకు విపత్కర పరిస్థితులను ఎదుర్కొనవలసి వస్తుంది అని. గురుదేవుల కరుణకు చెమ్మగిల్లని కన్నులేదానాడు. శంకరజయంతి సందర్భంగా వివిధ 'సంస్కారాల' హడావిడి. ఆనాడు శిబిరంలో 'దీక్ష' తీసుకున్న ప్రతి ఒక్కరూ బ్రహ్మానందానుభూతిని పొందినవారే. గురుదేవుల కృపామృత వర్షంలో తడిసి ముద్దవని ప్రాణిలేదు.

నేను నీవే నేమొ ఎవరికిం దెలియు రాబోవు జన్మలు రాకపోకలకు" అనే మధురానుభూతి అణువణువు నిండగా.

మీ

రమణ

# మన సారధి-మన సచివుడు

ధర్మసంస్థాపనకు భూమిపై అవతరిస్తానని జగద్గురువు అభయమిచ్చారు. ఆ పరమ ప్రభువుయొక్క అనూయాయులుగా అనేక సిద్ధపురుషులు, అనేకానేక ఋషులు జన్మ తీసుకుంటారు.

భరతమాత పులకించగా అదే సంఘటన పునరావృత్తమైంది. 14-10-1948 న కృష్ణాజిల్లాలోని మచిలీపట్నంలో, శ్రీమతి సక్కుబాయి, శ్రీ కామరాజు అనే పుణ్య దంపతులకు ప్రథమ సంతానంగా 14-10-1948, అశ్వీయుజ శుద్ధ ద్వాదశి గురువారం నాటి 2.58 (P M) శుభ ఘడియలలో శ్రీరామకృష్ణ గారు జన్మించారు. బాల్యావస్థనుండి వీరి భౌతిక ఆధ్యాత్మిక విద్యలు కాశీలో తాతగారి సంరక్షణలో జరిగాయి.

శ్రీ రామకృష్ణగారు భౌతిక క్షేత్రంలో కెమిస్ట్రీలో పి.హెచ్.డి. పట్టా పొందారు. 'పరా' విద్యా క్షేత్రంలో వీరు 38 మంది గురువుల వద్ద విభిన్న సాధనా ప్రక్రియలు చేశారు. వారిలో ముఖ్యులు - బాలయోగిలాల్‌భయ్యా (అయోధ్య), పండిత్ గోపినాధ్ (కాశి), శోభామాత [కాశీ] రాం రమాపతి బ్యాంక్ వ్యవస్థాపకులు స్వామిరామకింకర్‌జీ [ఈ సంస్థ ఆర్తిలో సహా వున్న వారికి అవసరమైన రామనామాన్ని అప్పు ఇచ్చి వడ్డీతో తీసుకుంటుంది.]



భైరవ ఉపాసకులు, దుర్గా ఉపాసకులు. శ్రీ సూక్త ఉపాసకులు, సరస్వతీ ఉపాసకులు (ఈ నలుగురి పేర్లు తెలుపుటకు అనుమతి లేదు) అవధూత్‌రామ్ (కాశి) గారలు.

ఆధ్యాత్మిక విద్యలోని తన అనుభవాలు-అనుభూతులను చూస్తారే స్వయంగా ఇలా చెప్పారు "ఇరువది సంవత్సరములకు పైగా కాశీలో వుండి, పెక్కు గురువులవద్ద ఆధ్యాత్మిక విద్య నేర్చుకోడానికి నేను చాలా ప్రయత్నించాను. ఆధ్యాత్మికత అంటే భౌతిక జీవనానిక పూర్తి వ్యతిరేకంగా వుంటూ, రకరకాలైన మంత్రాల ననుష్టిస్తూ వీటన్నిటికి అతీతంగా వెళ్ళడమే ముక్తి అనుకునే వాడిని. వివిధ వ్యక్తులచే రచింపబడిన అనేకానేక ఆధ్యాత్మిక గ్రంథాలను చదివినప్పటికీ సాధనా విధానము ఒక నిర్దేశిత లక్ష్యాన్ని ఏర్పరచుకోలేదు.

1971 జూన్ 18న పూజ్య గురుదేవులు పండిత శ్రీరామశర్మ ఆచార్యుల దర్శనం తరువాత మానవజన్మ పరమావధి, యుగ పురుషుల ఋషుల కార్యక్రమాల వివరణ - రాబోవు సం॥లలో మానవజాతి పరిణామాలు, ముఖ్యంగా భారతదేశపుపాత్ర స్పష్టంగా అవగతమైనాయి"

ఆ క్షణంలోనే శ్రీరామకృష్ణులు, యుగఋషి చరణాలకు తనను తాను సంపూర్ణ సమర్పణ చేసికున్నారు. ఒకనాడు వేద మూర్తులైన గురుదేవులు "నేను తిన్నది తిని, నే కట్టింది కట్టు.

## పూజ్య గురుదేవులు



## శ్రీ రామశర్మ ఆచార్య

# భూమిక

సూర్యవిజ్ఞాన్ ఉపన్యాసాలు అన్న పేరు వినగానే భౌతిక మైన సూర్యుని గురించి చెప్పబడిన ఉపన్యాసం అనుకోవటం నిజంగా భ్రమే అవుతుంది "మానవుని శరీరం, విశ్వం యొక్క సంక్షిప్త సంస్కరణ" 'ఉప' అనే పదానికి అర్థం (అచ్చంగా అలాంటిదే ఇంకొకటి అని) మన కందరికి తెలిసినదే. ఇక "న్యాసం" అంటే భావం ఏమై వుంటుంది ? గురుదేవులు 'యజ్ఞ ప్రక్రియ' లో 'న్యాసం' అనే సోపానం గురించి చెప్తారు. ఈ ప్రక్రియలో యజ్ఞం చేస్తున్నవారు తమ కర్మేంద్రియములు, జ్ఞానేంద్రియములు పవిత్రమవుతున్న భావనతో క్రమంగా శరీరమంతా ఆ విరాట్ చేతనత్వాన్ని నింపుకుంటూ, చివరకు తానే అదిగా (విరాట్) రూపు దిద్దుకుంటాడు. కొన్ని పూజా విధా నాలలో అంగన్యాస - కరన్యాసాలని చెప్పబడుచున్నది కూడా అదే. ఆ విధంగా ఉపసూర్యులమైన మనని విరాట్ సూర్యునిగా తీర్చిదిద్దే సువర్ణలేఖినియే ఈ "సూర్యవిజ్ఞాన్ ఉపన్యాసాలు."

సూర్యుడు ఒక మండే అగ్నిగోళమనేది ఆయన భౌతిక ముద్రలే. ఆధిదైవిక స్వరూపము మన ఆలోచనలను అదుపు చేయుట ఆధ్యాత్మిక రూపంలో సుందరమైన భావనలకు ప్రేరణ నిస్తాయని నిరూపించాయి. మొదటి 3 Topics సంపూర్ణ ప్రపం తంలోని ఏ గ్రహంలోకైనా వెళ్ళి రావడానికి సోపానాలను

# 1. సువతి కర్మాణి లోకం ప్రేరయతీతి సూర్యః

ఈ శరీరం వెనకాతల ఒక చేతనత్వం వుంది. ఆ చేతనత్వం ఒక్కొక్క చోట ఒక్కొక్క సంబంధం కల్గి వుంది. రకరకాల సంబంధ బాంధవ్యాలు ఒకచోట కన్పిస్తున్నప్పటికీ, శరీర సంబంధాలు చాలా దూరం వరకు విస్తరిస్తాయి. సూర్యుడు ఈ స్థూల సూక్ష్మ జగత్తులో అంటే సృష్టి అంతటికి (సంపూర్ణసృష్టితో) సంబంధం కల్గియున్నాడు. ఈ సంబంధాలన్నీ సంపుప్తిస్థితిలో వుండవచ్చు. ఒక్కొక్కసారి చాలా దూర ప్రదేశంలోని బంధువులతో మనకు సంబంధం వుండవచ్చు. అలాగే భౌతిక జగత్తులోని సూర్యుడు. సూక్ష్మజగత్తులో సృష్టి అంతటిలో సంబంధం కలిగి వున్నాడు. ఆ సంబంధం అర్థం చేసుకుంటే సూర్యవిజ్ఞానం యొక్క మొదటి మెట్టు చాలా సులభంగా అర్థమౌతుంది. సంబంధం నిరంతరం ఉంది. అయితే అది జాగ్రదస్థితిలో లేదు. భావనాత్మక ఏకత్వం వుంది.

భౌతిక జగత్తులో ఆకాశంలో కనిపిస్తున్నటువంటి ఆ తేజోమండలముయొక్క సూక్ష్మశక్తికి, సమస్త భూమండలంయొక్క అణుఅణువుకి సంబంధం వుంది. ఆ సంబంధమే సూర్య విజ్ఞానము. సూర్యుడు లేని చోటు లేదు. ఒక్క పృథ్విలో వున్నవారి

మీదే ఆ సంబంధం వుందా? సౌరమండలంలో వున్న ప్రతి గ్రహంతోనూ ఆ సంబంధం ఉంది. గ్రహము అంటేనే గ్రహించేది అని అర్థం. సూర్యునినుండి గ్రహిస్తున్నాయి గనుక అవి అన్నీ గ్రహములయ్యాయి. ఆ సూర్యుడు వున్నంతవరకు ప్రతి గ్రహము తన తన కక్ష్యలో తిరుగుతుంది, అంటే సూర్యుని యొక్క శక్తి దానిని అ కక్ష్యలో అలా తిప్పేటట్లు చేస్తుంది.

ఏ శక్తి, ఈ సౌరమండలంలో వున్నటువంటి ప్రతి అణువులో వ్యాప్తమై, ప్రతి ప్రాణిలోనూ వ్యాప్తమై, ప్రతి గ్రహములో వ్యాప్తమై మొత్తము సౌరమండంలో వ్యాపించి యున్నదో ఆ శక్తిని "సవిత" అంటాము. ఆక్కడినుంచి ప్రసవించినది గనుక ఈ సృష్టి మొత్తమును "సవితాశక్తి" అంటాము. ఆ సవితా శక్తియొక్క నియమములు ఎలాంటివి? ఆ సవితాశక్తిని మనం ఎలా ఉపయోగించుకోవాలనేదే మనం ఉచ్చారణ చేసే గాయత్రి మంత్రం.

"ఓం భూర్భువః స్వః తత్సవితుర్వరేణ్యం భర్గో దేవస్య-ధీమహి ధియో యోనః ప్రచోదయాత్" అందువల్ల గాయత్రి మంత్రంయెక్క దేవతను మనం సూర్యుడనం సవిత అంటాం. సవిత - సూర్యునికి స్థూలసూక్ష్మ సంబంధం వుంద. అంతకంటే ఇంకేం లేదు. స్థూల శరీరంలో రకరకాల సంబంధ బాంధవ్యాలు ఒకే వ్యక్తితో వున్నాయి గనుక, అన్ని బంధములు కలిసినటువంటి ఆ Total అనుభూతి లేకపోతే ఆ సమిష్టి చేతనత్వాన్ని సవిత అని పిలుస్తున్నాం మనం. అందుచేత ఈ సూర్యవిజ్ఞానాన్ని కనుక మనం నేర్చుకుంటే, ఈ సవితాశక్తిని



కనుక మనం అర్థం చేసుకుంటే సంపూర్ణ సౌర మండలం మన కర్థమైపోతుంది. అర్థమవలేదంటే? మనకు గాయత్రి మంత్రం ఉచ్చారణ చేయుటమే వచ్చింది తప్ప, అర్థం చేసుకోవటం రాలేదు.

"అబ్రక దబ్ర" అన్నాం. ఈ కాలంలో యండమూరి వీరేంద్రనాథ్ వలన చాలామందికి ఈ మాట కర్థం తెలుసు. ఒకప్పుడు దీనికర్థం తెలియదు. అబ్రకదబ్ర అంటే Magicions, Magic (ఇంద్రజాలం) చేసేవారిని మనకు అర్థంగాని భాషలో ఏదైనా ఒక మంత్రాన్ని ఉచ్చారణచేస్తే, అతనిని అబ్రకదబ్ర అంటాం. అలాగ గాయత్రి మంత్రాన్ని మనం ఎందుకు ఉచ్చారణ చేస్తున్నాం? ఆ గాయత్రి మంత్రం ఏ శక్తి గురించి మాట్లాడుతుందో, ఆ శక్తి ఎలా ఉపయోగించుకోవాలో చెప్తున్నటువంటి ఆ గాయత్రి మంత్రాన్ని ఉచ్చారణ చేయుటం ఎలా వుంటుందంటే, చిన్న పిల్లలు A, B, C, D ఉచ్చారణ చేసినట్లు వుంటుంది. A for Apple. మా చెల్లెలి గారి బాబుకి B for Bat అని నే చెప్తే వాడు B for Ball అంటాడు. వాడి Teacher అలా చెప్పారు. ఇద్దరం కొట్టుకున్నాం. B for Bat కాదు; B for Ball కాదు. B for B నే. అది మరచిపోయాం మనం. కనీసం ఇప్పటికైనా కొంచెం పెద్ద తరహాని సంతరించుకొని, చిన్న శిశు కక్ష్య నుండి ఎదిగి, సవిత్రు కక్ష్యలోకి మనం ప్రవేశించ గలిగితే, గాయత్రి మంత్రము, ఏశక్తియొక్క నియమాలను మనకు అందజేస్తుందో అది ఈ శబ్దముల ద్వారా మాత్రమే అందచేస్తుంది అనుకునేటువంటి Confusion లోకి రాకండి.

ఈ మంత్రం ద్వారా అనేకులు దాన్ని చాలా సులభంగా గుర్తించ గలిగారు గనుక, మళ్ళా ఒకక్రొత్త విధానాన్ని మనం నేర్చుకోకుండా, ఆ విధానాన్నే అవలంభిస్తున్నాం మనం. ఈ Confusion Electricity లో చాలా ఎక్కువగా వస్తుంది. Electricity కనిపెట్టిన క్రొత్తలో "Positive Electricity", "Negative Electricity" అంటూ వుండేవారు. ఇప్పుడు మనం Positive Electricityని Negative Electticity అంటున్నాం. కానీ Electricity చదివిన వారికి ఒక confusion వుంటుంది. అదేమంటే 1600 నుండి 1905 వరకు దేన్ని positive అన్నామో దాన్నే ఇప్పుడు negetive అంటున్నాం. కానీ ఈ మూడు వందల సంవత్సరాలలో కొన్ని వేల పుస్తకాలు ప్రింటయి వుంటాయి. వానిలో Dircuit Ciagrams అన్నీ కూడా ఆ పాత notation లోనే ఇవ్వబడ్డాయి. అందుచేత బ్రాకెట్‌లో "దయచేసి తలక్రిందులుగా చేసి చదువుకోండి" అంటారు. ఇంతకంటే మనం చేయగలిగేది ఏమి లేదిక్కడ. అంటే అర్థం ఏంటి? ఆ బొమ్మైనా, ఈ బొమ్మైనా అది తప్పుగా అచ్చుగుద్దించబడినప్పటికీ కూడా మీకు సత్యం గనుక అర్థమౌతే, ఆ తప్పు బొమ్మలో నుండి కూడా సత్యాన్ని మీరు తీసుకోవచ్చు అనే సత్యం అర్థం కాకపోతే, సవ్యంగావున్న బొమ్మలోంచి కూడా అపసవ్యమే తీసుకుంటూ వుంటాం. ఇది Actual గా science లో జరుగుతున్నటువంటి అపసవ్యమే. ఇది correct చేయలేరింకెవరు. ప్రపంచంలో ఈ సృష్టి వున్నంతవరకు ఆ electricity books వున్నంతవరకు ఇవి తప్పుగా అచ్చుపడ్డాయే. 300 సం॥ల నుండి దాన్నెవడూ మార్చలేదు. మార్చ



టానికెవ్వడూ ప్రయత్నం చేయటం లేదు. ఎంచేతంటే ఇన్ని వేల పుస్తకాలు మరలా Reprint చేయాలి. అందుచేత simple గా క్రింద బ్రాకెట్‌లో తలక్రిందులు చేసుకోండి అని వ్రాసి వుంటే సరిపోతుంది. అలాగే ఇన్నాళ్ళు మీరు భగవంతుని గురించి। సవితాశక్తి గురించి, సూర్యశక్తి గురించి నేను మాట్లాడుతున్నప్పుడు మీరు చూస్తున్న (మీకు కనిపిస్తున్న) సూర్యుని గురించి మాట్లాడుతున్నాననే భ్రాంతిలో వుంటే కొంచెం దాన్ని సరిచేసికోండి. ఆ కనిపిస్తున్న సూర్యుని గురించి మాట్లాడుతున్నాను గానీ, సూర్యునియొక్క గోళం గురించి, ఇన్ని వేల కిలోమీటర్ల దూరం గురించి నే మాట్లాడటం లేదు.

ఆ గోళము సమస్త సౌర కుటుంబముతో ఏ నియమాలకు లోనై పనిచేస్తుందో ఆ నియమాలు తెలుసుకోడానికి మనం ప్రయత్నం చేస్తున్నాం "సూర్య విజ్ఞానం"లో. ఆ నియమాల గురించి మాట్లాడుతూ మొదటి నియమం "సువతి కర్మాణి లోకం ప్రేరేతేతి సూర్యః"

## 2) సమస్త బ్రహ్మాండం ఒకే చైతన్య శరీరం

సూర్యుడు సృష్టికి ప్రాణంగా ఇందు చెప్పబడింది. ఆ సూర్యుడే స్థూల జగత్తు మాత్రమే కాదు. సూక్ష్మ జగత్తుకి, కారణ జగత్తుకి కూడా కారణమవుతుంది. స్థూలజగత్తులో మన కంటికి, ఏ వస్తువు కనిపించినా దానంతటికీ కారణం ఆ శక్తే. ఇది 1st point రెండవది ఈ చేతనత్వానికి ప్రతీకగా

సూర్యుని శక్తిగురించి మనం అర్థం చేసుకోవాలంటే దానిలాంటి వస్తువు మన దగ్గరేదైనా వుండాలి. సూర్యునిలాంటి వస్తువు మన దగ్గర ఏముందంటే మన "చేతనత్వం", మన "అంతఃకరణ". మన అంతఃకరణ అనేదానికి మనం నాల్గు లక్షణాలు చెప్పుకుంటాం. మనస్సు, బుద్ధి, చిత్తము, అహంకారము. ఈ నాల్గు లక్షణాలు కలిగినటువంటి వస్తువు మన దగ్గరేదైతే వున్నదో అదే లక్షణాలు సవితాశక్తికి కూడా వుంటాయి. గాయత్రీ మంత్రాన్ని ఉపయోగించు కోవడానికి, ఈనాల్గింటిని ఉపయోగించుకోవాలి. కాని, గాయత్రీ మంత్రాన్ని కాదు. ఏ దేవతాశక్తిని ఉపయోగించుకోవాలన్నా ఆ నాల్గింటినే ఉపయోగించుకోవాలి. బాహ్య జగత్తులోనున్న దాన్ని దేనినీ ఉపయోగించుకోలేరు. ఉపయోగించుకో దలచుకుంటే మనస్సుతో ఉపయోగించుకోండి. ఉదా :- భాష నేర్చుకోవాలంటే చేతి ద్వారా, కళ్ళ ద్వారా భాష నేర్చుకుంటున్నారా ? ఉపయోగించుకుంటున్నారు చేతిని, కళ్ళని. ఆ మనస్సు నుండి మీకు నచ్చిన వాటినే బుద్ధి గుర్తుంచుకుంటుంది. బుద్ధి గుర్తించుకుంటుందిగానీ మనస్సు అంతా చూస్తుంది. దీనికి రష్యాలో ఒక ప్రయోగం చేశారు. విభిన్న "Eye Q" వున్నటువంటి ఒక Group ని తీసుకున్నారు. విభిన్న Eye Q అంటే ఏమంటే అతితెలివి వున్న వాళ్ళ నుండి - అతిమందమతి వరకు ఎన్ని రకాల శ్రేణులుగల మేధావివర్గం వుంటుందో అన్నిరకాల



మేధావి వర్గంగలవారి నుండి తలొక వ్యక్తిని తీసికొని రష్యా వారొక ప్రయోగం చేశారు. పావ్‌లోవ్ అనే శాస్త్రవేత్త, ఇతను చేసిందేమంటే ఒక A.C. Room లోనికి పైవారిని ఇంటర్వ్యూకు పిలిచారు. A.C. Room లో Falls roofing వుంటుంది. అంటే పైకప్పుకి అట్టలు అవీ వేసివుంటాయి. ఏం జేశారిక్కడ ? ఒక సన్నని సూదితో ఈ Falls roofing లో ఈ కంప్యూటర్ ద్వారా సన్నని కన్నాలు పొడిపించాడు. ఆ కప్పుకి ఎన్ని రంధ్రాలు చేయించాడో ఆ శాస్త్రవేత్తకు తెలుసు. అతి సన్నని సూది ద్వారా కంప్యూటర్‌తో పొడిపించిన కన్నాలు మనకు కనిపించవు. ఫాల్స్ రూఫింగ్‌లో ఇంటర్వ్యూకి ఆ గదిలోకొచ్చిన వివిధ eye Q గలవారిని ఎవేవో ప్రశ్నలు వేశాడు. ఆతరువాత పైకిచూసి ఇక start, relax, అని order ఇచ్చాడు. వాళ్ళకీ తెలీదు ఎందుకు చూడమన్నారో. క్రిందికి దింపేశారు. మళ్ళీ ఏవో ప్రశ్నలడిగారు. అక్కడ సంబంధించిన ప్రశ్న లేవీ అడగబడలేదు. ఇలాగ 40 రోజులు పట్టిందట. ఆ శాస్త్రవేత్త ప్రతివారిని ఇలా అడిగాడు. "మీరు పైకప్పు వైపు చూశారు కదా ! పైకప్పు కెన్ని రంధ్రాలున్నా"యని? ప్రతి ఒక్కరూ చెప్పిందేమంటే "ఆ కప్పుకి రంధ్రాలు లేవు, అంతా పరుచుకొని వుంది." ఆ తరువాత వారిని హిప్నటైజ్ చేశారు. హిప్నటైజ్ స్థితిలో 99 మంది కంప్యూటర్ ఎన్ని రంధ్రాలు చేసిందో correct గా చెప్పారట. మనస్సు దాన్ని గ్రహించేసింది పూర్తిగా. కాని బుద్ధి దానికి అవసరం లేదు గనుక దాన్ని గ్రహించలేదు.

అందుచేత మన అంతఃకరణలో సూర్యుడు ఏ విధంగా మొత్తం చూస్తూ వుంటాడో, (లోకచక్షువు అంటాం సూర్యుని) ఆదేవిధంగా మన మనస్సు కూడా ఖచ్చితంగా అన్నీ పట్టుకుంటుంది. మనం దేనిని అవసరం అనుకుంటామో దానిని మాత్రమే గ్రహిస్తాం. మిగిలిన వానిని గ్రహించం. దాన్ని బుద్ధి అంటాం. గ్రహించటం పూర్తిగా అలవాటై, ఇక బుద్ధి అవసరం లేకుండా తనంతట అదే జరిగే ప్రక్రియను "చిత్తం" అంటాం. ఇది అర్థం చేసుకుంటే మనం సూర్యవిజ్ఞానం లోనికి అడుగుపెట్టినట్లే.

## 3. బ్రహ్మ చేతనల ధృవ కేంద్రం

సూర్య విజ్ఞానంలోకి అడుగుపెట్టడానికి, మనకు మనసు-బుద్ధి-చిత్తం అనేవి పూర్తిగా, స్పష్టంగా అర్థం కావాలి. ఆవే రెండవ చాప్టరు "బ్రహ్మచేతనపు ధృవ కేంద్రము మానవ అంతఃకరణము."

కరణము అంటే "పనిముట్టు". అంతఃకరణము అంటే లోపల వున్నటువంటి పనిముట్టు. బాహ్య జగత్తులో వున్నటువంటి ఈ ప్రపంచాన్ని మనం చూడడానికి, అర్థం చేసుకోడానికి, ఉపయోగించుకోడానికి ఐదు జ్ఞానేంద్రియములు, ఐదు కర్మేంద్రియము లున్నాయి. కాని, తమాషా ఏమంటే ఈ జ్ఞానేంద్రియ-కర్మేంద్రియములు మనస్సుతో సంయోగం లేకపోతే పనిచేయవు.

ఏదో ఆలోచించుకుంటూ స్కూటర్ ఎక్కి వచ్చేస్తాం. మీకు ఆశ్చర్యం వేస్తుందేమో నేను ఇది చెప్తే.... .......



అమలాపురంలోనే, మన గాయత్రి పరివార్ సభ్యులొకరు కళ్ళకు గంతలు కట్టేసుకుని మోటార్ సైకిల్ నడిపారు. కానీ, మనం కళ్ళు తెరుచుకుని కూడా చూడటం లేదు. ఎవరు పెద్ద మెజిషియన్?" మనమే. అతను పెద్ద 'మెజీషియన్' అని అనవసరంగా అంటున్నాం. అతను కళ్ళకు గంతలు కట్టుకుంటే కనిపించటం లేదు. కానీ మనం కళ్ళు తెరుచుకున్నా కూడా కనిపించటం లేదు. నిన్న నేను సత్యనారాయణ మాష్టారితో బయటకు వెడుతూ ఒక బుష్ షర్టు తీసుకోవాలనుకున్నాను. shop ఎక్కడుందో తెలీదు. రోజూ అదే మార్గంలో వెడుతున్నాను, వస్తున్నాను. కానీ ఎప్పుడైతే బుష్ షర్టు కొనుక్కోవాలి అనుకున్నానో, అప్పుడు నేను shop లన్నీ చూడటం మొదలెట్టాను. లేకపోతే రోజూ అదే మార్గంలో వస్తున్న నేను shop ను చూడలేదంటే నేను కళ్ళు తెరచినట్లా? మూసినట్లా? అలాగే మనం ఏదో ఆలోచిస్తూ వెడుతుంటాం. నడిబజారులో లారీలు వచ్చేస్తూ వుంటాయి. Fast గా అనేక వాహనాలు వెడుతూవుంటాయి. మా పిల్లలను బయటకెలా పంపం? అని తల్లిదండ్రులు భయపడుతుంటారు. అయితే వాళ్ళకూ తెలియదు. వాళ్ళూ కళ్ళు మూసుకునే నడుపుతున్నారని, ఈ మాట మనం అంత ఖచ్చితంగా ఎలా చెప్పగలం? బజారులో వెడుతూవుంటాం. మనకు చాలా పరిచయం వున్నటువంటి వాడొకడు wish చేస్తూవుంటారు. హలో అంటారు కానీ మనం పట్టించుకోం. వాడు మన ఎదురుగానే, ప్రక్కగానే వెడతాడు

కానీ మనం గమనించం. అతనికి కోపం వస్తుంది. ఎందుకు
అతను నవ్వాడు, చేయి ఎత్తాడు, wish చేశాడు, మన
reaction యివ్వలేదని, చుట్టుప్రక్కల వారున్నారని, వారి
గమనించి నవ్వారని సిగ్గుపడతాడు. చూడండి కావాల
ప్రక్కవారు నవ్వారని సిగ్గుపడి, కోపం తెచ్చుకుంటాం. "తో
కోడలు" నవ్వింద నే సామెత ఇదే కాబోలు. ఈ ఇద్దరు వ్యక్తుల
ఎక్కడో మరలా కలసినపుడు "ఏమయ్యా ! ఆ రోజు.... నిన్ను
wish చేశాను. నీవు చూడలేదా?" అని అడుగుతాడు. చూ
లేదని వీడూ చెప్తాడు. మరి కళ్ళున్నాయి, చూట్టం లేదా
అంటే అతను సవ్యంగానే ఇంటి కొచ్చాడు గదా ! కానీ ఆ జ్ఞానే
ద్రియంలో పడినటువంటి ముద్ర ఇతను గుర్తించలేక పోయ
డంటే అర్థం ఏంటి ? మనస్సు అక్కడ పనిచేయటం లేదు
అన్ని ఇంద్రియాలకన్నా చాలా ప్రముఖమైన ఇంద్రియం
'మనస్సు'. ఆ మనస్సుని గనుక మనం ఉపయోగించు
గలిగితే సూర్యవిజ్ఞానాన్ని మనం చాలా సులభంగా పట్టు
గలుగుతాం.

ఇదీ రెండవ చాప్టర్‌లో చెప్పబడినటువంటి విషయం
ఈ 'మనస్సు' ఎప్పుడైతే ఒక విషయాన్ని గ్రహించడాని
నిర్ణయించుకుంటుందో దీన్నే "బుద్ధి" అంటాం. ఈ బుద్ధి
ఎప్పుడైతే దాన్ని గ్రహించటం బాగా అలవాటయిపోయి,
ఆడుతూ పాడుతూ కూడా ఆ పని చేసేయ గలుగుతుందో దానిని
"చిత్తం" అంటాం. అంటే అభ్యాసం లేనటువంటి, చేయుటకు



[illegible]పడనటువంటి మనస్సు. అభ్యాసం చేయుటకు ఇష్టపడే
[illegible], బుద్ధి. అభ్యాసంతో పనిలేకుండా ఆడుతూ పాడుతూ చేసే
[illegible] చిత్తం అంటాం.

ఒకే విద్యుత్తు ఒక సర్క్యూట్‌తో Fan గా పనిచేస్తుంది.
అదే విద్యుత్తు వేరొక సర్క్యూట్‌తో ఫ్రిజ్‌గా పనిచేస్తుంది. ఆ
ఎలక్ట్రిసిటీనే ఇంకొక రకమైన సర్క్యూట్ అయితే heater గా
మారుతుంది. అలాగే మన వెన్నుపూస అనుభూతులకు "మేరు
దండము". ఎందుకు అనుభూతులకు మేరుదండము అంటు
న్నామంటే మన శరీరంలో వున్న 5 రకాల చక్రాలు, 5 రకాల
సర్క్యూట్సు వున్నాయి. శబ్ద, స్పర్శ, రూప, రస, గంధ
అనే అరు చక్రాలు వెన్నుపూస మీద ఉన్నాయి. 5 చక్రాలు
న్నాయంటే అవి చక్రాలు అనుకోవద్దు. అక్కడ వెన్నుపూస
మీద ఏం లేవు. ఈ సర్క్యూట్సు ద్వారా మీరు ప్రపంచంతో
సంబంధం పెట్టుకోవాలి. T V. మెకానిజం పుస్తకంలో T. V.
సర్క్యూట్సు diagram ఇస్తాడు. ఆ స్విచ్‌ని పట్టుకుని మీరెన్ని
సార్లు నొక్కినా ఏమవదక్కడ. కానీ ఆ సర్క్యూట్సు diagram
ని మీ శరీరంలో మీ ప్రయోగశాలలో ఉపయోగించుకుంటే అది
పనిచేస్తుంది.

---

"బార్ బార్ ఏ భారత్ ఆప్నాతే ఆసూక్ ఫిరాయా
నిష్ఠాయ, శ్రద్ధాయ, ధ్యానే, బసూక్ సే అప్రమత్తచిత్తే
లోభ హీన, ద్వంద్వ హీన, శుద్ధ శాంత గురుర్ వేదీ తే ॥
— విశ్వకవి

# ఋషు లిచ్చిన వెలలేని కానుక మధు విద్య

అయన (సూర్యుని) వంపు తిరిగిన వెన్నెముక; దా పైన మధువు జాలువారుతూ వుంటుంది. ఆ మధువు అం "అనుభూతి" తేనె జాలువారుతూ వుంటుంది అని మీ రనుకుం కష్టమది. ఆ అనుభూతి దేనిమీద ఆధారపడి వుంటుంది మనస్సు (మన) మీద ఆధారపడి వుంటుంది. "యద్భావం తద్భవతి". ఆ మధువు జాలువారుతూ వుంటుంది. అం రిక్షమే "తేనెపట్టు". అంటే వెన్నుపూసే. ఎవరికి వారికి వా వెన్నెముక తేనెపట్టు. కిరణములే తేనెటీగలు. ఏ కిరణములు లోపలికి వెడుతున్నటువంటి కిరణములు. బయటకు వెడుతున్నటువంటి కిరణములు కావు. మన కంటి ద్వారా రూపము అనేటువంటి కిరణములు "ఆప్టిక్ నెర్వు ద్వారా; శిరస్సుద్వారా వెన్నుపూసలో వున్నటువంటి అగ్నిచక్రనికి link అయి వుంటాయి. ఆ కిరణాలు లోపలికి వెడతాయి. అలాగే వాయువు యొక్క కిరణాలు స్పర్శ ద్వారా అనాహత చక్రంలోకి చొచ్చుకుపోతూ వుంటాయి. అలాగ ఈ కిరణాలు ఇవే తేనెటీగలు. ప్రపంచంలో ఉన్నటువంటి అనేక రకములైనటువంటి అనుభూతులు మన చక్రానికి అందిస్తూ వుంటాయి. ఆ చక్రాలలో నుండి మనం అనుభూతు లెలా తీసుకుంటామని మీరేం గాభరా పడనక్కరలేదు. మీకా అనుభూతులున్నాయి. దాన్ని గుర్తించడమే. విజ్ఞానము అంటే మీరు క్రొత్తగా ఏమీ



చేయనక్కర లేదు. ఉన్నది గుర్తించడమే. "స్మృతిర్లబ్ధ్వా" ఈ మంత్రంలో (పైన చెప్పినటువంటి మంత్రంలో) తత్వ దర్శనం చేసిన ఋషులు తమకు సాక్షాత్కరించిన పరాతత్వమును అద్భుతంగా వర్ణించడమే కాక వైజ్ఞానిక స్వరూపాన్ని కూడా పరిచయం చేస్తారు. అంటే ఇందాక మనం చదివాం చూడండి. ఈ ఆదిత్యుడే నిశ్చయంగా దేవతలయొక్క మధువు, ద్యులోకమే, ఆయన వంపుతిరిగిన వెన్నుముక. దానిపైన మధువు జాలువారుతూ వుంటుంది. అంతరిక్షమే తేనెతుట్టె; కిరణములే మధువు. చదివితే ఏం అర్థం కాదు. కాని correct చోట ఆపి చదవాలి. దాన్నే జ్వాలాకూల్ మహర్షి మనకొక అద్భుతమైన సూత్రాన్ని అందించాడు. అదే "The Law of Correspondence" అన్నాడు. ప్రకృతిలో ఈ Law of correspondence ఎప్పుడైతే బహిర్గతమైందో అప్పుడే ఈ Correspondence school start అయి వుంటాయని నా అనుమానం. భౌతికంగా కరస్పాండెంట్సు కోర్సులు ప్రతి చోట ప్రారంభమైనాయి. కాని, ఆధాత్మికంగా దీన్ని దింపుకోవడంలేదు. ప్రకృతిలో చాలా తమాషాగా జరుగుతూ వుంటుంది. ఇందాక గురుదేవుల ఆత్మకథలో గురుదేవుల ఆహారం గురించి చదువుతుంటే మన అల్పాహారానికి విజిల్ వేశారు. ఇదంతా యాదృచ్ఛికంగా జరగటం లేదు. అది గుర్తుంచుకోండి. ఆధ్యాత్మికతలో అంతా inter link అని prove అవుతోందక్కడ. ఏం చదువుతున్నామో అది జరుగు

తోంది. ఏది జరుగబోతోందో దాని గురించే చదువుకుంటున్నాం. అంతా ఒక బ్రహ్మాండమైనటువంటి గందరగోళం. The law of correspondence "అణోరణీయాం.........మహతీ" as above so belove. అణువులో ఏమున్నదో అదే బ్రహ్మాండం అంతరిక్షములో నున్నది. దాన్నే ఇంకొక భాషలో ఇలా చెప్పాడు "పిండములో ఏమున్నదో బ్రహ్మాండములోనూ అదే వున్నది. ఇంకొక భాషలో చెప్పాలంటే శరీరములో ఏమున్నదో, యావత్ సృష్టిలో అదే వున్నది. "మధువిద్య" ఇదంతా మనకు చెప్తోంది. ఈ "ఈక్వేషన్" పనిచేయడానికి, ఈక్వేషన్ వేసేసుకోవడమే, ఈ ఈక్వేషన్ పట్టుకొని అలా ముందుకి వెళ్ళిపోవడమే. ??? As above so bellow.

ఈ మంత్రంలో తత్వదర్శకులైన ఋషులు తమకు సాక్షాత్కరించిన 'పరా'తత్వమును, వైజ్ఞానిక స్వరూపమును కూడా పరిచయం చేస్తారు. ఆదిత్యుని ఆధిభౌతిక స్వరూపం "పరమాణువు". ఇందాక నే చెప్పిన The law of correspondence సూర్యునిలోవున్న స్వరూపమే. మీరు జాగ్రత్తగా abseive చేస్తే పరమాణువులోనూ వున్నది. పిల్లల కేం చెప్తామంటే, పరమాణువు వుంది, ఆ పరమాణువులో ఒక కేంద్రకం వుంది. ఆ కేంద్రకం తన చుట్టూ వున్నటువంటి ఎలక్ట్రాన్సుని ఆకరిష్తూ వుంటుంది. ఆ ఆకర్షణ శక్తివల్ల చుట్టూరా తిరుగుతున్నా ఎలక్ట్రాన్సు తమ పరిధిని దాటిపోవు. అదే బయటా జరుగుతూ



వుంటుంది. సూర్యుడు కేంద్రంలో వుంటాడు. సూర్యుని చుట్టూ ఈ గ్రహాలన్నీ తిరుగుతూ వుంటాయి సూర్యుని యొక్క ఆకర్షణవలన. మీ రిప్పుడు పరమాణువుని అర్థం చేసికున్నారు.

పదార్థ విజ్ఞానంలో సూర్యుణ్ణి అర్థం చేసికోవడానికి వెళ్ళేటటువంటి మార్గం సైంటిస్టులకు తెలియటం లేదు. ఎందుచేతనంటే ఈ ఈక్వేషన్ వారికి (సైంటిస్టుల వరకు వెళ్ళలేదు) తెలియటం లేదు. మన ఋ[illegible], మన భారతీయుల వరకూ ఇక్కడే వుంది. కాని, ఆ వైజ్ఞానికులు కూడా, ఇది ఎందుకిలా వుందనే ఆలోచనా విధానంలో తమనిగూడా చేర్చుకోగలిగితే టకటకటకటకా ఈ సృష్టిమొత్తం మారిపోతుంది.

ఆధిభౌతిక స్వరూపమే "తన్మాత్ర శక్తి". ఆధునిక విజ్ఞానం "పదార్థ విజ్ఞానం" మాత్రమే కావటంచేత పదార్థ తత్వములను మాత్రమే విశ్లేషణ చేయగలుగుతుంది. అందువలన అందలి పదావళి భౌతిక ద్రవ్యముల కొరకు మాత్రమే నిర్దేశించబడింది. మానవులు ఈనాడు ఏ విధంగా ఆలోచిస్తున్నారు ? పదార్థపరంగా. పంచేంద్రియముల ద్వారా తెలుసుకోగల్గితేనే అంటే దృష్టికి గోచరిస్తే మాత్రమే అది correct గ గోచరించకపోతే wrong. అంటే అనుభూతి correct కాదు. Scientist తన పిల్లవాడిని ప్రేమిస్తూ వుంటే ఆ అనుభూతి వాడి ప్రకారం correct కాదు. ఆ అనుభూతిపరమైన విద్య వారింకా పట్టుకో

లేదు. పదార్థాన్నే చూస్తున్నాడు. కొడుకు ఏ జెనెటిక్ ఎఫెక్టు, వాడూ ఏ జెనెటిక్ ఎఫెక్టు? వాడు తన కొడుకు కాబట్టి ఆ ప్రేమ ఉందేగాని, ఇతరులపై ఆ ప్రేమ లేదు. అది జెనెటిక్ ఎఫెక్టు కాదు. అది అనుభూతి పరమైనది; సూర్య పరమైనది. అది ఇంకా వైజ్ఞానికులు పట్టుకోలేక పోతున్నారు. Love is God. ఆ అనుభూతి పరమైన విద్య ఇంకా భారతీయులలో వుంది గనుక పదార్థ విజ్ఞానాన్ని మనం పట్టించుకో లేదేమో నన్న భ్రాంతి సైంటిస్టుల కుంది. దానికి కారణం ఏమిటి ? పదార్థ విజ్ఞానం గురించి మాత్రమే ఆలోచించే వారి గురించే చెప్ప బడుతుంది గూడ. దీనికి కారణం వారు మెదడుతో ఆలోచించ గలిగే ప్రణాళికలు మాత్రమే నిర్ధారణ చేయగలగటం. మనుష్యుడు తన కిష్టమైన దానిని, తెలిసిన దానిని మాత్రమే తడ తడవ వినడానికి, అనుభవించడానికి సిద్ధపడతాడు. దానిలో కొన్ని మార్పులు చేసి ఆధునికతగా, నవీనతగా భావిస్తాడు. సంప్రదాయ విరుద్ధంగా ఆలోచించే, ప్రవర్తించే వారిని సామాన్య జనులు అర్థం చేసుకోలేరు. వారి మాటలను, చేతలను ప్రమాణ విరుద్ధంగా, అశాస్త్రీయంగా, అవైజ్ఞానికంగా ఆక్షేపించి, నిరాకరిస్తారు. తరువాత భవిష్యత్తులో అనుభవం లోకి వచ్చిన తరువాత ప్రామాణికంగా, శాస్త్రీయంగా అంగీకరిస్తారు. 1878 లో President of America కి అప్పుడున్నటువంటి సుప్రసిద్ధ వైజ్ఞానికు డొకడు ఉత్తరం వ్రాశాడు. రైలు



మార్గం మీరు వేస్తున్నారు. చాలా బాగుంది. దానివల్ల చాలా ప్రమాదం వుంది. అయితే 15, 20 మైళ్ళ కన్నా ఎక్కువ వేగంతో రైలు వెడితే అందులో వున్న అందరూ చచ్చిపోతారు. వారి చావుకు బాధ్యులు మీరే కాబట్టి కాస్త జాగ్రత్తగా 15 మైళ్ళ కంటే ఎక్కువ వేగం వుండకుండా ఒక order pass చేయండి అని కోరాడు. ఆ ఉత్తరం Calcutta Museum లో ఇప్పటికి వుంది. 15 మైళ్ళకంటే ఎక్కువ వేగం[illegible] రైలు వెడితే, ఆ గాలి ఒరిపిడికి రైల్లోని వాళ్ళందరూ చచ్చిపోతారు. అందుచేత దయవుంచి 15 మైళ్ళ వేగం కంటె ఎక్కువ వేగంతో రైళ్ళు నడవవద్దంటాడు. కానీ ఈ కాలంలో చిన్నపిల్లలే స్కూటర్లు 40 కిలోమీటర్లుమధ్య నడిపి పారేస్తున్నారు. మరి వారేం అవటం లేదు. ఇది ఎప్పుడైతే అనుభూతికి వచ్చిందో, ఆ సైంటిస్టు గురించి మనం నవ్వుకుంటాం. ఎంచేత అంటే అది మన అనుభూతిలోని కొచ్చింది గనుక.

అలాగే ఋషులు చెప్పిన మధువిద్య మనకి అనుభూతి లోనికొస్తే, ఏదైతే భ్రాంతి అనుకుంటున్నామొ, ఈ మధు విద్యను మీరు అర్థం చేసుకుంటే సంపూర్ణ సౌర ప్రపంచంలోని ఏ గ్రహంలోకైనా మీరు వెళ్ళిపోవచ్చు. ఆ గ్రహ వాసులతో మాట్లాడవచ్చు తిరిగిరావచ్చు. ఒక ప్రిడిక్షన్ ప్రకారం 1998 జూలై 4 నాటికిది జరుగుతుందని వుంది. దానికే 12 చోట్ల విశిష్టమైన పదార్థాలు నిక్షిప్తం చేయబడ్డాయి. పుట్టపర్తిలో ఒక చెట్టు

నాటబడింది. అలాగే శాంతికుంజ్‌లో (హరిద్వార్) ప్రఖర ప్రజ్ఞ సజల శ్రద్ధ అని చెప్పి గురుదేవుల, మాతాజీలయొక్క భస్మం నాటబడింది. మెహర్‌బాబా తన అవశేషాలను హైదరాబాదువద్ద నిక్షిప్తం చేసి, దయచేసి దానినెవరూ ముట్టుకోకండి అన్నారు. శిష్యులు ఆయన మీద వున్న అతిప్రేమతో దాన్ని తీసుకెళ్ళి ఎక్కడో జాగ్రత్తగా భద్రపరిచారు. అందుచేత ఇది ఖాళీగా అయిపోయింది. లాహరి మహాశయులు నేను చనిపోయిన తరువాత నన్ను కాల్చవద్దు, సమాధీ చేయవద్దు, ఏ గదిలో నేను ఎలా ఉన్నానో అలాగే వుంచి తాళం వేసి వదిలేయమన్నారు. తాను చనిపోవడానికి 6 నెలల ముందు భార్యకు కూడా చెప్పారీ విషయం. ఆయన భౌతిక శరీరాన్ని కాల్చేసిన తరువాత ఆయన భార్య చల్లగా చెప్పింది ఇలా చేయమన్నారు....” అని. ఏం లాభం? గురువు చెప్పిన మాట వినక మన సొంత శక్తిని, సొంత తెలివినీ ఉపయోగిస్తామే, అదే మనం చేసే పిచ్చి పని. మన స్థాయిలో మనం ఆలోచిస్తాం తప్ప వాళ్ళు ఏ స్థాయిలో చెప్పారో మనం ఆలోచించలేంగా! ఇదే ఇక్కడ ఇవ్వబడుతోంది. భవిష్యత్‌లో అనుభవంలోనికొచ్చిన తరువాత ప్రామాణికంగా, శాస్త్రీయంగా ఉన్నట్లు అంగీకరిస్తారు. ఈ విధానం ప్రస్తుతం అమలులో నున్న విధానమే. నేడు అమలులో వున్న వైజ్ఞానిక విధానం పదార్థ తత్వాన్ని మాత్రమే నిర్దేశిస్తుంది. కా స్త ప్రజలు అట్టి పరిభాషనే ప్రామాణికంగా అంగీకరిస్తున్నారు.



ని, భారతీయ వైజ్ఞానికుల చింతన, అభివ్యక్తత దీనికి విరుద్ధంగా వుండేవి. ఈ పేరాగ్రాఫు అర్థం చేసుకుంటే ఏ ఉపనిషత్తు చదివినా అర్థమైపోతుంది. ఇది విని తలాడిస్తే లాభం లేదు. దాన్ని మథిస్తే ఋషులు ఎంత గొప్పగా చెప్పారో అర్థమౌతుంది.

కమెంటరీలు (భాష్యం) ఎంత గొప్ప వ్యక్తి వ్రాసినా చదవకండి. సంస్కృతం రాదు కనుక తాత్పర్యం చదివి, విధానం అర్థం చేసుకుంటే చాలా ఎక్కువ అర్థమౌతుంది. ఈ చర్యకు కారణం ప్రస్తుతం అమలులో నున్న విధానమే. నేడు అమలులో నున్న వైజ్ఞానిక పరిభాష పదార్థ తత్వాన్ని మాత్రమే నిర్దేశిస్తుంది. ఇప్పుడు మనం మాట్లాడుకునేది అది భౌతికభాష అంటే పదార్థ విజ్ఞానం గూర్చి మాత్రమే చెప్పగలది. పదార్థ విజ్ఞానం అంటే పంచేంద్రియాల ద్వారా మనం గుర్తించగలిగేది. వాసన, ఇంద్రియాలకు లోనైవున్నదే. పంచేంద్రియాలకు లోనై ఉన్నటువంటి భాష మనకు అర్థమౌతుంది. ఇంద్రియాతీతం అంటాం. మనం J. B. RHINE DUKE యూనివర్సిటీ అమెరికాలో “ఎక్‌స్ట్రా సెన్సరీ పర్‌సెప్షన్” E. S P. అని ఒక అద్భుతమైనటువంటి పరిశోధనాశాల నిర్మించాడు. ఆ పరిశోధనాశాలమీద ఇప్పటికీ రిసెర్చి జరుగుతుంది. రోజు అక్కడ 15 వేల కాపీలు అమ్ముడౌతాయి. మనో వైజ్ఞానికంమీద అంటే మనస్సు యొక్క శక్తిమీద అమెరికాలో “పేరా-సైకాలజీ” అని దానికి

పేరుపెట్టారు, మనస్సుకి అతీతమైన జ్ఞానము అని. ఇండియాలో కూడా పేరా సైకాలజీ సెంటర్సు వున్నాయి. అక్కడ వారు రిసెర్చి చేసిందేమంటే బాగా నిద్రపోవటం ఎలాగ? అని.

బెనారస్‌లో పేరాసైకాలజీ ప్రొఫెసర్సు చాలా Try చేసి ఎంతవరకు అర్థం చేసికోగలరని చూశాను. వారు ఎంతవరకు వెళ్ళగలుగుతున్నారంటే అందమైన బెడ్సు వేసి, మీకు బాగా నిద్ర పట్టిందాని? అడగడం వరకే వెళ్ళగలుగుతున్నారు. కానీ పేరాసైకాలజీ ఏం రావటం లేదు. మనలో ఎవరైనా మనకు వచ్చిన కలలను విశ్లేషణ చేయగలిగితే ఆ పేరాసైకాలజిస్టుల కంటే కూడా మనం ముందు కెళ్ళగలం. ఏ దేశంలో నైతే కలలను వివరించలేదో ఆ దేశంలో వుండవద్దు అంటాడు. చాలా ప్రమాదం ఆ రాజ్యంలో జీవించటమంటాడు. రాముడు,కృష్ణుడు రామకృష్ణ పరమహంసల పుట్టుకలకు ముందు వారి తల్లిదండ్రుల కొచ్చిన కలలు చెప్పుకుంటాం కానీ, మనకు వచ్చిన కలలకి ప్రాముఖ్యత నివ్వం. మనలోనూ అంతటి వారున్నారు. నిద్రలో, కలలో చూచే పదార్థాల భాష మనకు అర్థం కావటం లేదు గనుక కలలు కల్లలు అనుకుంటున్నాం. భౌతిక ప్రపంచం కంటే కలలే ఆధ్యాత్మికతకి చాలా దగ్గర. ప్రజలు భౌతిక పరిభాషనే ప్రామాణికంగా అంగీకరిస్తున్నారు. ప్రాచీన భారతీయుల చింతన, అభివ్యక్తి దీనికి విరుద్ధంగా వుండేది. వారి జ్ఞానం



పదార్థ విజ్ఞానం వరకే పరిమితం గాక, దేవతత్వముయొక్క, అవగాహన వారికి సమంగా వుండేది.

భౌతిక ప్రపంచం, దేవతల ప్రపంచం, ఆత్మ ప్రపంచం ఈ మూడు ప్రపంచాలే "భూర్భువఃస్వః" గాయత్రి మంత్రం. అందుకే సంపూర్ణ శాస్త్రాలకి ఆయువు పట్టుగా మారుతుంది. మనం "మధుపు" అని ఒక మాట వాడాం. అది తెలుగు వచ్చిన వాడికి అర్థమౌతుంది. (తేనె-మధువని) బాగా తేలికైన వాడికా మాట మధుశాలగా అర్థమౌతుంది. దేవతా లోకంలో మధుపు-సుర అంటే సర్వజనీనమైనటువంటి అనుభూతి అని అర్థం. దేవతల పరిభాషలో సురాపానం చేయుటం అంటే వసుధైక కుటుంబకం అనే స్థాయిని కూడా మరచిపోయి, సంపూర్ణ సౌరమండలమే నా కుటుంబస్థాయి అనే స్థాయికి వచ్చినవారు సురాపానం చేసిన మహర్షులు. దీనికి పదార్థ విజ్ఞాన పరంగా ఏ అర్థం చెప్పుకుంటున్నాం? దేవతలు తాగితందనాలు ఆడారని. అక్కడ లోపం మనదీ కాదు-వారిదీ కాదు, భాష లోపం. ఉపనిషత్తులు, గీత చదువుతున్నపుడు దేవతత్వ పరంగా, ఆత్మపరంగా అర్థం చేసుకోవడానికి ప్రయత్నించండి. దేవతలంటే మూడు లక్షణాలు వుండాలి. 1. తనంత తాను వెలగడం 2. తనున్నచోట వెలుగు నివ్వడం 3. కోరినవారిని ఆత్మసమర్పణ చేసికోగలిగినవారిని తనంతగా చేయడం. ఈ లక్షణాలు వున్న అర్థం, అందులో వస్తే అది కరెక్టు. కాపోతే ప్రక్కకు పారేయడమే.

"ఐన్‌స్టీన్"ని ఇంత గొప్ప సిద్ధాంతాన్ని ఎలా కనిపెట్టారని? ఒకరడిగారట. ఏం లేదు, ఇంతవరకు చెప్పింది తప్పు కావచ్చు అని అనుకున్నాను నేను. లేకపోతే న్యూటన్ చెప్పిందే రైటు అంటే అంతకన్నా ముందు కెళ్ళం అన్నాడట. అట్టి సమర్థత కారణంగానే పదార్థతత్వము, దేవతాతత్వం, ఆత్మతత్వము" ఈ మూడు కలిపి ఒకటిగా చూడగలిగిన సమగ్రమైన కారణంగానే ఋషులు వారు ఆవిష్కరించిన పదాలలో ఒక్కొక్క పదము ఒకే సమయములో ఆధిభౌతిక, అధిదైవిక, ఆధ్యాత్మిక తత్వాలను ఆవిష్కరించ గలిగింది. పదార్థ పరంగా అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తే అదీ కరెక్టే. అధిదైవికంగా అర్థం చేసుకోవటానికి ప్రయత్నిస్తే ఆదీ కరెక్టే. ఆధ్యాత్మికంగా ప్రయత్నిస్తే అదీ 100 శాతం కరెక్టవుతుంది. కానీ భౌతిక జగత్తులో జీవిస్తూ, ఆధ్యాత్మిక అర్థాన్ని అన్వయం చేసేటటువంటి మూర్ఖత్వం మాత్రం చేయకండి. ఈ కాలంలో ఆ పిచ్చి బాగా ముదిరిపోయింది. భౌతిక జగత్తులో ఏ ఋషి జీవించినా, పదార్థ పరంగానే జీవిస్తాడు. ఆది శంకరులన్నారు అని అంతా మాయ అంటూ మీరు నడిస్తే గోడకి కొట్టుకుంటారు. ఎప్పుడైనా సిద్ధులు చూపించవచ్చు. భౌతిక జగత్తుకి-ఆధ్యాత్మిక జగత్తుకి సంబంధం పోవడానికి కారణం ఇదే. ఆధ్యాత్మిక పరిభాషను ఆధ్యాత్మిక స్థాయిలోనే ఉపయోగించుకోండి, అధిదైవిక భాషను అధిదైవిక స్థాయిలోను, ఆధిభౌతిక భాషను ఆధిభౌతిక స్థాయిలోనే ఉపయోగించుకోండి.



దీన్ని అర్థం చేసుకుంటే, గీతలో ఏ అధ్యాయం తీసుకున్నా చాలా సులభంగా అర్థం అవుతుంది. భగవద్గీతని "సర్వోపనిషత్ సారం" అని ఎందుకన్నాడంటే, ఉపనిషత్‌ని పట్టుకోవటం కష్టంగానీ, ఈ కలియుగానికి సంబంధించినటువంటి అధిదైవిక అధిభౌతిక, ఆధ్యాత్మిక ఈ మూడు కూడా 8వ అధ్యాయంలో వస్తాయి. 8వ అధ్యాయంలో ఇవే పదాలు శ్రీకృష్ణుడు వాడాడు కాబట్టే రిపీటెడ్‌గా మిమ్ము 8వ అధ్యాయం చదవమని చెప్తుంటాను. అది చదివితే నే చెప్తున్న ఈ మధువిద్యలోని పదం అర్థమౌతుంది. అది అతిక్లిష్టంగా, అతిజటిలంగా కనిపిస్తుంది. (ఒక భాష ఎప్పుడైతే Three in one అవుతుందో-ఈ Three in one Tape Recorders లాంటి వన్నీ అయిపోతున్నాయి. Three in one అనేది పదార్థవిజ్ఞానంలోకి వచ్చేసింది. ఈ అధిదైవిక, ఆధ్యాత్మిక విజ్ఞానంలో Three in one ని పట్టుకోవాలి. The law of corres pondence కి Proof ఇది. నేటి దైవిక జీవితమునకు విరుద్ధముగా, సామాన్య జనులకు ఎక్కువ ప్రయోజనకరంగా, ఒకేసారి మూడు స్థాయిలలో జీవించ గలతం అనేది నేర్పేదే గయాన్ "త్రాయతీత్ గాయత్రి" గాయత్రి మంత్రం యొక్క గొప్పతనాన్ని మనం ఇలా చదువుకుంటూ వెడితే ఎంత స్థాయికి తీసికెళ్ళగలమో ఆలోచించండి.

శ్లో॥ అధిభూతం క్షరోభావః పురుషశ్చాధిదైవతమ్ ।
అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥

## జీవన విద్యను చక్కగా నేర్పే గురువు సూర్యుడు

ఈమూడు తత్వాలకు భౌతిక-దైవిక-ఆధ్యాత్మిక,తలకు ఒకగురువు అద్భుతమైన ఉదాహరణ నిచ్చారు. Three in one కి, ఒక గుడి కట్టబడుతోంది. గుడి కట్టే కూలీల దగ్గరకు ఒక విలేఖరి (న్యూస్ రిపోర్టర్) వచ్చారు. ఇతను ఒక ముగ్గురు కూలీలను ఇంటర్వ్యూకి ఎన్నుకున్నాడు. మొదటి వాని దగ్గర కెళ్ళి "ఏమయ్యా! మీరు రాళ్ళెందుకు కొడుతున్నారు? అని అడిగాడు. అడిగిన వాడికి తెలుసు దేవాలయ కట్టడం కొరకే రాళ్ళు కొడుతున్నారని. ఆ మొదటివాడు "నా కర్మ కాలింది. నేను B. A వరకు చదివాను. ఎక్కడా ఏం ఉద్యోగం దొరకలేదు. ఏం చేసేదంటూ" తిట్టగలిగిన వారిని తిట్టగలిగినంత తిడుతూ చెప్పాడు. విలేఖరి రెండవ వాడిని అదే ప్రశ్న అడిగాడు. వాడు నాకు కుటుంబం వుంది. ఆ కుటుంబానికి తిండి పెట్టి పోషించవలసిన బాధ్యత నాకుంది, ఆ బాధ్యత నెరవేర్చడానికి ఏ పని దొరకక నేను రాళ్ళు కొడుతున్నానన్నాడు. విలేఖరి మూడవ వాని వద్దకెళ్ళి అదే ప్రశ్న అడగీ అడగగానే వాడు ఏడ్చేశాడు. అది చూచిన విలేఖరి అనుకున్నాడు పాపం వీడికి ఆ ఇద్దరికన్నా కష్టాలు ఎక్కువగా వున్నాయి కాబోలనుకున్నాడు. కానీ ఆ వ్యక్తి ఇది ఏడుపు కాదు "ఆనంద భాష్పాలు, ఏం అదృష్టం నాకు, ఈ దారి వెంట ఏ మహాత్ములు, ఎంతమంది సాధకులు నడుస్తారో, వారికి అనువుగా వుండేటువంటి దానికి చేసేది ఉపయోగ పడుతుంది కదాని!



అన్నాడట. రాళ్ళు కొట్టడమే ముగ్గురూ చేసింది. మీరు చేసే సాధనలు కూడా ఎలా తీసుకుంటారో? ఏదోవూపులో సాధనాకేంపు కొచ్చాం, ఇరుక్కుపోయాం అనీ చే[illegible]వచ్చు. లేదా గురువు గారిచ్చిన పని అని ప్రేమతో చేయవచ్చు, లేదా ఈ సంపూర్ణ ప్రపంచానికి ఇది work-shopలా మారవచ్చు. రేపు రాబోయే భవిష్యత్‌లో మనద్వారా ఎన్నిచోట్లో ఇలాంటి వైజ్ఞానిక, ఆధ్యాత్మిక work-shop లు పెట్టబడతాయో అనుకోవచ్చు. ఇదే అధిభౌతిక- అదిదైవిక-ఆధ్యాత్మిక రూపాలు. Three in one ఎప్పుడూ జరుగుతూనే వుంటుంది. ఏ పనిచేసినా కూడా దేవతత్వముల యొక్క, ఆత్మతత్వముల యొక్క అవగాహన వారికి (ఋషులకు) సమగ్రంగా వుండేది. అట్టి సమగ్రత కారణంగానే వారు ఆవిష్కరించి నటువంటి ప్రణాళికలలో ఒక్కొక్కపదము, ఆధిభౌతిక, అధిదైవిక. ఆధ్యాత్మిక తత్వాలను ఆవిష్కరింప గలిగేది. అది నేటి శైలికి అందుబాటులో వుండదు. పైగా అతి క్లిష్టంగా, జటిలంగా కనిపిస్తుంది.

నేటి శైలికి విరుద్ధంగా సామాన్య జనులకు ఎక్కువ ప్రయోజనకరంగా ఒకే సమయంలో మూడు స్థాయిలలో ప్రశిక్షణ ఇవ్వగలిగి ఉంటుంది ఋషుల భాష. అట్టి ప్రణాళికను రూపొందించడానికి అనుపమ మేధాశక్తి కావాలనేది నిస్సంశయం. దానికి ఋతుంభరా ప్రజ్ఞకలిగిన ఋషులు మాత్రమే అర్హులని చెప్పవచ్చు.

సృష్టి ఆదిలో సంపూర్ణ విశ్వము ఒక సూర్యగోళమని చెప్పబడింది. తరువాత మెల్లమెల్లగా అనేక గ్రహాలు ఉత్పత్తి అయ్యాయని చెప్పారు. ఒక పెద్ద History అది. ఈ history లో మనం ఏం మరచిపోతామంటే, భౌతికపరమైన ప్రక్రియను మాత్రమే గుర్తిస్తున్నాం తప్ప, సూర్యుని చుట్టూ యేర్పడినటువంటి సంపూర్ణ సౌరమండలం వెనకాతల ఏ దివ్యత్వాన్ని మనసులో పెట్టుకొని అంటే సూర్యుడు తన చేతనత్వంలో పెట్టుకొని (దీన్ని ప్రసవిత) ప్రసవించాడో మనం గుర్తుపెట్టుకోం. సూర్య విజ్ఞానంలో దీన్ని గుర్తిస్తే ప్రపంచంలో ఏ శక్తి కూడా దాన్ని ఆపదు. (దానికి) దివ్య ప్రేరణలకు కావలసిన మూలస్రోతస్సు ఆ దిశలో ప్రవహిస్తోంది కనుక ఆ దిశలో వెడుతున్నటువంటి వ్యక్తికి ఏ విధమైన (భౌతిక-ఆధ్యాత్మికతలలో) అభ్యంతరం వుండదు. సవిత-ఆసవిత-ప్రసవిత అశ్వమేధంలో ఈ మూడు మాటలు చదువుతాం. మూడు రకాలుగా సూర్యుణ్ణి పూజిస్తామని. అంటే మొట్టమొదట ఈ సౌరమండలంలో వున్న గ్రహాలు కొన్ని వున్నాయి. ఈ గ్రహాలు ఏం చేస్తున్నాయ్ ? గ్రహములు అంటే గ్రహించేవి అని అర్థం. ఈ గ్రహాలు అటు సౌరమండలంలో సూర్యుని చుట్టు, సూర్యునియొక్క విశిష్టమైన శక్తిని ఆకర్షించుకొని, సూర్యుని నుండి ఒక నియమిత పరిధిలో



తిరుగుతూ వుంటాయి. ఇది ఒక నియమిత పరిధిలో, మనం భౌతిక కక్ష్యలో చూస్తున్నటువంటి విధానం.

కానీ, అర్థం ఏమంటే ఆదిదైవిక అర్థము. సూక్ష్మాతి సూక్ష్మ దైవీశక్తుల సమూహమే సవిత అని చదువుతున్నాము. గ్రహాలు సూర్యునిచుట్టూ తిరుగుతున్నాయి. వీనిని భౌతిక గ్రహాలుగా చూడక, ఒక ఆలోచనల సముదాయంగా చూడటం నేర్చుకున్నపుడు ఈ సూర్యుని చుట్టూ తిరుగుతున్న గ్రహాలు జ్యోతిష్య శాస్త్రంగా ఆలోచనలో మార్పుకి కారణమవుతాయి. అందువల్లనే వానిని గ్రహము లన్నారు.

| | | | |
|---|---|---|---|
| మేషం | సింహం | ధనస్సు | అగ్నితత్వం |
| వృషభం | కన్య | మకరం | భూః |
| మిథునం | తుల | కుంభం | వాయుతత్వం |
| కర్కాటం | వృశ్చికం | మీనం | జలతత్వం |

మీనం మేషం వృషభం

<table>
<tr><td>గురు</td><td>కుజ</td><td>శుక్ర</td><td>బుధ</td></tr>
<tr><td>శని<br>శని</td><td colspan="2">○<br>మనం</td><td>చం<br>రవి</td></tr>
<tr><td>గురు</td><td>కుజ</td><td>శుక్ర</td><td>బుధ</td></tr>
</table>

సామర్లకోట గురువుగా రొకరు ఏ సమస్య వచ్చి
సూర్య నమస్కారాలు చేసికో తగ్గిపోతుందని చెప్తారు.
చెప్తున్న వ్యక్తి భౌతిక జగత్తులో వున్నటువంటి సూర్యన
స్కారాల గురించి చెప్పలేదాయన. సూర్య నమస్కారా
వెనుక ఉన్నటువంటి ఆలోచనా సరళి గురించి మాట్లాడు
న్నారు. మీరు అధిభౌతిక స్థితినుండి, ఆధిదైవిక స్థితికి వె
గండి. వారు చెప్పేదేమంటే సువర్ణయుగము, రాగియుగ
(తామ్ర) లోహ యుగమని పిలుస్తూ వుంటాం మనం. క
యుగాన్ని మనం ఇనుముతో పోలుస్తూ వుంటాం. ఇదివ
కున్న బంగారు కంచాలు, వెండి కంచాలు అన్నీ పో
స్టెయిన్‌లెస్ స్టీలు వచ్చేసింది. అంటే మన ఆలోచనా సర
ఇనుముయొక్క ఏ ఆలోచనా సరళిలో ఉత్పన్న మవుతుంది
అంటే ఇనుముయొక్క అధిదేవత ఎవరో ? ఆ దేవతకు సంబ
ధించి నటువంటి ఆలోచనలు మనలో ఎప్పుడు ఎక్కువ అ
తాయో ఆ దేవతయొక్క అనుగ్రహము మన మీద ఇను
రూపములో వస్తుంది.

ఇనుము అనేది కలియుగానికి సంకేతం అయినపుడు
రాగి, వెండి, బంగార మనే ధాతువుల యొక్క భౌతి

---

Light is cold flame, and flame is fire, and fire produces heat, whish yields water. ·H.B ’



స్వరూపం వెనుకనున్న సూర్యనమస్కారాలు లేక సూర్యోపాస
నలవల్ల తెలుసుకో గలుగుతాడు. అంటే ఆలోచనాసరళిలో
మార్పువల్ల స్వర్ణ, రజిత, తామ్ర లోహయుగము వస్తున్నాయి.
అందుచే ఆలోచనాసరళి మారితే యుగం మారుతుంది. ఆలో
చనల ప్రేరకశక్తి సూర్యుడు గనుక.మీకేఆలోచన రావాలన్నా
మళ్ళీ అక్కడికే వెళ్ళాలి. కోటీశ్వరుడైనా, ఇనుము తత్వం
సంబంధమైన పదార్థాలతో పర్యావేష్టింపబడి వుంటే అతను కలి
యుగములో వున్నట్లే. నేటి యుగంలో ప్లాస్టిక్ యొక్క
పెరుగుదల ఏ యుగపు ఆలోచనలనైనా పట్టుకో గలిగే
వీలు సూర్యుని ద్వారా వస్తోందని తెలుపుతున్న దేమో ?!?
విపరీత కరణిముద్ర జాగ్రత్తగా ఆలోచించగలిగితే ఈ స్థితిలో
అధిదైవికత్వం సులభంగా బోధపడుతుంది.

"గోధూహ" ఆసనం వేస్తున్నపుడు మహావీరునికి ఆత్మ
బోధ కలిగిందని చెప్తారు. "గోధూహ ఆసనం" అంటే పాలు
పితుకుతున్నపుడు కూర్చునే తీరు. హంస యొక్క ప్రత్యేకత
కూడా ఇదే. హంసాసన స్థితిలో నితానిత్య వివేచనా జ్ఞానం
మనకొస్తుంది. ఆసనాలను వ్యాయామంగా దయచేసి మార్చ
వద్దు. యోగాసనం - స్థిర-స్థితి ఇతి ఆసనం. అంటే యే
స్థితిలో కూర్చుని మీరు చాలా సులువుగా ఆ ఆలోచనా సరళిని
పట్టుకోగలుగుతారో దాన్ని 'ఆసనం' అని పిలుస్తాం. ఈ
సూర్య విజ్ఞానంలో అధిదైవిక అనే మాటను పెద్దగా ఆలోచించ

డానికి ఇష్టపడకపోతే "ఆలోచనా సమూహాలు" అని ఆలోచించండి. ఆలోచనాసమూహాలు అంటే, కమ్యూనిస్టు అన్నామనుకోండి. ఒక వ్యక్తిని కమ్యూనిష్టులు అనడంలో మన ఉద్దేశ్యమేమంటే ప్రపంచంలో వున్న కమ్యూనిష్టుల ఆలోచనా సరళి ఎలా వుంటుంది ? "కమ్యూనిష్టిక్" ఆలోచనా స్రవంతితో కలసి వుంటుంది. ఒకవేళ **వాడు** కమ్యూనిష్టిక్ ఆలోచనా స్రవంతితో కలసివుండక పోయినా, వాడిని కమ్యూనిష్టిక్ గీటురాయితోనే కొలుస్తూ వుంటాం. ఇలాగే కాంగ్రెస్ లాంటి ఇజిమ్స్. ఎప్పుడైతే నిత్య, సనాతన, నూతనత్వం అనేటువంటి మూడు పాదాలలో ఎప్పుడైతే అంటే Past - Present - Future ఈ మూడు కాలాలలో, మూడు క్షేత్రాలలో ఒకే రకమైనటువంటి ఆదర్శాన్ని ప్రతిపాదించే ఆలోచనా సమూహాలు వుంటాయో, ఆ సమూహాలను దేవత లంటారు.

మన ఋషుల పరిభాషలో దేవతలు అనేటువంటి పదం ఎప్పుడు వాడినా, వారి ఆలోచనలు ఎలా వుంటాయంటే అవి పూర్వ కాలంలోనూ Currect, ఇప్పటి కాలంలోనూ Currect రాబోయే కాలంలోనూ Currect. ఉదా : అహింస. బుద్ధుడు చెప్పినప్పుడే అది currect కాదు. జీవించే విధానంలో past లోనూ, ఇప్పుడు, రాబోయేనాడు అది currect. కానీ వరకట్నం అలా కాదు; మనుస్మృతిలో అది లేదు గనుక అంటే వాడుకలో



లేదు గనుక అంటే ఆచారంలో లేదు గనుక, దాన్ని చర్చించవలసిన అవసరం లేదు.

ఈవన్నీ ఏమిటి ? కాలానికి సంబంధించినది. మన ఋషులు ఏం చెప్పారంటే, ప్రతి కాలంలోనూ వాటి సమస్యలు అవి వస్తూవుంటాయి. కాని, ఎప్పుడైతే మనం సూర్యునితో సంబంధము పెట్టుకుంటామో ఆ సమస్యల కవసరమైన పరిష్కార మార్గం తెలుస్తుంది —

ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్ ।
వివస్వాన్మనవే ప్రాహ మనురిక్ష్వాకవేఽబ్రవీత్ ॥

అంటాడు.

సూర్యునితో సంబంధం పెట్టుకోవడానికి మనం ఉచ్చారణ చేసే మంత్రమే 'గాయత్రి'. ఓం భూః- భువః- స్వః. అంటే ఆధిభౌతిక, ఆధిదైవిక, ఆధ్యాత్మిక స్వరూపమైనటువంటి ఆ సవిత; "ఎవరైతే అంధకారాన్ని పోగొడతాడో, వాడు నా కర్మలను సత్‌మార్గముపైపు, అంటే మంచి ఆలోచనపైపు, ఆ మీ ఆలోచనల పైపు ప్రేరణ నిచ్చుగాక." మనం నిరంతరం అవే ఆలోచనలను ఆలోచిస్తున్నాం. ఆస్తికుడు ఇక్కడ (camp లో) కూర్చునివున్న వాడికి, గాయత్రి మంత్రం మీద అభిమానంవున్న వానికి "అబ్బ ! గాయత్రి ఎంత బాగావుంది? అంత లోతుగా వున్నాం" అనిపిస్తుంది. అదే నాస్తికుడు

ఇక్కడ కూర్చుని "ఎంత సమయం వృధా చేస్తున్నాము ? ఈ సమయాన్ని ఏ రోడ్డు వేయడానికో, ఏ తోట వేయడానికో ఉప యోగిస్తే బాగుండు" అనుకుంటాడు. ఇదంతా కాకుండా హాయిగా సుఖంగా వుందాము, పడుకుందాము అనుకునే మాన సికస్థితి గలవాడు వచ్చాడనుకోండి- "ఎండాకాలము వీరంతా ఇలా వచ్చి కూర్చున్నారు, ఎంత commenscence less people అనుకుంటాడు. కానీ సత్యం ఏమిటి ? It depends upon you only మీరు గ్రహించే శక్తి మీద ఆధారపడి ఉంటుంది.

అందుచేత ఋషులు ఏం చెప్పారంటే వేదాలు అంది స్తున్న భావాలను అర్థం చేసుకోగలిగితే, (భాషకు ప్రాముఖ్యం యివ్వకుండా) వేదాలంటే పుస్తకాలలో వ్రాయబడిన సంస్కృత శ్లోకాలు అనే భావనను పూర్తిగా నలిపేసి, చెత్తబుట్టలో పార వేయలేకపోతే, ఆధ్యాత్మిక జగత్తులో ఎక్కడివారు అక్కడే వుండిపోతారు. చాలా ముందుకు వెళ్లామనే భావనలోనే వుంటాము. ఉదయమే లేచి "విష్ణు", మధ్యాహ్నం "లలిత" సాయంత్రము "శివ" సహస్రనామాలు చదువుతాను, ఈ మధ్య కాలములో Bar కెడతాను. ఆ మధ్యకాలములో Race court కెడతాను, ఇదీ యీనాటి ఆధ్యాత్మికత. ఈ నాడు ఆధ్యా త్మికత అంటే, అర్థము తెలియని కొన్ని సంస్కృత శ్లోకాలను

---

నీంద్ మే జో జగే రహే వే తుమ్హారే గురు హోంగే



...మము తప్పకుండా నిష్ఠగా మననము చేయగలిగితే, నిష్ఠ ...టే అర్థము తెలిసినా, తెలియకపోయినా దాన్ని నిత్యమూ ...చ్ఛారణ చేస్తూ వుంటే సరి. మనము గొప్ప ఆధ్యాత్మిక ...త్తల మనుకుంటున్నాము. అది ఆధ్యాత్మికత కాదు. మనం ...ధ్యాత్మిక వేత్తలమూ కాము. కాన్వెంటు పాప A for apple ...టే, ఆ పాప తండ్రి చప్పట్లు కొట్టేసి "ఓహో ! మా ...మ్మాయి కెంత ఇంగ్లీషు వచ్చేసిం"దంటాడు. ఆ అమ్మాయి ...నాన్న "ఐనిస్టీనే" చప్పట్లు కొట్టగా, నా జ్ఞానానికి మీ ...దుకు చప్పట్లు కొట్టరని అడుగుతుంది కొట్టేవారున్నారు ...ని !

ఇంత తీక్షణంగా నేనెందుకు చెప్తున్నానంటే మీరా ...నా 'కాపెబ్బు'ను (సాలెగూడులను) పీకి పారేయకపోతే ...వులు ఎంతగా అందించడానికి ప్రయత్నించినా అందదది. ... పొరపాట్లు చిన్న చిన్నవే, ఏమిటవి ?

ఆవుపాలు తాగితే ఆత్మజ్ఞానం వస్తుంది. బైబిల్ లేదా ...గవద్గీత చదివితే ఆత్మజ్ఞానం వస్తుంది. Power full ...త్రము ఏది ? గాయత్రి మంత్రము. మంత్రము ...నం' చేయడం అన్నది మనము అర్థం చేసుకోలేక పోతు ...ము. గాయత్రి చేయనివారిని చూడగానే మన దృష్టి ...మే కొంచెము క్రిందికి దిగుతుంది. అలా దిగిందీ అంటే

తప్పుదారిలో పడిపోయారన్నమాట. వెలుగుతున్న సూర్యుడు ఒక్కడే. వాడు మనకి ప్రేరణ ఇస్తున్నాడు. పరమాణువుకి, ఆ గడ్డికి, సృష్టి మొత్తానికి ఒకే శక్తి, ఒకే ప్రేరణల నిస్తున్నాడు. ఆ ప్రేరకుని కన్నా ఎక్కువ మనకేం తెలుసు ? ఇది ఆలోచించుకొని ముందుకు వెళ్ళినపుడు అంతా అర్థమౌతుంది. ఋషులు మన ఆలోచనా సరళి 12 రకాల దైవీ తత్వాలతో కలసి వుంటుందని చెప్పారు. 13వ రకమైన చేతనత్వము లేదు. దాన్నే 'ద్వాదశరాశి చక్రము' అన్నారు. మేషరాశి నుండి మీనరాశి వరకు తిరిగే ఆ సూర్యుని యొక్క పరిభ్రమణము. ఈ సూక్ష్మాతి సూక్ష్మమైన దైవీశక్తులను 12 రాశిచక్రముల సముదాయములుగా గుర్తించవచ్చు. సూర్యనమస్కారములకు, 12 రాశీ సముదాయములకు వున్న సంబంధాని జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. సూర్య నమస్కారాలు చేస్తున్న సమయంలో 12 రాశిచక్రాలు సౌర జగత్ మండలము. సూర్యకిరణ బ్రహ్మాండమే సూర్యుని రథము. సంవత్సరము ఈ రథముయొక్క చక్రము. ఈ సంవత్సర రూపచక్రానికి మూడు నాభీకేంద్రా లున్నాయి. అంటే సంవత్సరానికి మూడుసార్లు జగత్తుయొక్క స్థితి పరివర్తనము చెందుతుంది. అవియే "ఋతువులు" (చలికాలం, వేసవికాలం, వర్షాకాలం). ఎండాకాలంలో సూర్యునియొక్క నాభితో సంబంధం పెట్టుకోడానికి "గంగాదశహరా" తొమ్మిది రోజులూ



చాలా ముఖ్యమైనవి. ఈ మూడు కాలాలలో వచ్చేవే "నవరాత్రులు". చలికాలంలో (అక్టోబరులో) "దసరా" వస్తుంది. దాని తరువాత సూర్యమండలము దేనిపైనా ఆధారపడదు. రామనవరాత్రులు సూర్యునియొక్క అధిభౌతిక స్వరూపంతోను. గంగాదశహర సూర్యునియొక్క అదిదైవిక స్వరూపంతోనూ, దుర్గానవరాత్రులు సూర్యునియొక్క ఆధ్యాత్మిక స్వరూప సంకల్పాలతో సంబంధం పెట్టుకోడానికి ఉపయోగించుకోవాలి. మిగిలిన రోజులలో ఈ సాధన చాలా కష్టమౌతుంది గానీ అసంభవం కాదు.

సూర్యుడు తనపై తానే ఆధారపడి ఉన్నాడు. ఇతరుల ఆకర్షణ లేదు. కాలం దేనిమీదా ఆధారపడి లేదు. దానికి వృద్ధాప్యం లేదు. అదే పూజ్యగురువులు చెప్పేది కూడా. "ఈ పరివర్తనా కాలంలో మీరు చేయకపోతే కోతలద్వారా చేయిస్తుంది కాలం. కాకపోతే రాళ్ళద్వారా చేయిస్తాడు." చేయించటంలో గొప్పతనం ఏమంటే "ప్రేరణ" ఆయనది. ఈ సంపూర్ణ సృష్టి మొత్తం కూడా అతని వశానుగతమై తిరుగుతున్నపుడు, ఈ మనిషి తానేదో చేస్తున్నా ననుకుంటున్నాడు. దానికి తానేం చేయటం లేదు.

"మనిషి తన భాగ్యాన్ని తానే నిర్మించుకుంటాడు".

— పూ. గు. శ్రీరామశర్మ

## ప్రాణతత్వ మహాసాగరం-
## మహాప్రాణం సవితా దేవత

సైంటిస్టులలో కూడా తాము ప్రకృతిని జయించామనే అపోహ ఉంది. ప్రకృతి యొక్క నియమములను అర్థం చేసుకుని ఆ నియమములకు లోనై పనిచేస్తున్నా రంతే. కరెంటు ఒకచోట నుండి వేరొక చోటుకు రావాలంటే తీగను ఉపయోగిస్తున్నా రేగాని, దారాన్ని కాదు. అంటే ఒక Conductor ని ఉపయోగిస్తేనే గానీ విద్యుత్, Conductor తో రాదు. ఈ Conductor యొక్క లక్షణాలు ప్రకృతి ద్వారానే వుత్పన్న మవుతున్నాయి. కాబట్టి మనం ప్రకృతిలో నున్న లక్షణాలను ఉపయోగించుకుంటూ, దానికి వశులై ప్రవర్తిస్తున్నాం. మరి మనిషి ప్రకృతిని గెలిచినట్లా? ప్రకృతిలో బంధింపబడినట్లా? నెహ్రూ ఒకసారి పిచ్చాసుపత్రికి వెళ్లాడు. అక్కడ కటకటాలలోవున్న ఒక పిచ్చివాడు నెహ్రూని నీవెవరయ్యా! అని అడిగాడు. నేను నెహ్రూని అన్నారాయన. నేనలా అన్నాననే నన్నీ పిచ్చాసుపత్రిలో పడేశారు" అన్నాడా పిచ్చివాడు. మన ఆధ్యాత్మిక సాధనలో కూడా అలాంటి పరిస్థితులుంటాయి.

గాయత్రిని "హంసవాహిని" అన్నారు. చాలా పదు



...న వివేకంతో మనం అర్థం చేసుకోలేక పోవడం వలననే ఆధ్యాత్మిక సాధనలు ఇతర సాధనలవలె భ్రష్టుపట్టి పోతున్నాయి. సాధనలో వున్న లోటుపాట్లను మీరు అర్థం చేసుకొని, దానికి తగినటువంటి మానసిక స్థితిని తెచ్చుకుంటేనే తప్ప బాహ్యవాతావరణం వేడిగానే వుంటుంది (అనుకూలంగా ఉంటుంది).

ఎండాకాలమే తపస్సుకి అనుకూలమైన కాలం. మీరు తపస్సు చేయనక్కర లేదు. మీరే తపింపబడతారు. శీతాకాలంలో మీరే తపస్సు చేసికోవాలి. ప్రకృతియొక్క నియమం మనకు అనుకూలంగా మార్చుకునే వాడే నిజమైన వైజ్ఞానికుడు అందుచేత ప్రకృతి తపిస్తున్నపుడే మనం తపస్సు చేశామనుకోండి, తపస్సు బాగా ఫలిస్తుంది. ఈ తపస్సుని జాగ్రత్తగా అర్థం చేసుకోండి. కటకటాలలోని పిచ్చాడిలా .... "దృష్టికోణం"లో మార్పు తెచ్చుకోండి. అదే విచార క్రాంతి. వైజ్ఞానికులు దేవునితో సంపర్కం పెట్టుకొని, ప్రకాశం, ఊర్జా వంటి వాటితో స్వల్ప లాభం పొందుతున్నారు. సూర్యుని యాంత్రిక శక్తి, కాంతి, మాగ్నెటిజం ఇవన్నీ భౌతికపరమైన శక్తిధారలే. ఈ శక్తిధారలను మించి ఇంకాస్త పైకి వెళ్ళగలిగితే అవే దైవీశక్తులంటాము. ఆపై శక్తి అంటే? 17 వ శతాబ్దంలో "Leo Nardo-Da-Vinci" అనే అద్భుతమైన శాస్త్రజ్ఞుడు వచ్చాడు. ప్రతీ క్షేత్రంలోనూ Electricity-Magnetism-Aero-

Plane నిర్మాణం- లెక్కలు వగైరాలతో అతను గీసిన బొమ్మ లీ మధ్యే బయటపడ్డాయి. అందులో Moderen Aeroplane కి కావలసిన Designs ఉన్నాయని అతనిని అద్భుతమైన శాస్త్రజ్ఞు డన్నాను. ఊహాజగత్తులో అటువంటి పరిస్థితులు వస్తే, మనిషి సామూహికంగా పైకి ఎగురగలడని 1650 లోనే ఆలోచన వచ్చింది. అప్పటితో ఆ ప్రయత్నం ఆగిపోలేదు. చాలా మంది చాలా చాలా ప్రయత్నించారు. రైట్ బ్రదర్స్ ప్రయత్నించి రెండు నిమిషాలు గాల్లోకి ఎగురగలిగారు. తమాషా ఏమంటే వారు చేసే పరిశోధనలకు, వారి పేర్లకు చాలా దగ్గర సంబంధం వుంటుంది. 1660 నుండి 1902 వరకు ఎవరి ద్వారా గాలిలో ఎగురడానికి ప్రయత్నించామో ఆ ప్రేరణని దైవీశక్తి అంటాము. అది క్రిందికి దిగినపుడు 'భౌతికం' అంటాము. మనిషి గాలిలో ఎగరాలి అన్న దైవిక ప్రేరణ భౌతిక రూపము దాల్చడానికి 300 సంవత్సరాలు పట్టింది. ఎందుచేత 300 సంవత్సరాలు పట్టింది? అప్పటి మానవుల ఆలోచనా శృంఖలలో (Limitations) గాలిలో ఎగరాలి అనే ప్రయోగానికి అడ్డు తగులుతూ వచ్చింది. ఏదైనా ఫలితం వచ్చాకే దాన్ని మనం వుపయోగిస్తాం.

---

"స్వాతిచినుకు మాత్రమే ముత్యపు చిప్పలో ముత్యం ఆవ గలదు. ఋతువుకు అనువుగా పంటలు వేసినట్లే ఆధ్యాత్మిక సాధన కూడా. Rome is not built in a day.



దైవశక్తి, భౌతికశక్తు లంటే ఏమిటి? ఏ భౌతికశక్తి మనకు కనపడినా, ఆ శక్తి వెనుక ఒక దైవీప్రేరణ ఉంటుంది. ఆ దైవీప్రేరణకి ఒక మానవ స్వరూపం కారణం అవుతుంది. ఒక భవనం వుందనుకోండి. దాన్ని అనేకులు అనేక రకాలుగా ఉపయోగించుకుంటారనేది ముందే నిర్ణయమై పోతుంది. అది తెలీక, ఆ భవనం కట్టించిన వ్యక్తి దానికి తానే కారణం అనుకుంటాడు. మనం ఏమీ కట్టలేము, ఏమీ చేయలేము. ఎక్కడి నుండో ఒక దైవీప్రేరణ వస్తుంది. అదలా జరుగుతుంది. ఇక్కడ మూడు ఉండటమే కారణం. విశ్వమాత-దేవమాత-వేదమాత (అమలాపురంలో Camp జరిగిన గీతాశ్రమంలో విద్యాలయం-వైద్యాలయం-దేవాలయాలు ఉన్నాయని పాఠకులకు మనవి). వేదమాత-విద్యాలయం; దేవమాత-దేవాలయం; విశ్వమాత-రక్షించేది వైద్యాలయం. ప్రకృతికి వేరుగా వుండదు. ఈ మూడు ఒకచోట వుంటే అవి త్వరగా ల్లివిస్తాయి.

ఒక ఫ్రిజ్ వుంటే అదే ఏ కంపెనీది అయినా ఆ ఫ్రిజ్ తయారీకి ఉపయోగింపబడిన విజ్ఞానం ఒకటే. ఒకే విజ్ఞానము పై Lable మారిందంతే. ఇది అర్థం చేసుకోవాలి. ఏ విధంగా వైజ్ఞానికులు భౌతికంగా కనిపిస్తున్న పదార్థ జగత్తుని ఉపయోగించుకుంటున్నారో, ప్రపంచములో వున్న సూక్ష్మాతిసూక్ష్మ శక్తులను మనం ఉపయోగించుకో గలిగితే అనేక వేల రెట్ల

సిద్ధులు, లాభములు పొందవచ్చని చెప్తున్నారు. దైవీశక్తు
లను మనం పట్టుకోవడ మెలా ? ఎంత సూక్ష్మమైన వస్తువుని
చూడాలంటే మన దగ్గర అంత సూక్ష్మమైన పరికరం వుండాలి.
అలా సూక్ష్మమైన ప్రక్రియతో జోడింపబడి నేర్చుకునేటటువంటి
శక్తిని మనం అర్థం చేసుకోవాలంటే మన శరీరంలో వున్నటు
వంటి సూక్ష్మాతిసూక్ష్మమైన ప్రక్రియలను అర్థం చేసుకోవాలి.
మన ఇంద్రియాలను బాహ్య ఉపకరణములను ఉపయోగించు
కోక, అంతఃకరణమును ఉపయోగించుకుంటే దైవిశక్తులతో
సంబంధము పెట్టుకుంటారు. మనస్సు, బుద్ధి, చిత్తము,
అహంకారము అనేవి నాల్గు ఉపకరములు దైవశక్తులతో
సంబంధము పెట్టుకొనుట కుపయోగించుకోవాలి, వీనిని కా
బాహ్య కర్మకాండలతో సంబంధము పెట్టుకుంటే దైవశక్తిని
పొందరు. భౌతిక నటన మాత్రమే అవుతుంది. మనం చేసే
పూజ ఏమైనా కూడా మనసు, బుద్ధి, చిత్తము, అహంకారము
లతో Link లేకుండా, కేవలం కర్మకాండగా మారితే దానిఫలితం
లేదు. గడియారం చూసుకుని Time అయిపోయింది గనుక
కర్మకాండ పూర్తి చేసేద్దామనుకున్నా రనుకోండి ? స్టౌ మీద
బియ్యం పెట్టారు. Time అయిపోయింది. 5 నిమిషాలు ఆగి
గబగబ దింపేశారు. ఏ మవుతుంది ? అన్నం మాత్రం
మీరు తినలేరు. కర్మకాండ పూర్తయిందంతే.



## ...క్ష్మాతి సూక్ష్మ దేవశక్తుల విధానం-
## ...ర్య విజ్ఞానం

...కాండను భావపరంపరలతో జోడించటమే సూక్ష్మాతిసూక్ష్మ
...నటువంటి దైవీశక్తులతో సంబంధం స్థాపించుకొనుట. భావనా
...ము మీరు ఎంత బాగా ప్రోదిచేసికుంటారో అంతవరకు
... Link లో వున్నట్టే లెక్క. గురుదేవుల వద్దకు ఒకడు
..., "నేను 24 లక్షల గాయత్రీ జపం పూర్తి చేసేనోచ్"
...న్నాడు. "అయితే నన్నేం చేయమంటావ్" అన్నారు
...వుగారు.

24 లక్షల గాయత్రి మంత్రం చేస్తే Direct link వచ్చే
...ంది. మంత్రశాస్త్రం "అక్షర లక్షలు (ప్రతి మంత్రం
... అక్షరాలు) మనం భావనతో చేస్తూవుంటే ఉపాస్య
...తతో సంబంధం ఏర్పడుతుంది" అని చెప్తుంది. ఉపాస్య
... ఎవరు ? ఈ భౌతిక సంబంధమైన ప్రతిమా ? ఆ
...మ వెనుకనున్న భావమా ? మన అందరికీ రకరకాలైన
...న్నాయి. కానీ మనం ఆ పేరుగల వ్యక్తికి సంబంధించిన
...నలు గురించి మాట్లాడుకుంటున్నాం. ఆ పేర్లు, ఆ వ్యక్తుల
...ాలు అర్థం చేసుకోడానికి ఉపయోగపడ్తున్నాయ్. అదే
...ంగా మనం యజ్ఞం యొక్క కర్మకాండను గాని, ఏ కర్మ

కాండగానీ చేస్తున్నపుడు దాని వెనుకనున్న భావనకు ప్రాధాన్యత వుండాలి.

దేవతాశక్తులు అంటే ఏ శక్తులు? "తాను అభ్యసించి, ఆ స్థితి ద్వారా ఇతరులు ఏది అడిగినా, మరలా తనంతవారుగా ఇతరులను చేస్తూవుండే శక్తులన్నీ" దేవతా శక్తులే. మనిషి కూడా దేవతే. తనో విషయం తెలిసికుంటే, ఆ విషయం మీద అభ్యాసం చేసి, ఆ subject పై తన అధికారం ఏర్పరచుకుంటాడు. డాక్టర్సు వున్నారు. ఎవరు వచ్చినా సరే, పరిస్థితి గమనించకుండా సహాయం చేయగల్గుతున్నారు. మెడికల్ కాలేజీలో చేరి డాక్టర్ అవదలచిన వారిని వారు, ఆ స్థాయికి తీసుకెడుతున్నారు. సూక్ష్మాతిసూక్ష్మ దేవశక్తులు అంటే, ఆ దేవశక్తులను జాగ్రత్తగా అర్థం చేసికోలేకపోతే మళ్ళా భ్రమలో పడిపోతారు. భారతదేశ ఆధ్యాత్మికత అదే ఆధ్యాత్మిక జగత్తులో దేవత అనే పదం ఎక్కడ వచ్చినా, ఉదా :- లక్ష్మీదేవి సంమృద్ధి తెచ్చుకుని, ఇతరులకు కూడా సంమృద్ధిని కలుగచేసేటువంటి దేవతా శక్తి అని, "దుర్గ" శక్తిని తెచ్చుకుని, తనను ఉపాసించే వారిని తనంతగా చేసే శక్తి. ఇదే దేవతాశక్తి అంటే. అలాకాక నేను ఉపాసన చేశాను గనుక ఏ పనీ చేయకుండా నా కష్టాలు తీరిపోవాలంటే ఏమీ కాదక్కడ. అది జరుగని పని.



సూక్ష్మాతి సూక్ష్మమైన శక్తులు ఎలావుంటాయో గమనించండిప్పుడు. సూర్యుడు హైడ్రోజన్, హీలియంతో కలిసి మెరిసే గోళం మాత్రమే గాక, వైదిక ఋషులు ఉపాసించే దేవతగా కూడా మనం చెప్పుకున్నాం. హైడ్రోజన్, నైట్రోజన్‌తో కలిసి హీలియంగా మారుతుంది. హైడ్రోజన్ పరమాణువును హీలియం పరమాణువుగా మారుతుంది. ఇదే యోగం అంటే. ఒక పరమాణువు, ఇంకొక పరమాణువు కలిసి ఇంకొక ఏకత్వంలోకి వెళ్ళటం. ఇదే అధిబౌతిక స్వరూపం. మరలా రెండు స్వరూపాలు చెప్తూవుంటారు ఋషులు. వారు చెప్పిన ఆ భాషను మనం అర్థం చేసుకోవాలంటే భౌతికమైన స్వరూపమే కాకుండా, అధిదైవికమైన స్వరూపం తెలియాలి, ఆధ్యాత్మిక స్వరూపమూ తెలియాలి. నేను భగవద్గీత 8వ అధ్యాయం మీద అంత ఒత్తిడి తెస్తున్న కారణమిదే. 4, 8, 15 శ్లోకాలలో—

అధిభూతం క్షరోభావః పురుషశ్చాధి దైవతమ్
అధియజ్ఞోఽహమేవాత్ర దేహే దేహభృతాం వర ॥

అభ్యాస యోగ యుక్తేన చేతసా నాఽన్యగామినా
పరమం పురుషం దివ్యంయాతి పార్థానుచింతయన్ ॥

మాముపేత్య పునర్జన్మ దుఃఖాలయమశాశ్వతమ్
నాప్నువంతి మహాత్మాన స్సం సిద్ధిం పరమాంగతాః ॥

అధిభౌతిక, అధిదైవిక, ఆధ్యాత్మిక అనే పదాలకు అర్ధం స్పష్ట ముగా ఇవ్వబడింది. దాన్ని మనం ఇప్పడు ఉపయోగించు కోవాలి.

వైదిక ఋషులు ఉపాసన చేసే సూర్యుడు హైడ్రోజన్‌తో కలిసి హీలియంగా మారి తద్వారా ఏర్పడిన శక్తే, భౌతికమైన స్వరూపం. ఈ భౌతికమైనస్వరూపము యొక్క అధిదైవిక, ఆధ్యాత్మిక స్వరూపం మనం ఇక్కడ ఊహించుకోవాలి. గుహ్య విద్యను తెలిసినవారి ఉపాసనా దేవతయైన సూర్యుడు గాయత్రీ మహావిద్యా సాధకుడు. గాయత్రి విద్యాసాధకుడు సూర్యుడే. భగవద్గీతలో ఇదే ....

"ఇమం వివస్వతే యోగం ప్రోక్తవానహమవ్యయమ్
వివస్వాన్మనవే ప్రాహమనురిక్ష్వ కవేఽబ్రవీత్ ॥

అని చెప్పబడింది. మొట్టమొదటగా ఈ విద్యను నేను సూర్యు నికి నేర్పాను.

ఏవం పరంపరాప్రాప్త మిమం రాజర్షయోవిదుః
సకాలేన మహతా యోగోనష్టః పరంతప ॥

కాళిదాసు రఘువంశంలో సూర్యవంశపు రాజులందరికీ ఇచ్ఛా మరణం వుందని చెప్తాడు. ఒక particular stage వచ్చాక రామునికి కూడా ఇదే పరిస్థితి అయింది. రాముడు తన భౌతిక



శరీరం వదిలేయాలని మరచిపోయాడు. యముడు వచ్చి [illegible] చావవలసిందేనని అర్ధిస్తాడు. అదీ సూర్యవంశపు రాజుల [illegible]యి. దశరథుడు కూడా............కారణంగా చనిపోయాడు తప్ప చావువచ్చి చచ్చిపోలేదు. సూర్యవంశపురాజులకు వారు [illegible]రుకుంటేనే చావు వచ్చిందని శ్రీకృష్ణుడు కూడా చెప్పాడు. [illegible]విశాశక్తి అనేది సూర్యునియొక్క అధిదైవిక స్వరూపం. ఆధ్యాత్మిక స్వరూపం అనేది సూర్యునియొక్క వివస్వత స్వరూపము. మనము ఒకమాట గుర్తుంచుకోగలగాలి. గాయత్రి యొక్క త్రయీ విద్యనే సూర్యుడు ఉపాసనచేసి సంపూర్ణ సృష్టి మొత్తం వేదమాతగా, దేవమాతగా, విశ్వమాతగా వెలుగుతున్నాడు. ఆయనతో ఏకత్వం పొందే అనుభూతిని పొందుతాడు. ఈ మూడు ఒకటికావడం ఏమిటనేది విచిత్రమైన చిక్కుప్రశ్న. ఈ మూడు లక్షణాలు ఒకరిలోనే వుండడ మేమిటి ? ప్రశ్న ఎంత జటిలమైనదో, జవాబు అంత సరళమైనది. ఆధ్యాత్మిక జగత్తుకి, భౌతిక జగత్తుకి తేడా వుంది. భౌతిక జగత్తులో ప్రశ్నవేయటం తేలిక, జవాబు చెప్పడం కష్టం. ఆధ్యాత్మిక జగత్తులో ప్రశ్నవేయటం కష్టం కానీ జవాబు చెప్పటం తేలిక. అది reverse. అంతా తలక్రిందు [illegible]తుంది. అదే విపరీత కరణిలో జరుగుతుందేమో ?

ప్రపంచంలో ఐదు తత్వాలవలెనే సూర్యునిలో మూడు తత్వాలు త్రిస్థరీయ స్థానాలు. ఈ మూడు తత్వములు అధి భౌతిక, అధిదైవిక, అధ్యాత్మికములు. దేవశక్తి అధిదైవిక రహస్యము. మూలకణాలు, భౌతిక ఊర్జా, భౌతిక తత్వమే. కాంతి, విద్యుత్, అయస్కాంతము వుంటుంది. ఈ ప్రపంచ మంతా విద్యుదయస్కాంత స్థాయే తప్ప ఇంకేం లేదనే స్థాయికి శాస్త్రజ్ఞులంతా వచ్చారు. అధిభౌతిక స్వరూపంలో మనం గమ నించవలసినది, తెలిసికోవలసినదేం లేదు. అధిదైవిక కక్ష్య లోనికి మనం వెళ్ళాలి. ఒక విజ్ఞానంలోకి వెళ్ళాలంటే మనం ఆ Technical Turms గుర్తుంచుకోవాలి. మూలపరమాణువుల సంఖ్య 92. ఈ 92 మూలకణములు విద్యుదయస్కాంత తరం గాల ద్వారానే నిర్మించబడ్డాయనే నిర్ణయానికి శాస్త్రజ్ఞులు వచ్చే శారు. ఇంతకన్నా ముందుకు వెళ్ళలేకపోతున్నారు వారు. పదార్థం వుందా ? లేదా ? అన్న సందేహంలోకి వారొస్తు న్నారు. హైజన్‌బర్గు యొక్క "అనిశ్చిత సూత్రం" గురించి చెప్తూవుంటాము. 'సూత్రం' అంటే ఏమిటి ? ఇక్కడ కూర్చుని మాట్లాడుతున్న నాకు, "నేనిక్కడే వున్నానా ? సూర్య గ్రహంలో వున్నానా ?" అనే doubt వచ్చింది. ఏమో అక్కడా వుండి వుండవచ్చు. అది Science prove చేస్తుంది. అదే అనిశ్చితత్వ సూత్రం. ఉందా ? లేదా ? అన్న ప్రశ్న



వస్తే సైన్సు ముందుకు వెళ్ళలేదు. అధిభౌతిక వదిలేసి, అధి దైవిక స్థితిలోని కెళ్ళాలి. ఈ మూడు రూపాలు సూర్యుని లోనివే. ఈ అదిభౌతిక, అధిదైవిక, అధ్యాత్మిక అన్నపదాలు ఉచించకపోతే స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలు అనవచ్చు. రెండూ ఒకటే గానీ వాని ప్రయోజనంలోని వ్యాపకతలో తేడా వస్తుంది. స్థూల, సూక్ష్మ, కారణ శరీరాలనగానే వ్యక్తి గతంగా వస్తుంది. అదిభౌతిక, అధిదైవిక, అధ్యాత్మికత లంటే విరాట్పురుషుని స్థూలశరీరం, విరాట్పురుషునియొక్క సూక్ష్మ శరీరం, విరాట్పురుషుని యొక్క కారణ శరీరము. భాష మార్చాలి. వ్యక్తిగతంగా అర్థమైపోతే, విశ్వమంతా అర్థమౌ తుంది. As above, So below. అణోరణీయాం మహతో మహీయాన్. ఈ పదాలను అర్థం చేసుకోగలిగితే మొత్తం Solar system అర్థమౌతుంది. రామాయణంలో చెప్తాడు "జంతువులు, రూపం దాల్చిన గుణాలు". ఒక్కొక్క జంతువు ఒక్కొక్క గుణానికి అధిదేవత. అధిదేవత అంటే ఏమిటి ? మా ఇంటిలో ఒక ఆవు ఉంది. దేశంలో లక్షల ఆవులున్నాయి. మా యింటిలోని ఆవు ఎలావుందో ? దాని లక్షణాలు ఏమిటో నేను అర్థం చేసుకోగలిగితే మొత్తం ఆవుల గురించి నాకు అర్థం అయినట్లే గదా !

దేవతా శక్తులకు కొన్ని వాహనా లున్నాయి. హంస వాహనం వుంది. కుండలినీ శక్తికి తాబేలు వాహనంగావుంది.

తాబేలుయొక్క భౌతిక స్వరూపం గాక, దేవతా స్వరూపం మనం లాక్కొస్తున్నాం గనుక మొత్తం, తాబేలు అధిదైవిక స్వరూపం. నేనెందుకు చెప్పుకొస్తున్నానంటే, ఇది మీరు అర్థం చేసుకుంటే సూర్యునియొక్క అధిదైవిక స్వరూపాన్ని పట్టుకో గలుగుతారు. ఇలా ఒక్కొక్కటీ చెప్పుకొస్తున్నానంటే సూర్యుని యొక్క అధిదైవిక స్వరూపం చెప్పే సత్తా నాకు లేదు. ఒక్కొక్కటీ వ్యక్తిగతంగా చెప్తే, చివరకు వీటన్నిటి సమిష్టియే సూర్యుని యొక్క అధిదైవిక స్వరూపమని అర్థమవుతుంది. ఉదా :- తాబేలుకు రెండు లక్షణాలు వుంటాయి. అవి - 1. నెమ్మదిగా వెళ్ళడం, 2. ఇంద్రియాలను back చేసికోవడం. తాబేలు నెమ్మదిగా నడిచినా గెలుపు సాధిస్తుంది. ఈ కథ తెలుసుగా. మిగిలిన జంతువుల కీ లక్షణాలు లేవు. సూక్ష్మాతి సూక్ష్మమైన ఆ దేవతా స్వరూపాలను ఎలా పట్టుకోగలరు ? ఏ అసనం మీద పట్టుకోగల రంటే "హంసాసనం" మీద. అధి దైవిక స్వరూపం హంసది. నీర, క్షీర వివేకం అంటే నీరు-పాలు కలసిపోతాయి. హంస పాలు-నీరు వేరు చేస్తుంది.

---

అరుణే నేవ బోధేన
పూర్వం సంతమసే హృతే
తత ఆవిర్భావేదాత్మా
స్వయమేవాంశు మానివ ॥ — "శంకరాచార్య"



మనం కూడా పాలు-నీరును వేరుచేయవచ్చు. ఎలా ? మంట మరిగితే సరి; వేడి చేస్తే సరి; తపస్సు చేస్తే సరి. పాలు-నీరు వేరై పోతాయి. ఎలా ?

"తితీక్షాకి కసౌటీసే, జిసే తూ జాన్ లేతాహై". ఆ మంటలే సమస్యలు. ఆ మంటలు చూసి - సమస్యలు చూసి బెదురుపడిపోకండి. ఎప్పుడైతే నీరు ఇగిరిపోతుందో దాన్ని చల్లార్చిన తరువాత ఒకే ఒక పెరుగుచుక్క వేస్తే సరి. పాలన్నీ పెరుగ్గా మారిపోతాయి. 'గురు అనుగ్రహం' అనే పెరుగు చుక్క పడితే సరి. ఆ తపించినటువంటి భూమిలో (అనగా సాధనకు పెద్దపరీక్షకైనా తట్టుకోగల మనస్సు). నీర, క్షీర వివేకం తెచ్చుకోవాలి మనం. ఎలా ? మనమూ తపించాలి. [illegible]నచెంది మనలోని దుర్గుణాలు పోగొట్టుకొని, సుగుణాలను తెచ్చుకో గల్గినటువంటి వాహనాలుగా మన 3 శరీరాలను మార్చుకొని ఉపయోగించుకోవాలి. ఆ వాహనాన్ని ఉపయోగించుకోవడానికి ఫిజిక్సు చదవాలి. మాస్టారు ! ఫిజిక్సు చాలా కష్టం సార్, కాబట్టి హిస్టరీ చదువుకుంటే పని జరిగిపోతుంది అన్నారనుకోండి. ఆధ్యాత్మిక జగత్తులో ఇలాంటి ప్రశ్నలే వేస్తారు. తిరుపతికి వెళ్లాలనుకున్నపుడు మీరు నిజంగా తిరుపతికి వెళ్ళాలా ? అక్కర లేదా ? అని ఎవడూ అడగడు. తిరుపతికి వెళ్లాలిగానీ ఇంట్లోనే కూర్చుంటే సరిపో

తుండా ? అన్న ప్రశ్న వేయరు. కానీ, అధ్యాత్మిక జగత్తులో మనకి ఈ ప్రశ్నలన్నీ వస్తాయి. అధ్యాత్మిక జగత్తులో మనకు సమగ్రమైన అవగాహన లేకపోవడమే దీని కారణము.

పద్మము యొక్క ఆదిదైవిక స్వభావము ఏంటి (1) విచ్చుకోవడము (2) నీరు అంటుకొనక ఉండడము (3) ప్రణాళికాబద్ధమైన జీవితము. అది ఎలాంటి పరిస్థితులలో నైనా నీరు నిలుపుకోదు. భౌతికంగా బీజదశలో వున్నప్పు దాని భవిష్యత్ ప్రణాళిక మైక్రోస్కోపు ద్వారా స్పష్టంగా చూడవచ్చు. అంటే అది నూరు శాతం ప్రణాళికాబద్ధంగా ఎదుగుతుంది. అందువల్ల దేవతల సాధన ఈ 3 లక్షణాలు [illegible] వున్న వ్యక్తులే చేయగల రనేదే ఈ సంకేతం. అందుచే ఏ దేవతా సాధనకైనా పద్మమే వేస్తారు. అన్ని దేవతల[illegible] పద్మం వేస్తారు. ఏ దేవతాశక్తిని మీరు ఆకర్షించుకో దల[illegible] కున్నా మొట్టమొదట ఈ విధమైనటువంటి మానసిక స్థి[illegible] వుండాలి సాధనచేసేటప్పుడు. పద్మం మీద నీరు ఎలా జారి[illegible] తుందో, మనలో ఆలోచనలు అంత తమాషాగా జారిపోతాయి[illegible] పద్మం వున్న దేవతను మనం ఉపాసన చేస్తున్నపుడు [illegible] లక్షణం మనలో వుండాలి. సాధన చేస్తున్నపుడు సమస్యల[illegible] అక్కడికి తీసుకొచ్చేయకండి. సాధనాకాలంలో ఆఫీసులో



[illegible]తారు. ఆఫీసులో వున్నపుడు సాధన చేయలేదని [illegible]స్తారు.

అధిభౌతిక స్వరూపం అన్వేషణకే పరిమితం. మైక్రో[illegible] అతి సూక్ష్మమైనటువంటి పరమాణువుయొక్క కేంద్ర[illegible]ములో 127 రకాల కణాలున్నాయని పట్టుకుంది. అలాగే [illegible]రదృష్టిలో టెలిస్కోపుతో వెళ్ళిపోతే ఎక్కడెక్కడో గెలాక్సీలు [illegible]ల కాంతి సం॥ల దూరంలో వున్నటువంటి, 6 వేల కాంతి [illegible]॥ల దూరంలో వున్నటువంటి నక్షత్రాలను పట్టుకున్నారు. [illegible]డా నక్షత్రాన్ని చూడాలన్నా అది అక్కడ లేదు. మళ్ళీ [illegible] చూడాలంటే ఆరువేల సంవత్సరాలు పడుతుంది. [illegible]క క్షేత్రంలో మనం ఇప్పుడు చూస్తున్నది 6 వేల కాంతి [illegible]వత్సరాల దూరంలో వున్నటువంటి నక్షత్రములే. మీరి [illegible]న్ని మనస్సుతో పట్టుకోగలిగితే భౌతిక క్షేత్రానికి ప్రాధా[illegible] ఏం లేదు. మనస్సే కేంద్ర మన్నింటికి అని గుర్తించు[illegible]లి. ఏదో విధంగా ఆ నక్షత్రం దగ్గరికి ఈ క్షణంలోనే [illegible]రనుకోండి. సంభవమే కాని, అసంభవము. సంభవం [illegible] 'అధ్యాత్మికత'. ఆదిదైవికత కాదు.

ఏదో ఒక విధంగా మీరీక్షణంలో అక్కడ కూడా వున్నా[illegible]కోండి. అపుడు మీరు భూమి మీద 6 వేల సం॥ల క్రిందట [illegible] పరిస్థితిని చూడగలుగుతారు.

మహాభారత యుద్ధం ముగిసిన తరువాత ధృతరాష్ట్రు
మొదలైన వారంతా చాలా ఆవేదన చెందుతుంటే వ్యాసు
గంగానదిలో నుండి ఆ యుద్ధంలో చనిపోయిన ప్రతీవ్య
తిరిగి జీవింపజేశాడు. చనిపోయినవారు, జీవించివున్న వా
దరూ కలసిమెలసి తిరిగారు మూడు రోజులు. వ్యాసుడు
మూడు రోజులూ చాలిది. ప్రకృతికి విరుద్ధమిది అన్నా
బ్రతికివున్న వారు, "ఆ బాధ భరించలేం. మేంకూడా వా
వెళ్ళిపోతాం" అంటే వ్యాసుడు వారికి ఒక వరం ఇస్తానన్నా
చాలామందికి చాలా విషయాలు అర్థం కావు. మనం ఇప్ప
నుండే మనస్సును భూత, భవిష్యత్, వర్తమాన స్థాయి
త్రిప్పటం నేర్చుకోవాలి. ఇదే పూ. గు. ఆత్మబోధ –
బోధగా చెప్పారు.

భౌతికమైనటువంటి స్వరూపాన్ని తెలుసుకోవడా
మనం టెలిస్కోపు, మైక్రోస్కోపు ఉపయోగిస్తున్నా
మైక్రోస్కోపులో మన కంటికి కనిపించనటువంటి అతిసూ
మైన భౌతిక కణాలను, టెలిస్కోపులో చాలాదూరంలో వున్న
కణాలను చూడగలుగుతాం. ఈ మైక్రోస్కోపు, టెలిస్కో
లేకుండా ఏం చేస్తాం? భౌతిక పదార్థాలతో చేయబడిన
కరణములు ఎంతటి సూక్ష్మీకరమైనప్పటికీ అవి పదార్థజగ
సంబంధించినవే.



కానీ, ఆధిదైవిక ఉపకరణాలను తయారు చేసికొని ఉప
గించుకొన్ననాడు వాడి శక్తి కన్గొనడం అసంభవం.
గాక, వాని విశిష్ట శక్తి సామర్థ్యాలతో స్వయంగా సమ
బలిష్టుడు అవుతాడు. అదృష్టవశాత్తు ఈ రహస్యమైన
కాలప్రవాహంలో, తెరచాటుకు పోయింది. ఆధిదైవికఉప
లు 'పిరమిడ్లు' – ఒక ప్రణాళికా బద్ధంగా కట్టిన "దేవాల
లు" – "మహాసమాధులు", మొదలగునవి. దేవతలందరూ
త్మయొక్క విభిన్న అలౌకిక శక్తులు. ఎవరి ఆశ్రయంతో
ఆ పరమ ప్రభువును పొందే విజ్ఞానం వుండేది. కానీ,
ది కల్పనగా భావింపబడుతోంది.

త్వమగ్నిం స్వర్గమధ్యేషి మృత్యో ప్రబ్రూతం
నాయ మహ్యమే"

అని నచికేతుడు కఠోపనిషత్‌లో, యముని ప్రశ్నిస్తాడు.
జగత్తులోనికి ప్రవేశానికి మొదటి ఉపకరణం చెప్పబడు
కూడ. అది "అగ్ని". అందుకే "అగ్నిం దూతం పురోదధే"
"అగ్నిమీళే పురోహితం" అని అంటారు. అగ్ని దేవతల
ముఖం అని చెప్పుకుంటాం. దేవతా శక్తులను, సూక్ష్మ
లను పట్టుకోవాలంటే మనం లోతుకెళ్ళాలి. ఆ లోతు కెళ్ళ
అగ్నియొక్క సూక్ష్మీకృత స్వరూపం. ఆదర్శమైనటువంటి

ఉపయుక్తమైనటువంటి జీవనమే సూక్ష్మీకృత స్వరూపం అ
తత్వము పొందేటటువంటి మార్గము అగ్నిద్వారా లభిస్తుం
అయితే దీనిని పట్టుకోవడానికి ఉపకరణాలు చాలా కావా
అధ్యాత్మిక జగత్తులో ఆధ్యాత్మికతా కావాలి, దైవికతా కావా
ఇతరములూ కావాలి, దానికి కావలసిన ఉపకరణములు
మనని మనం మలచుకోవాలి. (అపరేటస్ కావాలి)

"ప్రతే బ్రబలీమితదు మేనిబోధ స్వర్గ్య షగ్నిం నచికేతః
పూజానన్, అనంతలోకా స్తిభయో ప్రతిష్ఠో
విద్ధిత్వ మేతం నిహితం గుహాయాం" "కఠోపనిషత్"

ఓ నచికేతా! నీకు నేను చక్కగా అగ్నిని గురించి
దేశం చేస్తాను. దాని ఆధారము 'బుద్ధి'-రూపగుహలో నిహిత
వుంది.(Wisdom in the Caves) మనస్సులోలేదు. బుద్ధిలోవుం
'బుద్ధి' ద్వారా వస్తుందన్నాడు. మన మిక్కడ పంచాగ్ని వి
గురించి మాట్లాడుకుంటున్నపుడు పదార్థంలో అతి చిన్న క
"బలిపైశ్య దేవ ప్రక్రియ" ఆకాశతత్వం, జలతత్వంతో కల
నపుడు మనస్సేర్పడుతుంది. ఆకాశం అగ్నితో కలిస్తే బు
ఎలా అంటే? మన శరీరంలో వున్నటువంటి 24 శక్తి కేంద్రా
నుంచి, అన్ని శక్తి కేంద్రాల ప్రవాహ దిశను అటుపై
మళ్ళించగలగాలి, మీరలా వెళ్ళలేరు కాబట్టి, మీకు మేం



గొట్టం ఇస్తాం. అందులో దూరి తిరుగుతూ అలా, అలా వెళ్ళండి
న్నారు ఋషులు, ఆ గొట్టమే వాక్కు. నేను చెప్తే ఆశ్చర్య
తారు. అగేహానందస్వామి జర్మనీలో 'కాలభైరవ' స్తోత్రం
మీద ఒక ప్రయోగం చేశారు. కంప్యూటర్‌లో "క" అనే అక్ష
న్ని టి. వి. స్క్రీన్‌మీద ADJUST చేశాడు. తరువాత "మ"
నే అక్షరం. ఇది విడిగా పడదు. "క" మీదే పడుతుంది. ఇలా
క అక్షరం మీద ఒకటి ఎక్కిస్తే కుక్కబొమ్మ వచ్చింది. అగ్ని
క్'. వాక్ ద్వారా మంత్రంమీద పడితే రూపం వచ్చింది.
లాంటి బొమ్మ శాంతికుంజ్‌లో వుంది. గాయత్రి మంత్ర
చ్చారణ ఎప్పుడైతే చేస్తారో, అది మీకొక స్వరూపాన్ని
స్తుంది. ఏకముఖీ స్వరూపాసైనా ఇవ్వవచ్చు. పంచముఖీ
పాసైనా ఇవ్వవచ్చు. మంత్రోచ్చారణ చేస్తూ మీరు
పాన్ని చూస్తే మీ శరీరంలో ఎక్కడ కెళ్తారు? ఎంత అద్భు
మైన వైజ్ఞానిక ప్రక్రియో చూడండి, మీరు దాన్ని ANALISE
న్కనక్కర లేదు. మీకు తెలియకపోయినా నిపచేస్తుందది.

ఈ ధ్యానం ఎలా చేయాలి? 'ఓం భూర్భువఃస్వః' పిల్ల
డు స్కూలు కెళ్ళాడో లేదో? 'తత్సవితుర్వరేణ్యం' కూర మాడి
యిందేమో? అది ధ్యానం కాదు. ఏ సూక్ష్మశక్తి ఏ రూపంలో
న్నదో? ఆ రూపానికి ఏ పేరు వున్నదో? ఈ రెంటికి మధ్య
న్న సమన్వయమే ఋషుల యొక్క దేవతా మూర్తుల రూప

కల్పన, మంత్రోచ్చారణ. ఓ నచికేతా! నేను నీకు చక్కగా అగ్ని గురించి ఉపదేశం చేస్తాను. ఆ అగ్ని స్వర్గమును ప్రదానం చేయగలదు. అనంత లోకముల యొక్క ప్రాప్తిని కలుగ చేయగలదు. దాని ఆధారం బుద్ధి రూప గుహయందు నిక్షిప్తమై యున్నది. అదియే (అగ్ని) అన్నమును భుజిస్తుంది. మోక్ష ధామమునగుద్యులోకమునందు దైవిక రూపంలో అగ్ని, అగ్నిదేవుడు. ఆయన 'సూక్ష్మశక్తి' 'సర్వవ్యాపకము' అంటే, అగ్ని ఒక వ్యాపక తత్వము. అగ్ని, "తేజస్సు" కదా ఇస్తుంది. యజ్ఞంలో వరుణ దేవతను స్తుతిస్తాం. మంత్రద్రష్ట అంటాడు. "సమస్త నదులూ వరుణునియొక్క ఆదేశము ననుసరించి ప్రవహిస్తున్నాయి. ఆయన తత్వం తెలిసినవాడు ఆచార్యుడౌతాడు. ఋతాచారి అవుతాడు. వరుణ తత్వం యొక్క Universal శరీరం వున్నది. ఫ్లీడర్ట్, బ్లూమ్ ఫీల్డు అనేవారు ఈ సిద్ధాంతాననుసరించి సాఫల్యం పొందారు. ఇది వరుణ విజ్ఞానంలో అతి చిన్న ప్రయోగం. మొత్తం మీద మనం సామూహికంగా చేస్తు

---

త్రివిధంబగుచును నాధ్యా
త్మ్యవిభేదంబులను బాపి, మఱి యధిభూతా
త్మ విరాడ్రూపమ్మగు నిది
వివిధ ప్రాణులకు నాత్మ విధమై ॥

— 'భాగవతము'



న్నటువంటి ప్రయత్నం అంతా కూడా వాతావరణ కాలుష్య నివారణే. ఈ వాతావరణ కాలుష్య నివారణకే యజ్ఞం. అగ్ని దేవతయొక్క సూక్ష్మరూపంలో, అతి సూక్ష్మ స్వరూపం మనం ఎలా పట్టుకోవచ్చంటే, ఆకాశంలో వున్నటువంటి జలబిందువులు లేక బాష్పకణాలుగా. ఈ బాష్పకణాలు ఆకాశంలో ఎలా ఏర్పడ్డాయంటే? మళ్ళీఅది అగ్నివల్లే. సూర్యకిరణవేడితో జలములు ఆవిరిగా మారి మేఘరూపం దాలుస్తుంది. ఇదే వర్షంగా (అదే విశిష్ట అనుకూల పరిస్థితులలో) కురుస్తుంది. PRACTICALS ఎదురుగానే వున్నాయ్. గురుదేవులు చెప్పేదేమంటే ఎండాకాలంలో సాధన చేయండి అని. అలా చేయటం వలన, ఆ అగ్ని వల్ల చమట రూపంలో 'జలతత్వం' బయటకు వస్తుంది. ఎండాకాలం లేకపోతే రామకృష్ణ పరమహంస 5 చోట్ల అగ్నిని పుట్టించుకుని, పంచాగ్ని విద్యగా సాధన చేశాడని చెప్తూవుంటారు. ప్రకృతే మన కిచ్చినటువంటి (ఈ) వాతావరణాన్ని సాధన ఉపయోగించుకోండి. ఈ సాధనలో కూడా జలతత్వమే బయడకు వస్తుంది చమట రూపంలో. ఇలా చమట రూపంలో బయటకు వచ్చిన ఆ వరుణతత్వానికి సరియైన దిశ ఇవ్వగలిగితే-అంతర్-

---

ఏదీ తనంత తానై నీ దరికి రాదు.
శోధించి సాధించాలి అదియే ధీరగుణం—

'ఆత్రేయ'

బాహ్య జగత్తులలో అద్భుతాలు సాధించవచ్చు. ఇక్కడ భౌ
జగత్తులో అద్భుతాలు సాధించడానికి 'ఐనిస్టీన్' ఇచ్చిన సల
జ్ఞప్తికి తెచ్చుకోవాలి. "జీనియస్ ఈజ్ One Percent Inspi
tion 99% Perspiration" ఏదైనా 99% చమట కారిస్తేనే
తం నిస్తుంది. ఇలాంటి విస్తృతమైన వివరణ శాస్త్రంలో ద
కుతుంది. అదే మనం సర్వ దేవతా ఆవాహనలో అన్ని దేవత
నమస్కారం అంటాం. నమస్కారమంటే మనకేం అర్ధమైం
రెండు చేతులు కలిపి 'కొట్టినట్టు' చెయ్యి పైకి ఎత్తడం. శ
అసలు నమస్కారం అంటే మనలో వున్నటువంటి కర్మేం
యాలు, జ్ఞానేంద్రియాలు కూడా లక్ష్య ప్రాప్తికి వినిి
గించటం.

సూక్ష్మాతి సూక్ష్మమైన దేవతా శక్తుల విధానం మీకెవ
అర్ధమౌతుందంటే పవిత్రత, సాత్వికతలతో, నిర్మల వ్య
త్వంతో, సూర్యుని ఉపాసనతో సంపర్కం పెట్టుకొనినప్పు
రాబోయే కాలంలో ఒక విచిత్రమైనటువంటి వ్యాధి వస్తుం
Predict చేశారీ దేవతా విజ్ఞానాన్ని బట్టి. మీరు కాస్త జా
త్తగా ఆలోచిస్తే వారు ఆలోచించే విధానము - మన ఋష
ఆలోచించే విధానానికి ఎంత దగ్గరగా వుందో, మీరూ ఆ విధం
ఆలోచించడం నేర్చుకోవాలి. ఒకప్పుడు అది 'ప్లేగు' వ్యాధి
పేరు చెప్పాడతను. 'కాన్సర్' అంటే ఏమిటి? ఏదో ఒక కారణం



నమైనటువంటి కణములు శరీరంలో వృద్ధి చెందడం మొద
తాయి. సవ్యమైన అవగాహన వస్తే కేన్సర్ కణములు తగ్గి
పడం మొదలెడతాయి చాలా ఫాస్ట్‌గా. 'కేన్సర్'నే 'లుకే
మియా' అంటారు. దీన్ని మనమిక్కడ "పనికిరానటువంటి చెత్త
లోచనలు చాలా ఎక్కువగా ఆలోచిస్తాం. అది సవరణ చేసికో
గలిగితే కాన్సర్ రాదు" అంటాడు బ్లూం ఫీల్డు.— వాతావరణంలో
మనం మంచి భావాలను నింపితే ఆ వ్యాధిని తగ్గించవచ్చు.
ఎవరైనా, ఏదైనా వ్యాధిలో లేదా బాధలో వుంటే మౌనం
పాటించే వ్యక్తి తన వాక్కు ద్వారా ఆ బాధ పోగొట్టవచ్చు. అలా
వుండాలి మన మాటలు.

---

మధుమన్మే నిక్రమణం - మధు మన్మే పరాయణం
వాచా వదామి మధువత్
భూయాసం మధుసదృశాత్

## సూర్యరశ్మి యొక్క గుహ విజ్ఞానం అలౌకికం, అద్భుతం :-

సూర్య విజ్ఞానం గురించిన రహస్యమే "రాజవిద్య-రాజ
గుహ్యమనే పేరుతో భగవద్గీత 9వ అధ్యాయంలో చెప్పబడింది.
ఎన్ని విజ్ఞానాలు మనం నేర్చుకున్నా, అది పుస్తకాల పరిధి
దాటి, ఈ ప్రపంచ మనేటువంటి అతి పెద్ద ప్రయోగశాలలో శరీ

రముయొక్క ఉపకరణముతో అందులో వున్నటువంటి రహస్యాలను అర్థం చేసుకోవడమే "ఋషివిద్య" ఋషిత్వం అంటే ఏమిటి? సామాన్యంగా మనం రకరకాలైన తప్పులు చేస్తూవుంటాం. అలవాటైన తప్పే ఒప్పుగా భాసిస్తుంది. అది ఒప్పుకోవటమే చాలా కష్టం అవుతోంది. ఎవరైనా మీరు తప్పు చేస్తున్నారని చెప్తే 1st Reaction ఆ తప్పు సర్దుకుందామనిరాదు మనకి. నేను రైట్ అని జస్టిఫై చేయడానికి ప్రయత్నిస్తాం. మానవ ప్రకృతి యొక్క సహజ స్వభావం ఇది. 'ఋషివిద్య'లో కెళ్ళాలంటే, దీన్ని మార్చుకోవాలి ముందుగా. ఒక గురువు ఇది తప్పు, ఇది రైట్ అని చెప్పడానికే ప్రయత్నించినా, సాధారణంగా మనం వినం. ఆ గురువు వెళ్ళిపోయక (శరీరం వదిలేశాక) గుడి కడతాం, ఆయనకు గుడి ఎందుకు కడతామంటే ఒకవేళ ఆయన మరల బయటకు వస్తాడేమో? నని తలుపుకి తాళం కూడా వేస్తాం. దీనికి గుడి అని మంచి పేరు పెట్టారే కానీ JAIL అది. మీరూ చూడండి దీన్ని. గుడిలో వున్నటువంటి దేవతామూర్తులయొక్క ఖర్మ. ప్రొద్దుట ఎప్పుడో పూజారిగారికి మూడ్ వచ్చినపుడు వస్తాడు. వచ్చాక? (మనమైతే హాయిగా షాంపూ, సబ్బుపెట్టి రుద్దుకుని స్నానం చేస్తాం,) దేవుని నెత్తిన పెరుగు పోసేస్తాడు పూజారి, తరువాత రెండు లోటాల నీరు. ఆ తరువాత తేనె. అదికూడా శుభ్రంగా కడుగుతాడో? లేదో పాపం. అదలా వుండిపోయి



నులు చేరిపోతాయి, అప్పుడు తలుపులువేసి ఏ మార్నింగ్ షోకో వెళ్ళివచ్చాక అష్టోత్తర శత నామావళికి ఎన్ని టిక్కెట్లు వచ్చాయో లెక్కపెట్టుకుని, టకటకా పూజ జరిపేస్తాడు. ప్రతి రోజూ ఇది చూస్తేనే బాధ వేస్తుంది. భారతీయుల సంస్కృతిలో దేవాలయాల యొక్క గొప్పతనమెంత?? దేవాలయాన్ని అడుక్కడానికి కావల్సినటువంటి వాతావరణంతో నింపాం. అంతే తప్ప, దేవత్వాన్ని సంపాదించడానికి కాదు. ఏదో ఒక శక్తిమంతుడైన వాడుంటే భౌతిక జగత్తులో మనస్సులో వాడి మీద ఎలాంటి ఉద్దేశ్యం వున్నా "కాకా" పట్టడమే. భగవంతుని మీద ఆప్యాయత కానీ, భక్తిశ్రద్ధలుకానీ వుండవు. నే చెప్పిన ఈ విషయంలో ఏ కాస్త తప్పు ఏమైనా ఉంటే గబుక్కున మనకే మాట నచ్చదు. అదే మానసిక స్థితిలో వుండి, మనం సూర్యవిజ్ఞానాన్ని చూచినా, సూర్యుణ్ణి 'అడుక్కుంటామే' తప్ప, సూర్యుణ్ణి 'ఉపయోగించం'. ఆతేడాను గుర్తుంచుకోకపోతే అదే తప్పు చేయడానికి స్కోప్ ఎక్కువ. దేవాలయాల్లో దేవత్వాన్ని మనం ఎప్పుడూ చూడం. దేవుడస్సలు కనిపించనే కనిపించడుగా! సూర్యవిజ్ఞానం నేర్చుకునేటప్పుడు సూర్యునియొక్క శక్తిధారలుగానీ, సూర్యునియొక్క శక్తినిగానీ మూడు రకములుగా మనం అర్థం చేసికోవాలి. అవి ఆధిబౌతిక, ఆధిదైవిక, ఆధ్యాత్మిక.

ఈ సృష్టిలో ఎక్కడెక్కడ ఏ విధమైనటువంటి దైవత్వ లక్షణాలు కన్పించినా అదంతా సూర్యునియొక్క ప్రభావమే. పాల్ బ్రంటన్ అనే జిజ్ఞాసువు "A search in India" (రహస్య మయ భారతదేశమనే) పుస్తకం వ్రాశాడు. ఇతను కాశీలో ఒక యోగిని కలిశాడు. ఈ యోగియొక్క శిష్యుడు "పండిత్ గోపీ నాథ్ కవిరాజ్" ఈయన 'పూర్ణయోగమని', ఒక క్రొత్తరకమైన యోగమును లోకానికి అందించిన వ్యక్తి. అతను సూర్యవిజ్ఞా నంలో చాలా నిష్ణాతుడైనవాడు. 'గోపీనాథ్ కవిరాజ్' 'ఆనంద మయి మాత' శిష్యుడు కూడాను. మా తాతగారు ఆయన దగ్గ రకు నన్ను తీసికెళ్లారు, నాకిప్పటికి కళ్ళు మూసుకుంటే ఆయన కనిపిస్తారు. పెద్ద తలగల్గి, పొడుగ్గా ఉండే వారాయన మెట్లెక్కి మేం ఆయన దర్శనానికి పైకి వెళ్ళినప్పుడు ముందుగా అతని పెద్దతల(HEAD) కన్పించింది. ఆయన చుట్టూ, పుస్తకాలు ఒకరిద్దరు వ్యక్తులు మాత్రం అక్కడ వున్నారు. ఆ పుస్తకాల మధ్య పెద్దతలను చూడగానే నాకు కొంచెం భయంకూడా వేసింది. భారతదేశ పరంపరలో సూర్యరశ్మి విజ్ఞాన తాంత్రిక పద్ధతులలో అతనిని మించిన వారెవరూ లేరు. అంతలా నిష్ణాతు లైన వ్యక్తి 1972-73లో 'ఆనందమయి' మాతవద్ద తన శరీ రాన్ని త్యాగం చేశారు. ఆ మూడు రోజులూ నేను ఆయన ప్రక్కనే వున్నాను. అదంతా ఎందుకు చెప్తున్నానంటే ఇందులో



ఉన్నటువంటి కొన్ని సంఘటనలు నేను కళ్లారా చూశాను. మనం చెప్పుకున్నటువంటి 'శక్తి' 'ద్రవ్యము'అనేది మీరు అర్థం చేసుకుంటే 'సంపూర్ణ సృష్టి రహస్యం' మీకు ఈ క్షణంలో అర్థమౌతుంది. సూర్యవిజ్ఞానం ద్వారా ఏదైనా సృష్టించవచ్చు. మనలో వున్నటువంటి సూర్య-చంద్రులను (ప్రజ్ఞ-శక్తి) రెండింటిని గనుక మీరు Correct గా ఉపయోగించుకోగలిగితే ద్రవ్యము చేతిలో ఏర్పాటు చేసికొనవచ్చును. సత్యసాయి బాబా చేసేటువంటి విధానమిదే. ఎవరు చేసినా విజ్ఞానమదే. ఆ విధానం గురుదేవులు, మాటలద్వారా ప్రమాదం లేకుండా ఎంతవరకు అందించగలరో అంతవరకు అందించేశారు. జాగ్రత్తగా అర్థం చేసికోండి. యోగి విశుద్ధానంద జిజ్ఞాసతో తన ఎదురుగా కూర్చున్న భావి ఆధ్యాత్మిక ఉత్తరాధికారి వైపు చూస్తూ ఇలా అన్నారు.

"ప్రకృతియొక్క ఆపూరణవలన ఒకజాతి వస్తువు మరొక జాతి వస్తువుగా సూర్యరశ్మితో పరిణతి చేయువచ్చు. పతంజలి యొక్క జాత్యంతర పరిణామః "ప్రకృత్యా పూరాత్" అనే సూత్రాన్ని సత్యంగా చేయువచ్చు. విభూతి పాదంలో పతంజలి యోగసూత్రాలో ఒక విషయం చెప్పబడింది. ద్రవ్యము, "శక్తి-ప్రజ్ఞ" కలయిక వలన ఏర్పడుతుంది. ఇటు శక్తిని గానీ, అటు ప్రజ్ఞను గాని మారిస్తే పదార్థం రూపాంతరం

చెందుతుంది. ద్రవ్యం, శక్తి మార్చటం నేర్చుకున్న మనం పదార్థం విషయంలో కొద్దాం. కొంచెం కొంచెం వేడిచేస్తే ఘనపదార్థం, ద్రవపదార్థంగా మారుతుంది. ఇంకొస్త వేడి చేస్తే వాయువుగా మారిపోతుంది. ద్రవ్యంయొక్క స్వరూపం మారుతోంది. ద్రవ్యం జాతి మారటం లేదుగాని, స్వరూపం మారుతోంది. నీరునీరుగా వుంటుంది. ద్రవస్థితిలోని నీరు వాయుస్థితిలోని నీరుగా మారుతుంది. అవిరిగా మారుతుంది. దీని తరువాత ప్రక్రియను కూడా అర్థం చేసుకోగలిగితే, అంటే ప్రజ్ఞను కూడా పెంచగలిగితే పదార్థం పూర్తిగా మారిపోతుంది. ఈ సిద్ధాంతం మూలంగానే మనవారు 'రసవాదాన్ని' చెప్పారు. మామూలు లోహాన్ని, ద్రవ్యాన్ని బంగారంగా మార్చివేయటం. ఎలా మారుతుంది? ప్రజ్ఞ మారటం వల్ల నేను నేనుగానే వుంటూ ద్రవ్యాన్ని మార్చటం జరుగదు. ఇక్కడ ప్రజ్ఞ మారాలి. నేను రామకృష్ణని- నీవు సీతారాముడివి. అనే ఈ ప్రజ్ఞ మారాలి. సాధకుడుగా కూడా మన ప్రజ్ఞ మార్చుకోవటంలేదు. ద్రవ్యం ఎలా మారుతుంది? సాధనతో పాటు ప్రజ్ఞను మార్చుకోగలగాలి అందుకే గురుదేవులు ప్రజ్ఞా పుత్రులు అంటారు. గాయత్రి మంత్రంతో ఆ ప్రజ మారుతుంది. ఇదీ ఆ Sentence అర్థం.



ప్రకృతి యొక్క ఆపూరణ వలన ఒకజాతి వస్తువు మరొకజాతి వస్తువుగా మారుతుంది. ఇదంతా సూర్యరశ్మివలననే జరుగుతుంది, సూర్యరశ్మి వలననే ద్రవ్యాన్ని మార్చగలరు. ఈ విషయంలో నీ కనుమానంవుంటే ఇదిగో ఈ గులాబి పువ్వును వేరొకజాతి పుష్పంగా సూర్యవిజ్ఞానంతో మార్చవచ్చునని ఒక గులాబీ పువ్వును చేతిలోకి తీసుకున్నారాయన. పాల్ బ్రంటన్ చూసిన యోగి, కాశీ నివాసి. విశుద్ధానంద ఈ జాత్యంతర పరిణామం అంటే గులాబీలో ఏ ప్రజ్ఞ వుందో ఆ ప్రజ్ఞను, ఇంకొక ప్రజ్ఞగా మార్చగలిగితే అది వేరొక పువ్వుగా మారిపోతుంది. ఏ పువ్వుగా మార్చాలి అని అడిగారాయన. సరే ఆ శిష్యుడు జపాకుసుమంగా మార్చండి స్వామి అన్నాడు, విశుద్ధానందగా ప్రఖ్యాతి చెందిన ఆ యోగి పుంగవుడు ఎడమ చేతిలోకి ఆ గులాబీ పువ్వును తీసుకుని, (ఎడమచేయి అంటే శక్తి-చంద్రుడు) మనం చదువుతున్న విషయం, ఆ యోగి చేస్తున్న కర్మకాండ గమనించండి. కర్మకాండలో నిష్ణాతులైతే తప్ప ఇది అర్థంకాదు, పిచ్చి కుదిరితేగానీ....అన్నట్లు. అలా వచ్చిన గొడవ ఇది. భావం తెలిస్తేగానీ కర్మకాండలో ఇంట్రెస్ట్ రాదు. Interest వుండి, కర్మకాండ కరెక్ట్‌గా చేస్తేగానీ భావం రాదు. ఈ క్యాంప్‌లో భావము, కర్మకాండ చాలా అద్భుతంగా కుదిరింది. ఆ యోగి ఎడమచేతిలోకి పువ్వును తీసుకుని అంటే శక్తిని మార్చడానికి

ప్రయత్నిస్తున్నాడన్నమాట. తన కుడిచేతిలోకి స్ఫటిక యంత్రం తీసుకొన్నారు. స్ఫటిక యంత్రం అంటే మాగ్నిఫైయింగ్ గ్లాస్. బజారులో 8 రూ॥లు లేక 10 రూ॥లకు దొరికే భూతద్దం. ఈ స్ఫటిక యంత్రం ద్వారా సూర్యరశ్మిని గులాబిపువ్వుపైకి ప్రసరింపచేశారాయన. కొంతసేపటిదాకా కాంతికిరణం మాత్రమే కనిపించింది. ఆ తరువాత జపాకుసుమం దర్శనమిచ్చింది. విశుద్ధానందులు సూర్యశక్తి నియమము, ఆత్మబలములతో ప్రకృతి నియమములనే పరివర్తనచేసి, కనిపించే వస్తువుయొక్క మూల ప్రకృతినే మార్చివేశారు. ఆయన తన శిష్యుడైన గోపీనాథ్ కవిరాజ్ కిది తేటతెల్లం చేసి చెప్పారు. ఈ సర్వజగత్తూ, ప్రకృతియొక్క ఈ క్రీడపై ఆధారపడివున్నది. ఈ విద్యను యోగులు తెలియగలరు. పతంజలి మహర్షి చెప్పిన భువనంజ్ఞానం సూర్యే సంయమాత్. (యోగదర్శన విభూతి పాదంలో 26) సాక్షాత్తు స్వయంగా జీవనంలో, సూర్యునిలో సంచయవంచేసి, భువనంయొక్క సంపూర్ణ జ్ఞానమును పొందవచ్చు. ధారణ, ధ్యాన, సమాధులు మూడు గెలవడాన్నే సంయమనం" అంటాం.

ఇక్కడ ఒక పదార్థానికి ఒక పేరు పెడతాం మనం. సంఘటన అంటే కలపటం. విఘటన అంటే వేరు చేయటం. ఈ సంఘటన విఘటన అనేది ఎలా వేరు చేస్తామంటే - సూర్యకిరణాలు





రంగులుగా క్రిందికి దిగి వస్తాయి. ఆ దిగుతున్న వర్ణాలను ఏ నిష్పత్తిలో కలిపితే ఆ పదార్థం తయారవుతుందో అనేది, మనం పట్టుకోగలిగితే, ఆ నిష్పత్తిలో ఎప్పుడెప్పుడు రంగుల్ని కలిపినా ఆ పదార్థం తయారవుతుంది. ఈ సూత్రాన్ని మనసులో తిప్పుకుంటూ వుండాలి. ఈ క్యాంప్‌లో యజ్ఞం చేస్తున్నపుడు ఎరుపు-పసుపు-నీలం రంగులను దింపుకోమని చాలా సార్లు చెప్పాను. కబుర్లు చెప్పకుండా "దింపుకోవాలి" అంటే దింపుకోవాలంతే. దీనికి కావలసినది "సంకల్పబలం" ఎవరైనా ఒక వ్యక్తి అలా వెడుతుంటే, పేరుపెట్టి పిలవగానే అనేక మందిలో వున్న అతనే మీ వద్దకొస్తాడు. అదేవిధంగా మీరు ఏ రంగుని పిలిస్తే ఆ రంగు అదే దగ్గర కొస్తుంది.

సౌరవిజ్ఞానము లేక సావిత్రీవిద్య వైదిక సాధనా పద్ధతికి ఆధార స్తంభమువంటిదిగా మన్నింపబడింది. శ్రీ అరవిందులు చెప్పినట్లు ఆర్యుల ఇష్టదేవత ఒక్కరే. స్వయం ప్రకాశిత, ఏకదేవ (తదేకం-తత్సత్యం)సూర్యుడు, సవిత, సృజేత, స్రష్ట, సూర్యుడు మాత్రమే సత్యముసకు అధిపతి. ఆలోక (ప్రకాశ) ప్రదాత: రచయిత. పుష్టిదాయకుడగు పూషుడు. ఆయనను ధ్యానించే సాధకునందు స్వయంప్రకాశితజ్ఞానం) ఇన్‌స్పిరేషన్ (అంతఃప్రేరణ), ఇంట్యూయిషన్ (అంతర్జ్ఞానము) ల్యూమినస్ డిసర్న్‌మెంటుతో వివేక దృష్టిని ప్రసాదిస్తుంది. మనస్సుయొక్క

త్రివిధ లోకస్థ సృష్టిని ప్రకాశ ప్రేరణతో అనుప్రాణితం చేస్తుంది. భౌతిక చేతన గల్గిన "భూలోక" క్రియాశీల, ప్రాణమయ చేతన కల్గిన భువర్లోకము, తథా ప్రకాశమాన మనస్సు (విశుద్ధ మానసిక-చేతనతో కల్గినది) తోడి "స్వః" లోకము ఈ సవితచే ప్రేరితమవుతాయి."

భూః-భువః-స్వః-ఇవే మనం ఇప్పటి వరకు చెప్పుకున్న ద్రవ్యము - శక్తి-ప్రజ్ఞ] నిరంతరం మీ మనస్సుని ఇక్కడే తిప్పుకోవాలి. ఇక్కడ 1 కిలో బంగారము, 1 కిలో వెండి-1 కిలో ఇనుము వుందనుకోండి. వీనియొక్క శక్తి వేరు వేరు. ఇనుముకి మనం కాపలా కాయనక్కరలేదు. వెండికి కొంచెం దూరంగా వుండి చూస్తే చాలు. ఇక బంగారం ఉందే. దాన్ని మనం పట్టుకుని కూర్చోవాలి, లేకుంటే దాన్ని పట్టుకుపోతారు. దాని శక్తి ఏమిటి? ఈ శక్తి ఏ ప్రజ్ఞ వలన వచ్చిందనే విజ్ఞానం మనకింకా రావటం లేదు. ప్రజ్ఞ అనే పదాన్ని మనం వాడేస్తున్నాం గానీ, ప్రజ్ఞ అంటే ధారణ-ధ్యాన-సమాధి స్థితులు ఏకమైపోయిన మానసిక స్థితి. ఈ మూడు ఎప్పుడైతే ఏకమౌతాయో ఆ పదార్థం ఆవిర్భవిస్తుందా క్షణంలోనే. దానికోసం మీరు ఎక్కడికో

---

ఆదిత్యో హవై బాహ్యః
ప్రాణ ఉదయ త్యేష। హ్యేనం చాక్షుపం
ప్రాణమను గృహ్ణానః-

'ప్రశ్నోపనిషత్'



పరుగెట్టనక్కరలేదు. ఇదే "అశ్వమేధ యజ్ఞం - "అశ్వమేధ వనరులు" అనే పుస్తకంలో మీకు అందించబడిన వివరణ. కురుక్షేత్రయుద్ధం అయిపోయింది. యుధిష్టిరునకు చక్రవర్తిత్వం వచ్చింది. కానీ డబ్బులేదు. చిన్నపిల్లలు మాత్రమే మిగిలారు. అప్పుడు వ్యాసుడు యుధిష్టురుని వద్దకు వచ్చి నీవు అశ్వమేధ యజ్ఞం చేస్తే వాతావరణంఅంతా చాలా బాగుంటుందని చెప్తాడు. మాతాజీని కూడ చాలామంది ఇలాగే అడిగారట. మీరు అశ్వమేధాలు అంటున్నారు. మరి అంత డబ్బు ఎక్కడనుంచి వస్తుందని? హిమాలయాలనుండి వస్తుందని మాతాజీ జవాబు చెప్పారు. హిమాలయాలనుండి అశ్వమేధానికి కావలసిన ధనం వస్తుందని వ్యాసుడు యుధిష్టిరునికి చెప్తాడు. ఇంకా ఇలా చెప్పాడు. పూర్వకాలం సమవర్తకుడు అనే రాజు అశ్వమేధం చేయడానికి సంకల్పించాడు. దేవగురువుయైన బృహస్పతి యజ్ఞం చేయించడానికి సిద్ధపడ్డాడు. దానికి ఇంద్రుడు అడ్డు తగిలి "నీవు దేవతలకు గురువువి - మానవులకు నీవు యజ్ఞం చేయించడానికి నేను ఒప్పుకోను అన్నాడు. ఇది తెలిసిన సమవర్తకుడు "ఇప్పుడెలా? యజ్ఞానికి అంతా సిద్ధమైంది. దానికి కావలసిన పద్ధతి, వనరులు చెప్తారని కదా మిమ్ము గురువుగా నియమించానని' బృహస్పతిని ప్రశ్నిస్తాడు. ఇలాంటి ప్రమాదంనుండి రక్షించడానికి నారదుడు రెడీగా వుంటాడుగా. ఆ సమ

యంలో నారదుడు వచ్చాడక్కడికి. "బృహస్పతికి ఒక తమ్ముడున్నాడు. ఆయన దిగంబరిగా హిమాలయాల్లో వుంటాడు, ఆయన నీ యజ్ఞానికి కావలసినవి సమకూరుస్తాడని చెప్తాడు, మనకున్నట్టుగా ఆలోచన సరళి గలవారికి హిమాలయాలలో వుండే దిగంబరి అనే మాట చాలా IMP. ఈయన ఒక శివస్తోత్రం ఇచ్చాడు. పూర్వకాలం సమవర్తకుడు హిమాలయాలలో శివ స్తోత్రంతో లభింప జేసికున్నటి సువర్ణము ఇప్పటికీ అక్కడ వుంది. నీవా ధనాన్ని కావలసినంత తెచ్చుకొమ్మని వ్యాసుడు చెప్పాడు. యుధిష్టిరుడా శివ స్తోత్రం చేసి ఏనుగులు, ఒంటెలు, గుఱ్ఱాలు, సేవకులు మొదలగు వానిచే మోయగలిగినంత బంగారం మోయించుకొని వచ్చాడట. ఆ యజ్ఞంలో భూమిపై పరిచే రాయినుండి యజ్ఞశాలకు వాడబడిన ప్రతి వస్తువు బంగారంతో చేయబడినప్పటికీ, ఆ సువర్ణమింకా మిగిలే ఉంది. అది ఏం చేయాలో తెలియటంలేదు. అంటే, అది అక్కడే వుందనీ మళ్ళ ఎవరైనా అశ్వమేధ యజ్ఞం చేస్తే అది పనికొస్తుందని వ్యాసుడు చెప్పాడు. కాబట్టి ప్రజ్ఞ అనేది మీరు పట్టుకోగలిగితే ద్రవ్యం మారిపోతుంది. నేను స్వయంగా చూసిన అనుభవాలతో దీన్ని సర్టిఫై చేయగలను. చేశాను అనటం లేదు నేను. ప్రజ్ఞ అంటే ఏమిటో? ఆ ప్రజ్ఞ ద్వారా పదార్థాన్ని ఎలా మార్చవచ్చో కళ్లారా చూశాను. ప్రజ్ఞయొక్క చమత్కారమే ఇదంతా. ఇటు శక్తి



అక్కరలేదు. అటు ద్రవ్యము అక్కరలేదు. ప్రజ్ఞయే. పాతంజలి చెప్పినట్లు ధారణ, ధ్యాన-సమాధి. ఈ మూడు స్థితులు ఏ క్షణంలో కలుస్తాయో ఆ క్షణంలో ప్రజ్ఞావతరణ జరుగుతుంది.

## గాయత్రి మంత్రం అక్షయ శక్తి స్తోత్రంతో కలుపుతుంది.

గాయత్రి మంత్రం 5 అంగాలుగా విభజించి నేర్చుకుంటున్నాం. గాయత్రి నిత్యజీవితంలో అనుక్షణం సంబంధించినటువంటి మంత్రం. అంటే ఇరవై నాల్గు గంటలూ గాయత్రి మంత్రం చేయమని అర్థం కాదు. గాయత్రి మంత్రంలో సన్నిహితమైనటువంటి ఏ మనో వైజ్ఞానిక రహస్యాలున్నాయో ఆ రహస్యాలను ఆచరించమని అర్థం. మన శరీరం 5 రకాలుగా వుంది. మన శరీరము అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ, అనందమయ కోశములని, 5 రకములుగా వుంది. గాయత్రిమంత్ర ఉపాసన సవితాశక్తితో చేస్తాం. కనుకసవిత కూడా అన్నమయ, ప్రాణమయ, మనోమయ, విజ్ఞానమయ ఆనందమయ భాగాలు సవితాశక్తికి వుంటే, ఆ శక్తిద్వారాసంచాలితమౌతున్నటువంటి సకలచరాచరజగత్తుదానిలో భాగమైనటువంటి మనము ఒకేలాంటి కరెస్పాండెన్స్ కలిగి వుంటాం, సామీప్యత కలిగి వుంటాం. మనలో ప్రాణమయ కోశం వుంది గనుక. విరాట్

ప్రాణ పురుషుని సవితా దేవత అన్నారు. "యద్గాయత్రే" అది గాయత్రి మహిమ. పంచభూతములతో తయారైన శరీరం, మృతిచెందేది. మర్త్యగాయత్రి మనుష్యుడొక చిన్న గాయత్రి సూర్యుడొక చిన్న గాయత్రి. చిన్న గాయత్రికి, పెద్ద గాయత్రితో సంబంధం కలిగితే, యిదికూడా సూర్యునివలె శక్తి సంపన్నతలను అనుభవిస్తుంది. ఇప్పుడా సూర్యునియొక్క కిరణాలలోనుండి వస్తున్నటువంటి ఆ విరాట్ స్వరూపములో మనకి 7 రంగులు వస్తాయి. ఆ రంగులలో ముఖ్యమైనటువంటి 3 రంగులను మనం ధారణ చేస్తుంటాం. మనం ఈ సాధనా శిబిరంలో చేస్తున్నటువంటి 24 శక్తి కేంద్రాలు సాధన ప్రకృతిలో వున్నటువంటి 24 తత్వాలకి సమానంగా పని చేస్తుంటాయి. ప్రకృతిలో వున్నటువంటి 24 తత్వాలేమంటే ఐదు కర్మేంద్రియాలు, ఐదు జ్ఞానేంద్రియాలు. ఐదు తన్మాత్రలు, ఐదు ప్రాణములు, మనో, బుద్ధి, చిత్త, అహంకారాలు అనునవి. ఇవన్నీ సూర్యునిలో కలసిపోతే ఏకీకరణ చెందుతాయి. సూర్యునిలో వున్నటువంటి ఇరువది నాలుగు శక్తులకు, మన శరీరంలో వున్న ఇరువది నాలుగు శక్తులకు ఎక్కడెక్కడ సంబంధం వుందో, అక్కడక్కడ సంబంధం కలుపుకోడానికి ప్రయత్నం చేశాం. సూర్యునిలో ప్రతి 11 సం॥లకి విశేషమైనటువంటి మార్పులు కలుగుతూ వుంటాయి. మనం ఒక చెట్టుని అడ్డంగా (రౌండ్‌షేప్) కోస్తే,





దానిలో వృత్తాలు కనిపిస్తాయి. ఆ వృత్తాలు ఒక్కొక్కటీ ఒక్కొక్క సంవత్సరానికి సంకేతమని, అందులో ఎన్ని వృత్తాలు కనిపిస్తే, ఆ చెట్టుయొక్క వయస్సు నిర్ణయించవచ్చని బోటనిష్టులు చెప్తారు. దీనికి సూర్యునికీ వున్న సంబంధమేమంటే సూర్యునిలో ప్రతి 11 సం॥లకు కొన్ని స్పాట్సు (కళంకాలు) మచ్చలు ఏర్పడుతూ వుంటాయి. అవి మచ్చలుగా మనకు ఎందుకు కనిపిస్తాయంటే, Sudden గా ఒక్కొక్కసారి సూర్యుని క్షేత్రములో కొన్ని విశిష్టమైనటువంటి శక్తిధారలు లావా లాగా ఎగజిమ్మబడుతూ వుంటాయి. ఈ రోజు (మే 16న 1994) 11 గం.లకు అలాంటి పరిస్థితి ఏర్పడబోతోంది. ఆ పరిస్థితిని Push on చేయుటానికే ఈ రోజు మనం చేసిన గాయత్రి మంత్ర సాధన కూడా [24 శక్తి కేంద్రాల సాధన] [అక్షర-న్యాససాధన]

NOTE :- వివరణతో కూడిన చిత్రం చివరి పేజీలో.

ఎప్పుడైతే ఆ 24 శక్తి కేంద్రాలూ జాగృతమౌతాయో ఆ సోలార్ స్పాట్స్ మననేం చేయవు, మనకింకా ఎక్కువ శక్తి నివ్వడానికి ప్రయత్నం చేస్తాయి. అందుచే సూర్యునియొక్క దృశ్యాదృశ్య క్రియా క్షేత్రము ఈ పృథ్వి మాత్రమే కాదు. మనం అహంకారంతో ఈ పృథ్వి మనకోసమే ఏర్పడినట్లు, ఈ సూర్యుడు మనకోసమే ఏర్పడినట్లు, అసలీ సృష్టంతా మన

కోసమే ఏర్పడినట్లు ఆలోచిస్తాం. మన ప్రవర్తన అలా వుంటుంది. ఇంత పెద్ద సృష్టియొక్క గొప్పతనాన్ని మనం ఆలోచించగలిగితే, విరాట్ స్వరూపుడైన సూర్యుని యొక్క ప్రాణ శక్తి ఎంత ఎక్కువో అర్ధమౌతుంది. ఇప్పుడొక ఇండియా పటం (MAP) గనుక తెచ్చిచూస్తే అందులో అమలాపురం ఒక్క చుక్క, ఆ చుక్కలో గీతాశ్రమం ఎక్కడో, అందులో మనం ఇంకెక్కడో? కానీ, మనం ఏమనుకుంటున్నాం? మనం చేసే చిన్న చిన్న పనులవల్ల ప్రకృతిని మార్చేయగలమని, దాన్ని [ప్రకృతిని] నాశనం చేస్తున్నాం. కానీ ప్రకృతిని మార్చవేయవచ్చు అని ఇంతసేపు చెప్పి సడన్‌గా ప్లేట్ మార్చారు మాస్టారు. 16వ తేదీ ఎఫెక్టా అంటారేమో? ఇది 16వ తేది ఎఫెక్టు కాదు. నే చెప్పదలచుకున్నదేమంటే ఈ భౌతిక శరీరంతో ప్రపంచాన్ని మార్చలేరు గానీ మన ఆలోచనా పరిధి ఎంతదూరం వెళ్ళగలదు? ఎంత దూరానికి పంపించగలిగితే అంతదూరం ఆలోచనలు పంపవచ్చు. దాన్ని ఎక్కడెక్కడికి పంపించాలో దానికి తగినటువంటి Take of Points వుండాలి. సైంటిస్టులు ఇండియాలో రాకెట్ ప్రయోగం చేయాలి అని రిసర్చ్ చేసినపుడు, ఒక్క శ్రీహరి కోట మాత్రమే అనురూపంగా కనిపించింది. రాకెట్స్‌వున్నాయే అవి ప్రయోగించేవానిని లాంచింగ్ పాడ్స్ అంటాం. మిగిలిన ప్రాంతాలలోఎక్కడా కూడా రాకెట్సు ప్రయోగించ



దానికి తగిన వసతిలేదు. తగిన వసతిలేదు కాబట్టి,మనం తయారు చేసిన రాకెట్సుని రష్యా తీసుకెళ్ళి అక్కడి లాంచింగ్ పాడ్స్ నుంచి ప్రయోగించవలసి వచ్చింది. అలాగే సూర్యుడితో తాదాత్మ్యం పెట్టుకోడానికి మన మనస్సుకూడా కొన్ని కేంద్రాల నుండి టేక్ ఆఫ్ చేయగలదు. ఎక్కడ పడితే అక్కడ Take of జరుగదు, కుదరదు.

ఋషులు చాలా ప్రయోగాలు చేసి, పరిశోధనలు పూర్తి చేసి ఆ 24 శక్తి కేంద్రాలు పట్టుకున్నారు. ఆ కేంద్రాలనుండి టేక్ ఆఫ్ చేస్తే సూర్యునిలో వున్నటువంటి కొన్ని విశిష్టమైన శక్తిధారలను మనం పట్టుకోవచ్చు. గాయత్రి రామాయణంలో ఆ 24 శక్తికేంద్రాల గురించి వివరంగా చెప్పబడింది. రాబోయే యుగం ప్రజ్ఞాయుగమని గురుదేవులు చెప్పారు. ప్రజ్ఞ ఎలా వస్తుందో ఈ అక్షరన్యాస సాధనలో చెప్పబడింది. ఆ సాధన మీరంతా చేయండి. మన శరీరంలో అక్షరాల రూపంలో స్థాపన చేసికున్న గాయత్రి స్వరూపం ఇలా ప్రకటితమౌతుంది. ఇక్కడున్నప్పుడు సత్‌జ్ఞానము - సత్కర్మలుగా రూపొందుతుంది అన్న ఈ భావన రావాలి.

ఓం భూర్భువః స్వః - తత్స వితుర్వ రేణ్యం-జ్ఞానం భర్గో దేవస్య ధీమహి - దేవతల ద్వారా లభించినది. ధియో యోనః

ప్రచోదయాత్-సత్కర్మలుగా మారింది. ఎప్పుడైతే ఈ రెండు కలుస్తాయో ప్రజ్ఞావతరణ EASY. [సులభమౌతుంది] ఇక్కడ భావం కంటే మనస్సు ఎక్కువ. ఈ ఫారం చుట్టూ మనస్సు తిరిగేలా చూడండి. లక్ష్యం అది. అక్షరన్యాసాలో విభిన్న శక్తి కేంద్రాలమీద ధ్యానం నిలిపాం. ఇప్పుడు రూపం చుట్టూ దృష్టిని పోనివ్వండి.

ఒకసారి గురుధ్యానం - గాయత్రి ధ్యానం చేసి సాధన చేయండి. మనం ప్రజ్ఞకొరకు ప్రయత్నం చేస్తున్నాం. మనస్సు మంత్రం చేసేటప్పుడు ఎటో వెడుతుంది. అది ధారణ. ఆ తరువాత మంత్రం,రూపం కలుస్తాయి,అది ధ్యానం. ఆ ధ్యానంలో మీరున్నప్పుడు, ఎప్పుడో సమాధి లభిస్తుంది. ఈ సమాధిలో ప్రజ్ఞావతరణ జరుగుతుంది. ఆ లక్ష్యాన్ని గుర్తుపెట్టుకోవాలి. ఇదీ నా కోరిక.

24 అక్షరాల గాయత్రి మంత్రంతో మన శరీరంలో 24 శక్తి కేంద్రాల అక్షర న్యాసగా చేయించబడింది. ఇప్పుడు ఈ శక్తి కేంద్రాలూ, శబ్దంతో ఉచ్చారణ చేశాం. సూర్యుని యొక్క ప్రాణశక్తితో మీరు లింక్ పెట్టుకోవాలంటే పై Experment చేయండి. దీనిని మంత్రోచ్చారణ, అక్షరోచ్చారణ అందాం. ప్రతి అక్షరము విడివిడిగా పలికి (3 సార్లు) మౌనంగా అయిపోండి. అప్పుడు మీకు కొన్ని వర్ణాలు కనిపిస్తాయి. ఏ



వర్ణం కనిపిస్తుందో జాగ్రత్తగా పరిశీలన చేయండి. భోజనం చేయకముందు, ఖాళీ సమయాలలో, మీకు ఎప్పుడు వీలుంటే అప్పుడు మూడు సార్లీ సాధన చేయండి, ఆ సాధన తరువాత సూర్యునియొక్క ప్రాణశక్తితో మనకు సంబంధం ఎలా ఏర్పడుతుందో డిస్కస్ చేద్దాం.

---

వెయ్యిమైళ్ళ ప్రయాణం ఒక్క అడుగుతోనే మొదలవుతుంది.

"లాలో-ట్జు"

## రిద్ధి, సిద్ధుల ద్వారము-నాభిచక్రము సూర్యచక్రం :-

ఇందులో మయూరాసనం ప్రముఖ పాత్ర వహిస్తుంది. మయూరాసనం కొంచెం అర్థం చేసుకుంటే మయూరాసనం యొక్క అధి భౌతిక స్థాయినుంచి, అధిదైవిక స్థాయికి వెడతాం. అధిభౌతిక ఆసనం వేయక పోయినా, అధిదైవిక ఆసనం మీకు చేసి చూపిస్తాను. ఆ భౌతిక శరీరం వెనుక నున్నటువంటి దివ్యమైన ఆలోచనల పరంపరలు ఎలా వుంటాయో అర్థం చేసుకోండి. యోగ శాస్త్రంలో నాభిచక్రం - సూర్యచక్రంగా చెప్పబడింది. దీనికి వైజ్ఞానికులచే పరమాణువునందు న్యూక్లియస్‌కు, సౌరమండలంలో సూర్యునికి యిచ్చినంతటి మహత్తు యివ్వ

బడింది. మన శరీరానికీ నాభిచక్రం ఎంతో Impartent అనిగుర్తిం
చాలి. గాయత్రి మంత్రాక్షరం 'హి' తో నాభిచక్రాన్ని గుర్తిస్తు
న్నాం. ఇంగ్లీషులో మనం దీన్ని HE గా చెప్పుకుంటాం. ఇం
గ్లీషుభాష HE తో నాభిచక్రాన్ని గుర్తించిందేమోః ఆ సౌండ్ భాష.
గొప్ప అదే నేమో అనిపిస్తుంది. ఒక పరమాణువులోదాని కేంద్ర
కమైన న్యూక్లియస్ చాలా ముఖ్యమైన భాగమైనట్లుగా, మన
శరీరంలో నాభిచక్రం అంత ప్రామినెన్స్ కలది. సౌరమండ
లాన్ని తీసుకుంటే దాని కేంద్రకము సూర్యుడు. అంత ప్రామి
నెన్స్ నాభికుంది. మన శరీరంలో సూర్యుడు నాభివద్ద వున్నా
డని శాస్త్రజ్ఞులు చెప్తున్నారు. శరీర శాస్త్రజ్ఞులకు దీని గురించి
యింకా బాగా తెలియదు. ఆత్మవిజ్ఞానులకు దీనికి ఆకర్షణ శక్తి
లేక అయస్కాంత శక్తి చాలా ఎక్కువగా వుందని తెలుసు.
ఆధ్యాత్మిక విద్యా మర్మము తెలిసిన వాని ననుసరించి అన్నిటి
కన్నా ముందు మానవీయ ప్రాణము నాభికేంద్రమునుండి
స్పందితమై, హృదయము కొట్టుకోవటం ప్రారంభిస్తుంది. ఎప్పు
డైతే శరీర శాస్త్రజ్ఞులు నాభిస్పందనవల్ల హృదయం స్పంది
స్తోందని గుర్తించగల్గుతారో అప్పుడు మొత్తం మెడికల్ యాం
గిల్ మారిపోతుంది, దీన్ని జాగ్రత్తగా మనసులో గుర్తుంచు
కుని, దాన్ని పట్టుకోవడానికి ప్రయత్నించాలి, ఆసనాలు, సూర్య
నమస్కారాలలో ఈ కేంద్రాన్ని మనం ఎలా ఉపయోగించు



కుంటున్నామో గుర్తించండి. (నాభిని) శవాసనం వేసినపుడు
నాభియొక్క స్పందన హృదయం వేపు వెడుతుందంటారు
యోగులు. రక్తప్రసరణ వలన హృదయం స్పందన జరుగ
దని, నాభిస్పందన వలననే హృదయం కొట్టుకుంటుంది గుర్తిం
చారు. దాని వలననే మిగిలిన కార్యక్రమాలు జరుగుతున్నాయి.
యోగశాస్త్రంలో కూడా చిత్తమునకు నాభి స్థానమన్నారు. హృద
యములోను, ఊపిరితిత్తులలోనూ, రక్తమును శుద్ధిచేసి, శరీర
మంతటా సంచారము చేయుటలో సహాయ పడుతుంది. సాధనా
విజ్ఞానము మొత్తమూ నాభికేంద్రమువద్ద కేంద్రితమై వుంది.
కానీ, ఇది ప్రాణముయొక్క స్వాభావిక చర్య మాత్రమే. ఇంత
అద్భుతమైనటువంటి చక్రమైనప్పటికీ ఇది నేచురల్ Instingt.
దీనిలో అసహజమైనదేమీ లేదు. ఎప్పుడైతే ఈ సూర్యచక్రాన్ని
అంతః చేతనతో జోడింప చేస్తామో, అప్పుడది అధిక చైతన్యవం
తము, అతిశక్తివంతమై, విశేష శక్తి సంపన్నుని చేస్తుంది.
మయూర, హంస, బక, పద్మాసనాలలో మీ సంకల్పశక్తి నాభి
కేంద్రంలో ఎలా పనిచేస్తుందో గమనించండి. హృదయం పని
చేయడానికి కారణం "నాభి". నాభి పని చేయడానికి కారణం
సంకల్పం. మనస్సుయొక్క సంకల్పము నాభిమీద పని
చేయించగలిగితే. ఎలాంటి పరిస్థితులొస్తాయో ఆలోచించమం
టున్నా,- శక్తి సామాన్య రూపంలో ప్రవహిస్తున్న గాలిలో

ఎక్కువ వుండదు. అదే బెలూన్‌లో బంధింపబడితే, దానిని ఎంతో ఎక్కువ ఎత్తుకు తీసుకుపోగల శక్తిశాలి అవుతుంది. మన శరీరానికి, బెలూన్‌కివున్న సామ్యాన్ని (పోలికని) అర్థం చేసుకోండి. అప్పుడు ప్రాణాయామంలో వున్న రహస్యం తెలుస్తుంది. గాలి మామూలుగా ప్రవహించినపుడు ఏమీ అవదు. ఎప్పుడైతే బెలూన్‌లో నింపబడుతుందో అది పైకి లేస్తుంది. మామూలుగా ప్రవహించే గాలిలో శక్తిలేదుగానీ, ఒక సీమిత క్షేత్రంలో బంధింపబడిన గాలికి సహజంగానే పైకి లేచే శక్తి ఏర్పడుతుంది. అదే విధముగా మనస్సును శుభసంకల్పయుక్త చేతనత్వముతో నింపి, ప్రాణముతో జోడిస్తే అప్పుడు మనస్సుయొక్క రూపం ఆధ్యాత్మిక శక్తిగా మారిపోతుంది. ఇక్కడ మనం యజ్ఞం చేసేటప్పుడు, చేయవలసినటువంటి ఒక హింట్ వుంది. వాక్కు ద్వారా చేసే కర్మకాండకు అర్థాన్ని కలుపుకుని భావాన్ని జోడించామనుకోండి. "స్వస్తి ప్రజాభ్యాం పరిపాలయంతాం అని ఉచ్ఛారణ చేశాం. (ప్రజలందరూ మంగళకరముగా నుండుగాక). "న్యాయేణ మార్గేణ మహీం మహీశాః" (న్యాయ మార్గంలో రాజులు పరిపాలన చేయుగాక) ఇలా అర్థం తెలుసుకొని ఉచ్ఛారణ చేశాం. ఇలాకాక దీనికి "ఆర్తి" కలిపారనుకోండి. ఇలాంటి పరిస్థితులే కావాలనే ఆర్తి. ఆర్తి కలపడమంటే భావం కలపటం. అలాగే జరగాలి అనుకోవటం.



ఇక్కడ నాభి చక్రంలో చేయవలసినదీ, మొత్తం మన అధ్యాత్మిత సాధనలో చేయాల్సిందేమంటే "ఓం భూర్భువఃస్వః తత్స వితుర్వరేణ్యం భర్గో దేవస్యధీమహి, ధియోయోనః ప్రచోదయాత్" అంటూ వాక్కు ఉచ్ఛారణ చేశాం. ఏం అర్థం చేసున్నాం? ఇది సూర్యునితో సంబంధించినది. ఆ సవితాశక్తి ప్రపంచంలోని అజ్ఞానాన్ని ఎలా పోగొడుతున్నాడో, నాలోని అజ్ఞానాన్ని కూడా పోగొట్టి మమ్ములను సన్మార్గము వైపు ప్రేరేపించుగాక. అంటే మంత్రాన్ని అర్థంతో కలిపాం. ఇప్పుడర్థం కాదు భావం. మమ్ములను సన్మారము వైపు ప్రేరేపించుగాక. కాదు-ప్రేరేపిస్తున్న భావాన్ని కలిగించుకొని, అలాంటి సంఘటనలు మన జీవితంలో జరగాలి. మాటకు భావానికి తేడా మంత్రోచ్ఛారణలో తీసుకు రాగలగాలి. గాయత్రి మంత్ర ఉచ్ఛారణ చేస్తూ, ఆ సవితా శక్తి అంధకారాన్ని పోగొట్టి మమ్ములను సన్మార్గము వైపు ప్రేరేపించు గాక" అర్థాన్ని కలిపాం. అర్థం కూడా కాకుండా సన్మార్గము వైపు నడిపించి పరిస్థితులు జరిగిపోతాయి అనే భావం కూడా కలిపామనుకోండి-ఇక్కడ సంకల్పం కలపాలి. వాక్కు కాదు-ఉచ్ఛారణ కాదు ఈ తేడా అర్థం చేసికోవాలి. భావాన్ని జోడించి, ఆ పదార్థాన్ని వేయగలిగితే పరిస్థితులు ఇంత తొందరగా మారుతాయి. భావాన్ని కలుపగలి

గితే మన సాధన అయిపోయింది. ఇక అన్ని పుస్తకాలు మనకి అర్థము అవుతాయి. సార్థకమైనే వాక్కు భావనతో కలసి త్రిపథా గాయత్రి అవుతుంది. ప్రాణముతో జోడింపబడిన మనస్సు యొక్క రూపము ఆధ్యాత్మిక శక్తిగా మారిపోతుంది.

వైజ్ఞానికుల దృష్టిలో నాభి ప్రాణముయొక్క ఉద్గమ స్థానము. గర్భాశయములో భ్రూణముయొక్క పోషణ తల్లి శరీరమునుండి జరుగుతుంది. నీటి బుడగవలె తన జీవనాన్ని ఆరంభించే భ్రూణము వేగముగా పెరగడం ప్రారంభమవుతుంది. పాలన, పోషణకు కావలసిన ఆహారము, ఇతరములు తల్లినుండే లభిస్తాయి. అది శిశువు నాభిద్వారా అందుతుంది. పక్వమైన ఆహారం తల్లియొక్క రక్తం ద్వారా శిశువుకు నిరంతరం లభిస్తుంది. పక్వమైన ఆహారము తల్లియొక్క రక్తంద్వారా శిశువుకు నిరంతరం లభించేది. ఈ బొడ్డుత్రాడు ద్వారానే తొమ్మిది మాసాలలో నాభిమార్గము తన విధిని పూర్తిచేస్తుంది. పుట్టగానే శిశువు ఏడుస్తు కాళ్ళు చేతులు కొట్టుకోడంతో రక్తప్రసరణ ఆరంభమౌతుంది, హృదయమునుండి రక్తము ఊపిరితిత్తులలోనికి పోయి పని ప్రారంభిస్తుంది. వాతావరణం నుండి ప్రాణవాయువుని రక్తంలోనికి పీల్చుకొని, స్వావలంబన యొక్క ప్రథమ చరణాన్ని నవజాత శిశువు ప్రారంభిస్తుంది.



ఏ విధంగా గర్భస్థ శిశువు తల్లియొక్క నాభితో జోడింపబడి వుంటాడో, అలాగే బాహ్య జగత్తులో వున్నటువంటి మనం పృథ్వియొక్క నాభితో జోడింపబడి వుంటాం. తల్లియొక్క సహయోగం సమాప్తం కావడంతోనే నాభికేంద్రముయొక్క అవశ్యకతకూడా సమాప్తం అవుతుంది. స్థూల దృష్టితో చికిత్సకుల అభిప్రాయం ప్రకారం ఇక నాభికేంద్రం పని చేయనక్కర లేదు అనుకుంటారు. ఈ కేంద్రం యొక్క ప్రయోజనము, ఒక సామాన్య గ్రంధితో సమానము. ఒక నిష్క్రియ సూత్రంతో లిగమెంట్‌తో నాభి, లివరుతో సంబంధము కలిగి వుంటుంది. శరీరములో లివరు కుడివైపు స్ప్లీనుకి 'ధీ' అనే అక్షరాలు ఉపయోగిస్తున్నాం. ధీ-మ-హి సంబంధాన్ని ఇక్కడ చెప్తున్నారు. ఎప్పుడైనా లివరు మీద ఒత్తిడి కలిగినప్పుడు రక్తప్రవాహం పెరుగుతుంది. అప్పుడే “నిష్క్రియ” సూత్రం జీవం పోసుకుంటుంది. మనం వేస్తున్న ఆసనాలలో (హంస-మయూర-బక) లివరుపై ప్రెషర్ కలిగి Activate అయి, ఈ నిష్క్రియమైన సూత్రం జీవం పోసుకుంటుంది. కంటికి ఇది ఒక పువ్వు ఆకారంలో కనిపిస్తుంది, నాభివద్ద ఒక పువ్వు వికసిస్తున్నట్లుగను, అది కనపడితే నాభికమలం వికసించిందని అందాం. ఈ మొత్తం కథంతా నాభి ఒక సక్రియ కేంద్రమనీ, తాను వుపయోగించినంత కాలమూ, గర్భస్థ భ్రూణముయొక్క పాలన పోషణకు సహాయ

పడుతుంది. ఆ తరువాత నాభి నిష్క్రియముగా వుండదు. సూక్ష్మ శరీరముయొక్క కేంద్రము ఆజ్ఞా కేంద్రములో వున్నట్లే. స్థూల శరీరము యొక్క న్యూక్లియస్ నాభికేంద్రము లేక సూర్య చక్రము. ఈ కేంద్రము సక్రియముగావుంటే ఆరోగ్యము సరిగా ఉన్నట్లే. దీని క్షమత వలననే దాపున గల శరీరావయములు ప్రాణవంతంగా తయారవుతాయి. నాభి కేంద్రము యొక్క క్రిస్టల్ ఆదాన ప్రదానముల ఉభయ క్షమతలు విద్యమానమై వుంటాయి.

వాతావరణములో వ్యాపించియున్న ధ్వని తరంగములను ట్రాన్సిష్టరులో క్రిస్టల్ పట్టుకుని శ్రవ్య ధ్వని రూపమున సమర్పిస్తుంది. నాభి కేంద్రము బ్రాహ్మీ చేతనకు, న్యూక్లియస్ అనంతమైన అంతరిక్షములో గల అవసరమైన శక్తులను ఆకర్షించుకుంటుంది. బ్రహ్మ చేతనంటే క్రియేటివిటీ, సృజనాత్మకమైనటువంటిది. ఇంకొకరు చెప్తే చెయ్యటం అన్నది బ్రాహ్మీ చేతనతో LINK లేకపోవటం.

తనంతట తను ఆలోచించగల్గడం అనేది మనిషియొక్క గొప్పతనం. అదీ, బ్రాహ్మీ చేతనత్వం. మనిషికీ జంతువుకి గల తేడా ఇదే. నాభీ కేంద్రము బ్రాహ్మీ చేతనకు న్యూక్లియస్. అందుకే విష్ణువు యొక్క నాభి కేంద్రమునుండి బ్రహ్మ-సృష్టి



కర్త- "సృజనాత్మక శక్తి" వుద్భవించింది అంటాం. అలాగే మనయొక్క సృజనాత్మక శక్తి కూడా ఈ నాభి కేంద్రములోనే వుంది గనుక ఏదైనా ఒక బరువుగల వస్తువు ఎత్తేటప్పుడు గానీ, ఎక్కువ పని చేయవల్సినపుడు నడుం బిగించి వెడతాం. నడుం బిగించి వెడతా మనడంలో ఉద్దేశ్యమేమిటి? ధీ-మ-హి ఈ మూడింటి మీద ఒత్తిడి తీసుకురావటమే. అనంతమైన అంతరిక్షములో గల అవసరమైన శక్తులను ఆకర్షించుకోవటం వాటిని ధరించి శరీరముయొక్క సమస్త అంగములయందును ప్రవహింపచేయుటము యోగ విజ్ఞానము ననుసరించి నాభికేంద్రము యొక్క పని. శరీర శాస్త్రజ్ఞులు దీని వుపయోగం ఇంతగా వుంటుందని ఎరుగరుకానీ, యోగ విజ్ఞానుల దృష్టిలో దీని వుపయోగము విశ్వమంతటా వున్నది. దీని (నాభి కేంద్రము) యొక్క అయస్కాంత శక్తిని సాధనా ప్రణాళికలతో జాగృతము చేస్తే, తన ప్రఖర ఆకర్షక క్షమతతో ఎంతో గొప్ప అనుదానాన్ని ప్రసాదించ గలదు. అది స్థూల పదార్థముల కంటె వెయ్యిరెట్లు ఎక్కు

ఈ దశాశ్వ మేధాలు మీకు వీలైనప్పుడల్లా నాభివద్ద నుంచి, నాడులు పదిద్వారాల వైపు వెడుతున్నట్లు భావన చేయండి. ఊహకాదు నే చెప్పింది వెళ్లిపోతున్నాయంటే వెళ్ళిపోవడంకాదు, దాన్ని ఊహా చిత్రంలో చూడండి. ఇలా ఎందుకు చేయమ

న్నానో చెప్తాను. చికిత్సాశాస్త్రం దృష్టిలో నాభియొక్క సమీపానగల అంతఃస్రావగ్రంధులు మహత్తరమైనవి. ఈ స్వచలిత స్నాయు (మన ప్రయత్నము లేకుండా) మండలానికి అవి కేంద్రములు. మన ప్రయత్నము లేకుండా జరిగే కొన్ని అద్భుతమైన పనులేంటి? అన్నం అరగడం, ఆ అరిగిన అన్నం రక్తం రూపంలోకి మారిన తరువాత మన శరీరంలో ఏడు రకములైన మాంస కృత్తులున్నాయి. ఒకచోట ఏర్పడినటువంటి మాంస కృత్తులు ఇంకొక చోట ఏర్పడితే శరీరం అందంగా వుండదు. ఈ ఏడు రకములైన మాంస కృత్తులకి కావలసిన ట్రిగరింగ్ మెకానిజం నాభి దగ్గరే START అవుతుంది. శాస్త్రజ్ఞులీ మధ్య పట్టుకున్నారు. అవి తొమ్మిది రకాలుగా వుంటాయని చెప్తున్నారు. వానినే అంతఃస్రావ గ్రంధులు అంటారు. శరీర గతి విధులను రక్తప్రసారాన్ని, జీర్ణప్రక్రియకు అవసరమైన ఎంజైములను స్రవింపచేసే, నియమన సంచాలనములు చేస్తాయి. లంబరు, శ్లాకర్, కాక్సీలియర్, గాంగ్లియన్ వీనికి సమీపానగల సూత్రముల రూపంలో కనిపించే ప్లెక్సెస్ అమాశయ పాచన మండలము, ప్లీహము, మూత్రపిండములు మొదలైన మహత్వపూర్ణ అంగములయొక్క సంచాలన నిర్వర్తిస్తాయి. ఈ చుట్టుప్రక్కల ఏమేమి వున్నాయో గమనిస్తే మనకి దాని ప్రాముఖ్యత అర్ధమౌతుంది. దీనికి దగ్గరగా ఒకవైపు లివరుంది. ఈ



లివరు మన శరీరంలో నిజంగా గొప్పది. అమరమైనది. దానికి చావులేదు. దీన్ని మీరు సగానికి కోసిపారేసినా అది Automaticగ్గా Grow అయిపోతుంది. ఎంత CUT చేశారో అంతవరకు. దీని ప్రక్కనే Spleen వుంది. Spleen వెనకాతలే రెండు కిడ్నీస్. వీని దగ్గరే చిన్నప్రేవులు, పెద్దప్రేవులు వున్నాయి. మొత్తం అంతాకూడా అక్కడే, ఆ నాభివద్దనే కేంద్రీకృతమై వున్నాయి.

వీటన్నిటియొక్క ఫలశృతి రూపంలో దర్శన మిచ్చే, రక్తమాంస శల్య పిండమైన ఈ శరీరము అన్నమయకోశ అధీనములో వున్నది కానీ, స్వయముగా కోశము కాదు. కనుపింపనప్పటికీ, అన్నమయ కోశంలో ఇటువంటి తెలియని రహస్యాలున్నాయ్. వీని గురించిన జ్ఞానము సూర్యచక్ర జాగరణ వల్లే తెలుస్తుంది. మనం ఆసనాలు భౌతిక శరీర ఆరోగ్యం కొరకని అనుకోవద్దు. అన్నమయ కోసంయొక్క శుద్ధీకరణ కోసం. ఈ భౌతిక శరీర నిర్మాణానికి కావలసినటువంటి శక్తి అన్నమయ కోశంకాదు. దీనినే Thesoophyical Society భాషలో వైటల్ బాడీ అంటాం. వైటల్ బాడీ ప్రాణమయ శరీరానికి మధ్య వున్న ఒక LINK. ఆసనాలు Physical Excercises కావు. నిజానికి అవి వైటల్ బాడీ మీద ప్రభావం చూపేటటువంటివే. మనుష్యుని శరీరములో మూడు ముఖ్యమైన నాడులద్వారా

ప్రాణం ప్రవహిస్తూ వుంటుంది. అవి ఇడ-పింగళసు-షుమ్నా "ఇడ" పారా సింపథిటిక్ సిస్టం అంటే శామక మండలంయొక్క ప్రతినిధిత్వం చేస్తూ వుంటుంది. ఇది మనుష్యుని శాంత, అంతర్ముఖీ మనోగత పక్షమైయున్నది. పింగళ సింపతిటిక్ సిష్టం అంటే ఉత్తేజక మండలంయొక్క ప్రతినిధిత్వం వహిస్తుంది. ఇది జీవముయొక్క సక్రియ, బహిర్ముఖ మరియు శరీరగత పక్షము. ఈ రెండింటి పరస్పర సంతులన, సామంజస్యముతోనే అన్ని గతి విధులూ, క్రమబద్ధ రూపంలో నడుస్తూ వుంటాయి. పాచన క్రియ కొరకు అవసరమైన ఊర్జా ఈ రెండు నాడులనుండియే లభిస్తుంది. శ్వాసతో గనుక మీరు బయటకు రావడం అనేది జోడించగల్గితే 'పాచకక్రియ' బాగా జరుగుతుంది. నాభి వెనుక నున్న సూర్యచక్రము విభిన్న అంగములకు కేంద్రము. సమస్త శరీరము యొక్క స్ఫూర్తి ఈ కేంద్రముయొక్క సశక్తతపై ఆధారపడి వుంది. సూర్యచక్రము కేవల ప్రాణప్రవాహముల కూడలి మాత్రమే కాదు, అచేతన మనస్సుయొక్క సంస్కారములు, చేతన యొక్క సంప్రేషణ కేంద్రము కూడా. కానీ సాధారణముగా ఈ మహత్వ పూర్ణ కేంద్రము దురదృష్టవశాత్తు లుప్తంగా పడి వుంటున్నది. అందువల్ల దీని శక్తియొక్క జ్ఞానము సాధారణ జనులకు కలుగుట లేదు. నాభికేంద్రం మనకు భౌతికంగా కనిపిస్తోంది కానీ



ఇక్కడ ఇంకొక రెండు చెప్పబడుతున్నాయి. ఒకటి అచేతన. (సబ్ కాన్షస్) మనస్సుయొక్క సంస్కారము. దీనినే చిత్తం అంటాం. ఇప్పుడే ఈ మైక్‌ని గులాబిగా మార్చేయవచ్చు. అసంభవమేమి కాదు. అయితే ఇక్కడ మీరు మనస్సు - బుద్ధి వుపయోగించరాదు. ఆ అలవాటున్న వారు దీనిని చేయలేరు. మీరు మనస్సుని ఎలా ఉపయోగిస్తున్నారో అలాగ చిత్తాన్ని ఉపయోగించగలిగితే అంతా మారిపోతుంది. ఈనాడు మనం బుద్ధినే ఉపయోగించడం లేదు. గాయత్రి బుద్ధికి ప్రేరణనిచ్చే మంత్రం. అందేంటి మాస్టారు! మమ్మల్ని అంత మాట అనేశారనుకోకండి. నన్ను నేను అనుకుంటున్నాను. ఎందుకంటే, స్వేక్ మార్డన్ పుస్తకాలు అన్ని రైల్వే Book Shops లోనూ దొరుకుతాయి. అవి కనిపిస్తే 500 రూ॥ల ఖరీదైనా సరే ఇచ్చికొనండి. అందులో 5 లక్షల విలువ నిచ్చే వస్తువులు దొరుకుతాయి. ఇవి చదివితే మనస్సు అద్భుతంగా మారిపోతుంది. అదే నేను 8వ తరగతిలో వుండగా చదివాను. ఆ Book చదివినప్పటినుండి నాకు ప్రతిరోజూ మాస్టారు చెప్పిన పాఠం ఏ రోజు కారోజు చదివేసి, పరీక్షకు బాగా Prepare అవ్వాలని కోరిక వుండేది. కానీ, ఏ రోజూ అది జరుగలేదు. ఆ తరువాత పిల్లలకి కూడా చెపుతూ వచ్చాను, జరగటంలేదది. అంటే బుద్ధిలో ఇది చేయాలని అందరికీ తెలుసు. ఏది చేయాలో, ఏది చేయకూడదో దానికి తెలు

స్తూనే వుంటుంది. కానీ మనం చేయవలసినది చేయటంలేదు. అంటే మనమింకా బుద్ధి Control లోకే రాలేదు. చిత్తంలో కెళ్ళాలి. బుద్ధి వెనుక వుండది. "మనసస్తు పరాబుద్ధే యోబుద్ధేః పరతస్తుసః" భగవద్గీత మూడవ అధ్యాయంలో ఈ Actions (కర్మలు) అన్నింటికి మూలకేంద్రం ఈ నాభికేంద్రమేనని అంటాడు. పాతంజలి యోగం అంటే చిత్తవృత్తి నిరోధకః అంటాడు. మన భారతీయ సంప్రదాయంలో పర్యాయ వాచక పదాలు వాడే పిచ్చి అలవాటై పోయింది. పై మాట Transilate చేస్తున్నపుడు చిత్తము అంటే మనస్సు అని చెప్తాం. ఆలోచనలు నిగ్రహంగా ఉండాలని. ఆలోచనలు కాదు. సంస్కారములు మార్చివేసే యోగం, ఆలోచనల దేముంది? ఒక మంచి వక్త వస్తే మీ ఆలోచనలు మారిపోతాయి. అంటే వారు యోగి అనా? జూలియస్ సీజర్ డ్రామాలో బ్రూటస్ వచ్చి సీజర్ని అతడెందుకు చంపవలసి వచ్చిందో చెప్తాడు. సీజర్ని అతని స్నేహితులందరూ కలసి చంపేశారు. సీజర్ అంటే ప్రజలందరికి చాలా అభిమానం. ప్రజలందరు ఈ చర్యకు ఎక్కడ Revolt చేస్తారో నని బ్రూటస్, ఏ పార్లమెంటువద్ద సీజర్ హత్యగావింపబడ్డాడో, అక్కడ ఆ శవాన్ని వుంచుకుని.... ఈ కారణాల వల్ల నేనే చంపాను అంటాడు. ప్రజలంతా హే బ్రూటస్ అంటూ



బ్రూటస్ అంత గొప్పవాడు లేడంటారు. జూలియస్ సీజర్కి మార్క్ ఆంటోని అనే ఇంకొక స్నేహితుడున్నాడు. అతను సీజర్ శవాన్ని పట్టుకుని దిగుతుంటే ప్రజలతనిని రాళ్ళతో కొట్టబోతారు. వెంటనే ఆంటోని "Brutas is an Honourable Man అంటూ చెప్పటం మొదలు పెట్టగానే జనం వెనక్కు తగ్గుతారు. అలా ఎందుకన్నాడంటే బ్రూటస్ అప్పుడే Speech ఇచ్చి వెళ్ళాడు. తను ఏం మాట్లాడినా జనం తన్నేటట్టు వున్నారు. ఆ తరువాత మెల్లిగా శవంపై నున్న అచ్ఛాదన తీసి, వారికి ఆ శవంపైనున్న ఒకొక్క కత్తిపోటు చూపి ఇది వీడుపొడిచాడు, అది వాడు పొడిచాడు. అయినా జూలియస్ సీజర్ ఏం చేశాడో గుర్తుతెచ్చుకోండి, బ్రూటస్ చాలా ఆనరబుల్ పర్సనే, 27 కత్తిపోట్లను చూడండి. ఈ పొడిచిన వారంతా సీజర్వల్ల పైకొచ్చిన వారే అయినా, వాడినే పొడిచేశారు అని చెప్పి బ్రూటస్ ఈజ్ యాన్ ఆనరబుల్ మ్యాన్ అంటాడు. అంతే జనం బ్రూటస్పై ఎదురు తిరుగుతారు. వాడు పారిపోతాడు. ఇదంతా ఎందుకు చెప్తున్నానంటే మనస్సుని మార్చడానికి ఋషులు, యోగులు అక్కరలేదు; బాగా మాట్లాడే వాడెవడైనా మనస్సు మార్చవచ్చు. కానీ ఎంతసేపు? ఇంకొక వాగ్ధాటి గలవాడు రానంత వరకు. ఇది యోగముకాదు. చిత్తవృత్తి మారిపోవాలి. అపుడు మనస్సు - బుద్ధి పనిచేయవు. ఈ రెంటికీ అతీతమైన స్థితిలో

మనం పనిచేయగలగాలి. అదే నాభికేంద్ర జాగరణ. ఈ సంస్కారములను పోషించేవాడు సూర్యుడు. ఒక చిత్తంలో ఏ సంస్కారములున్నయో వాటినే పోషిస్తాడు. కానీ, ఆ సంస్కారములు మార్చటానికి కావలసిన శక్తి మనకెక్కడి నుండి వస్తుంది? నాభి కేంద్రం వద్దే ఈ శక్తి లభిస్తుంది. చిత్తవృత్తులు మార్చే శక్తి కూడా ఇక్కడే లభిస్తుంది.

మనం ప్రతిరోజూ సాధన చేస్తున్నప్పుడు ఆకాశతత్వము, ఆకాశతత్వమునుండి వాయుతత్వము, వాయువునుండి అగ్నితత్వము, అగ్నినుండి జలతత్వము, జలం నుండి పృథ్వీతత్వం ఇలా ప్రతీ చక్రము కూడా ఏదో ఒక తత్వముతో ముడివడి వుంటుంది. వానిని క్రియాన్వితం చేయటం కోసం ఒక ప్రత్యేకమైన రంగుని ధ్యానించాలి. సూర్యచక్రం అగ్నితత్వప్రధానం. దీనిని జాగృతం చేయటానికి పసుపు పచ్చరంగు కమలమును ధ్యానించాలి. వాస్తవానికి పసుపు, ఆకుపచ్చ, వంగపండు రంగు, తెలుపు సూర్యజ్యోతియొక్క సప్త కిరణాలతో సంబంధం కలిగి వున్నాయి. ఆ నాభీ కేంద్రముమీద మనస్సు పెట్టి, అక్కడనుండి కమలం లాంటిది బయటికి వస్తుందని వూహ చేయగలిగితే(ఒక నిమిషం చేయండి.) ఇక్కడ మీరు చేసేదేంలేదు. చిత్తవృత్తిలో మనం చేసేదేం లేదు. అదే చేస్తుంది. (నాభికేంద్రము) "వాక్కు, అర్థము, భావము ఈ మూడు కలిస్తే



గాయత్రి మంత్రం అవుతుంది. గాయత్రి మంత్ర శక్తిని సంయమనానికి ఉపయోగించు కుంటున్నాం. ధారణ, ధ్యాన సమాధులే సంయమనము. ఈ మూడు ఒకేసారి కలిగిన స్థితి ప్రజ్ఞ. గవాస్కర్ Bating కి మిగిలిన వారి Bating కి తేడా అదే. అతను Bating చేసేటప్పుడు ధారణ వుండదు. ధ్యానం, సమాధి మాత్రమే వుంటుంది. అంతే 6కి (Sixers కి) Ball వెళ్ళిపోతుంది. అలాగే మీరు Sixer కొడితే బాగుంటుంది. మనం జాగ్రత్తగా రిసెర్చి చేస్తూ వెడితే స్థూల దృష్టికి గోచరించే విషయం, "సూర్యుడు" సంపూర్ణ సృష్టికి కేంద్ర బిందువు. సంపూర్ణ సృష్టి అనే పదాన్ని "సౌరకుటుంబానికి" వాడుతున్నానని గుర్తుంచుకోవాలి. సౌరకుటుంబం సంపూర్ణ విశ్వంలోని ఒక భాగం. ఈ భాగానికి అధినేత లేక యజమాని సూర్యుడు. సీక్రెట్ డాక్ట్రిన్‌లో "About whom nought can be said" ఎవరి గురించి ఏమీ చెప్పలేమో అని చెప్పి, ఆ విశ్వ సంచాలకుని గురించి చెప్తూ వుంటారు. అదే మన వేదాంత పరిభాషలో "యం నేతి నేతి వచనేన, నిగమా అఓచుః" లేదు, లేదు అని కాదు, ఎవరి గురించి Idea లేదో? ఆ Idea లేనపుడు, ఇలాంటి కోట్లాది సూర్యులను నియామకం చేసి, ఒక క్రమ పద్ధతిలో నడిపిస్తున్న వాడి సత్తా గురించి మనం ఏమీ తెలుసుకో లేం. ఈ సంపూర్ణ సృష్టికి అంటే సౌర మండలానికి కూడా సూర్యుడే అధినేత. భౌతికంగా

గ్రహాలు సూర్యుని చుట్టూ తిరుగుతున్నాయి. అందులో ఒక గ్రహం పృథ్వి. ఏ విధంగా భౌతికంగా భూమి సూర్యునిచుట్టూ తిరుగుతుందో ఆలోచనలు కూడా సూర్యుని నుండే వుద్భవిస్తున్నాయంటారు ఋషులు. భౌతికం ఎక్కడుంటుందో, సూక్ష్మం అక్కడుంటుంది. ఆ సూక్ష్మం వెనకాతల కారణం ఒకటుంటుంది. ఈ సూక్ష్మ కారణాలు మనం అర్థం చేసుకోడానికి కొన్ని ఉదాహరణలు మనం చాలా స్పష్టంగా తెలుసుకుంటే మనం గాయత్రీ మంత్రంలోనికి చాలా సులభంగా ప్రవేశించవచ్చు. ఉదా: పాద రక్షలు ఏర్పడడానికి, వానికొక స్పష్టమైన రూపు ఏర్పడడానికి కారణం ఏంటి? కాళ్ళకు రక్షణగా జోళ్ళు ఏర్పరచటం. ఒక రాజ్యంలో ఒకరోజు వుదయాన్నే అందరూ నిద్రలేచారట. వారికి, నిద్ర లేచిన వారందరికి ఒక విషయం దృష్టిలోని కొచ్చింది. ఏ మది అంటే ఇళ్ళమీద, రోడ్లమీద, పాదలమీద ముళ్ళు అలా పాకిపోయి వున్నాయని (Over Night లో). ఆ ముళ్ళన్నీ ఛేదించుకుంటూ, ప్రజలు నానా అవస్థలూ పడుతున్నారు. ఆ ముళ్ళని పీకి పారేయడానికి ఆ రాజు ఒక Special Squad ని వేశాడు. ఆ ముళ్ళన్నీ అలా ఎందుకు పెరుగుతున్నాయో వైజ్ఞానికులు కూడా తెలుసుకోలేకపోయారు. చివరికి రాజు ఒక మీటింగ్ (సభ) వేశారు. ఆ సభలో ఈ ముళ్ళ విషయమై చర్చింపబడుతోంది కాబట్టి పిల్లా, పెద్దా అందరూ సభకు హాజరు



అయ్యారు. ఈ ముళ్ళు ఇలా పెరుగుతున్నాయి. మరి మనుష్యులు నడవ లేకుండా వున్నారు మనమేం చేద్దామన్నారు? ఒకడు మనవీధులంతా కూడా తోలు పరిచేద్దాం, తోలులోనుండి ముళ్ళపైకి రాలేవు గనుక మనమంతా హాయిగా నడిచేయవచ్చు. ప్రక్కలకు ముళ్ళు పెరుగుతూ వుంటాయ్ అన్నాడు. అద్భుతంగా వుంది, సరే చేసేద్దామన్నాడు రాజు. ఇదంతా ఆ సభలోని వారికి మంచినీరు అందిస్తున్న ఒక బాలుడు విన్నాడు. అతను కావాలని వినటంలేదు గానీ, అప్రయత్నంగా సంభాషణ అతని చెవిలో పడుతున్నది. ఆ బాలుడు మహారాజా! నేనో చిన్న సలహా ఇస్తాను. వీధులంతా తోలు పరిచే బదులుగా, చిన్న తోలుముక్క ఎవరి కాళ్ళకు వాళ్ళు కట్టేసుకుంటే, ఆ ముళ్ళ బాధ వుండదు కదా! అన్నాడు. అలాగ పాదరక్షలు తయారయ్యాయని ఒక కథ వుంది. ఇంతకూ ఇదంతా ఎందుకు చెప్పుకొచ్చానంటే పాదములకు బాధ కలుగకుండా రక్షణ నిచ్చేటటువంటి ఆలోచనా విధానము మూలకారణం. ఆ ఆలోచనకు మూలకారణమైన పాద రక్షణలోనుండి భూతకాలంలో రాజులు వేసుకునేటటువంటి చెమ్కీ చెప్పులనుండి, (వీని రూపు మీరు ఊహించుకోగలరు కదా!) ఈనాడు మనం వేస్తున్నటువంటి షూస్, రకరకాల చెప్పులు మనం వూహిస్తూ వాడకంలోకి దింపేశాం. రేపు రాబోయే కాలంలో Automatic గా తన Size

మార్చేసుకుని ఎవరి కాలికి వేసుకుంటే, వారి కాళ్ళకి సరిపోయే
ట్లుగా Develop అయ్యేటటువంటి చెప్పులు రావచ్చు. ఇదంతా
ఏంటి? పాదరక్షణ మూలకారణమైన సూక్ష్మ ఆలోచనలు. కానీ,
అన్ని ఆలోచనలూ కార్యరూపం దాల్చవు. ఎందుచేత? అతి
సుందరమైనటువంటి, అతి సన్నని గుడ్డతో పాదరక్షలు తయారు
చేయవచ్చు. అసంభవం కాదది. కానీ, తయారు చేసినా, అవి
ఉపయోగ పడవు కాబట్టి, ఆ ఆలోచన రూపు దాల్చదు.

ఆలోచనలలో కొన్ని మాత్రమే స్థూల జగత్తులోనికి ప్రవే
శిస్తాయి. స్థూల జగత్తులో ప్రవేశించే పాదరక్షల వెనుక కొన్ని
ప్రవేశించని, పాత కాలంలో ప్రవేశించి ఈ నాడు వుపయోగ
పడనటువంటి, వానిని గురించిన ఆలోచన రావచ్చు.

స్థూల జగత్తులో కార్యాచరణ చేస్తున్నట్టి సంఘటన వెనుక
ఒకే ఒక మూలకారణం వుంటుంది. ఈ మూల కారణానికి అనేక
ఆలోచనలు వస్తూ వుంటాయి. ఈ అనేక ఆలోచనల మూలము
ననే ప్రతీ వ్యక్తీ ఎదుటివాడిని తప్పు పట్టుకుంటాడు. ఎందుకంటే
వాని దృష్టిలో వాడు ఏది కరెక్టు ఆలోచన అని అనుకుంటాడో ఆ
ఆలోచన భౌతిక జగత్తులో అలాగే వుండాలనుకుంటాడు. ఆ ఆలో
చనలే రకరకాలుగా రూపుదాల్చవచ్చు. ఇది గనుక మనం అర్థం



చేసికుంటే స్థూల, సూక్ష్మ కారణ శరీరాలంటే ఏమిటో అర్థమౌ
తాయి. వీనికి ప్రేరణాశక్తికూడా ఆ సూర్యుడే.

ఆలోచనలు కూడా సూర్యుని నుంచే వుద్భవిస్తున్నా యం
టారు ఋషులు. భౌతికం ఎక్కడో సూక్ష్మం అక్కడే, దాని
వెనుకే కారణం వుంటుంది. అనేక రకములైన ఆలోచనలను
అర్థం చేసుకుంటే స్థూల,సూక్ష్మ,కారణ,శరీరాలు అర్థమౌతాయి.
వీనికి ప్రేరక శక్తి, ప్రేరణా శక్తి సూర్యుడే. సూర్యునియొక్క
స్థూల స్వరూపం ఏ విధంగా మన స్థూల శరీరాన్ని పోషిస్తుందో,
మన శరీరం మొత్తంకూడా పరమాణువుల సముదాయమే.
కేంద్రకము చుట్టూ గ్రహాలు ఎలా తిరుగుతున్నాయో, ఎలక్ట్రాన్లు
కూడా అలాగే తిరుగుతున్నాయి. అలాగే భౌతిక జగత్తులో
సూర్యుడు ఎలా పని చేస్తున్నాడో, శరీరంలోని పరమాణువులూ
అలాగే పనిచేస్తున్నాయి. అందుచేత ఆలోచనలు కూడా అలాగే
ప్రేరిత మవుతాయనే రహస్యాన్ని ఋషులు కనుగొన్నారు.

ఆధ్యాత్మికత నిత్యజీవితం నుండి వేరైన (దూరమైన)
ఒక వస్తువు కాదు. నిత్యజీవితంలో అభిన్నమైన వస్తువు. ఆధ్యా

---

నువ్వు ప్రార్థించేటప్పుడు దేనిని కోరుతావో, అవి నీకు
వస్తాయని, నువ్వు వాటిని పొందుతావని నమ్ము.

"మార్కు" 11 : 24.

త్మిక జీవిత విధానమంటే, జంతుస్థాయి నుండి పరిణామ
క్రమాన్ని తన చేతిలోనికి తీసుకుని, తొందరగా ముందుకు సాగే
టటువంటి విద్య. ఇక్కడ ఎవరో ఏదో చెప్తారు. వారేదో చేస్తారు,
మనమేం చేయనక్కర లేదనే "భావన" తీసేయాలి. మొత్తం
పరిణామ క్రమంలో మనిషికి మాత్రమే తన జీవితాన్ని మలచు
కోడానికి వీలౌతుంది. మానవ జీవితం లభించిందీ అంటే అర్థం
పరిణామ క్రమాన్ని మన చేతిలో వుంచుకోవచ్చు. ఇది మామూ
లుగా Class Work లో మనం చేస్తున్నదే, పిల్లలు Class లో
పాఠాలు జరిగేటప్పుడు పాఠాలు వింటాడా? పాఠ్యేతర విష
యాలు గమనిస్తాడా? అన్న దాని మీదే ఆ పాఠం వాడికి ఎంత
వస్తుందన్నది ఆధారపడి వుంటుంది. అలాగే "ఈ సృష్టి" అనే
విశాలమైన ప్రయోగశాలలో సూర్యుడనే చేతనత్వము మన
ఊహకు అందనట్టి అద్భుతమైన ప్రయోగం జరుగుతోంది. అది
మన కన్నులు తెలియదు. అంతే అసలా ప్రయోగ లక్ష్యము మన
మేదో అనుకుంటామేగానీ, అది మాత్రం కాదది. మనిషి ఏం
చేస్తాడు? ఎక్కడి కెడ్తాడు? అనేది సూర్యునికి పట్టదసలు. ఎం
దుకూ పనికి రానటువంటి నగణ్య కంటే నగణ్యమైనటువంటి
జీవిత పరమాణువు మనం. ప్రాణ పరమాణువు అతి చిన్న
కణములోను, సూర్యునిలోను వున్నటువంటి అగ్ని యొక్క
స్వభావము ఒక్కటే. పరిమాణంలో తేడా వుంది గానీ, స్వభా



వంలో లేదు. ఇది మొదటిగా మనం నేర్చుకొన వలసినది.
మనకీ సూర్యునికి ఏ విధమైన తేడా లేదు గానీ, మనలో అది
నివురు గప్పిన నిప్పులాంటిది. దీనిపై పంచ కోశాలనే ఐదు రక
ములైన ముసుగులు పడ్డాయి. ఈ ఐదు రకములైన కోశము
లను అనావరణం చేయడానికి కావలసిన విధానములు గాయత్రి
పంచకోశసాధనలో చెప్పబడ్డాయి. మన ఆలోచనలు, మన
సంకల్పములు, మన క్రియలు (Thoughts, Emotions, Acti-
ons) సూర్యుని యొక్క సంకల్పము, సూర్యుని యొక్క ఆలో
చనలు-సూర్యుని యొక్క క్రియలు, కర్మలతో సారూప్యత వహిం
చడానికి మనం ప్రయత్నం చేస్తే "సిద్ధపురుషులం"అవుతాం.
అంటే ఆ సారూప్యత సిద్ధిస్తుంది. ఎన్ని రకాలుగా ఎన్ని ఆధ్యా
త్మిక సంస్థలున్నప్పటికీ, ఎందరో మహానుభావులు వచ్చినప్ప
టికీ వారు చేయ గలిగిందొక్కటే. సూర్యుని నుండి శక్తి-ఆలోచ
నలు-సంకల్పములు తీసుకొనుటయే. ఆ సూర్యుడనేవాడే లేక
పోతే? ఉదాహరణకు మనం జ్యోతిష్య శాస్త్రం కూడా ఆ Angle
లోనే చదువుతున్నాం. ఇన్నాళ్ళూ మనం చెప్పుకున్నటువంటి
"నేను" అనే ప్రజ్ఞయే మనలోని సూర్యుడు. ఆ "నేనే" లేకపోతే?
మన కోరికలూ లేవు, సంకల్పాలు లేవు, కర్మలూ లేవు. అలాగే
ఈ సృష్టి మొత్తానికి కారణమైనటువంటి 'నేను' అనేటువంటి
ఉత్పత్తిస్థానము సూర్యునిలో వుంది. నేను అనే సరికి మన

దృష్టి భౌతికతపై పే పెడుతుంది. ఇదే అలవాటులో పొరపాటు. నేను కెమిస్ట్రీపాఠం చెప్పాను అన్నపుడు, ఈ భౌతిక శరీరం మీద చెప్పలేదు. ఏ చేతనత్వం కెమిస్ట్రి నేర్చుకున్నదో ఆ చేతనత్వమే కెమిస్ట్రి చెప్పింది. ఆ చేతనత్వానికి కెమిస్ట్రి అవగాహన లేకపోతే, ఈ భౌతిక శరీరం ఏంచేయలేదు. అలాగే సూర్యుడు అనగానే భౌతిక సూర్యునిలోకి గాక, సూర్యుని చేతనత్వం, సూర్యుని ఆలోచనలోనికెళ్ళాలి. అపుడు ఈ సూర్యుడు ఏవిధంగా భౌతిక జగత్తులో గ్రహాలన్నింటిని, తిప్పుచున్నాడో, ఏ విధంగా వృక్షాలకీ, జంతువులకీ, మానవ కోటికి, సమస్త ప్రాణికోటికీ కేంద్ర బిందువగుచున్నడో, ఆరహస్యం మనం తెలిసికోగలుగుతున్నాం. ఈ రహస్యాన్ని తెలిపేదే పైన చెప్పిన నాభి చక్ర జాగరణ ప్రక్రియ.

---

కస్తూరి మృగం తనలోని సువాసనకు ఆకర్షింపబడి, అది ఎటునుండి వస్తుందో తెలియక ఎంతోదూరం పరుగెట్టి అలసిపోతుంది. చివరికి అది ఒకచోట పడుకుంటుంది. తన తలను, నాభివరకు వంచుకున్న స్థితిలో ఆ సువాసన తనలోనిదే నని గ్రహించి, అందులో తన్మయమవుతుంది — "కబీరు".

## సూర్యవేధన ప్రాణాయామంతో తన యందు గల ప్రాణాగ్నియొక్క జాగరణ

ప్రస్తుతం మనం సూర్యవేదన ప్రాణాయామంతో మన యందుగల ప్రాణాగ్నియొక్క జాగరణగురించి అవగాహన చేసి



కుందాం. సూర్యవేధన ప్రాణాయామం అంటే రోజూ ఈ Camp Class లలో మీరు చేస్తున్నదే,కొత్తదేంకాదు. ఇది ఒక క్రియ. ప్రతి కర్మకాండ వెనుకా కొన్ని ఆలోచనల సముదాయం వుండాలి. ఆలోచనలకు, సంకల్పానికి మధ్యగల తేడా గుర్తుంచుకోవాలి, ఆకలేస్తుంది, అన్నంతినాలి ఇది ఒకసంకల్పం. అన్నంలో ఏం తినాలి? ఇక్కడ మీ అందరి ఆలోచనలు వేరు వేరుగా మారిపోతాయి. ఎవరిఇష్టం వారిది. ఆహారం తీసుకోవాలి అనే వాని దగ్గర మనకెన్నో ఆలోచనలు వస్తాయి. ఈ ఆలోచనలన్నీ కర్మకు జోడింప బడాలి. మనం తినదలచిన దానిని, ఆ వస్తువును మనమే చేసుకోవాలి. ఇది మనం ముందే వూహించుకోవాలి. కొన్ని రకములైన ఆహార పదార్థములను మనం అప్పటికప్పుడు తయారు చేసుకోలేం. వానికి కొన్ని భౌతికమైన పరికరముల సమకూర్చుకొన వలసి వుంటుంది. ఈ మూడు స్థాయిలుగానే ఇక్కడ భౌతికమైన కర్మ చేస్తున్నాం. ప్రాణాయామం అనే కర్మలో ఎడమవైపు నుండి శ్వాస పీల్చుకున్నాం. కుడివైపునుండి దాన్ని వదిలేశాం. మళ్ళీ కుడివైపునుండి శ్వాసపీల్చుకున్నాం. దీన్ని ఎడమవైపు నుండి వదిలేశాం. ఇది ముందు పటిష్టం కావాలి. ఈ కర్మ మనకు తెలియకుండా దానంతట అదే హాయిగా (అయాచితంగా) గమనం రావాలి. గమనం వచ్చిన తరువాత దీనితో ఆలోచనలు కలుపుతాం. ఈ ఆలోచనలను ఎలా

కలుపుతామో జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి. ఎడమనుండి లోనికి వెళ్ళే శ్వాసను Cold Current లేదా Negetive Current అనవచ్చు. కుడివైపు వెడుతున్నటువంటి శ్వాసను Positive Current అనవచ్చు. మొత్తం Electricity ఈ Positive, Negitive ల మీదనే ఆధారపడి వుంది. మీరు శ్వాస ఎడమవైపునుండి పీలుస్తున్నపుడు వెన్నుపూస ఎడమభాగం నుండి శ్వాస (or) శక్తి, ఆ చల్లని శక్తిధార మూలాధారం వరకు అలా క్రిందికి దిగుతున్నట్లు భావన చేసుకోవాలి. Actual గా దీన్ని మీరు విద్యుత్ పరంగా అర్థంచేసుకుంటే Step Down, Transformers, Step Up Transformers అని Transform rs వుంటాయి. దీనికి మనకు Scientific అవగాహన లేకపోయినప్పటికి కూడా, కొన్ని విషయాలు మనం స్థూలంగా గుర్తుంచుకోవచ్చు. ఇప్పుడు ఒక బ్యాటరీ నుండి కరెంటు వెడుతుందను కోండి. అది ఐదు చుట్లు చుట్టామనుకోండి (తీగను) మళ్ళీ బయటకు వచ్చింది.

ఈ బయటకు వచ్చినటు వంటి తీగలో ఐదు ఓల్టుల కరెంటు వుందనుకోండి, ఈ తీగలనే మనం బయటకు తెచ్చి పదిసార్లు తిప్పామనుకోండి, బయటకు వచ్చిన ఐదు ఓల్టుల కరెంటు పది ఓల్టులుగా మారిపోతుంది. రెట్టింపు అవుతుంది. ఇక్కడంతా చేసింది కరెంటే గానీ మనం చేసిందేమీ లేదు.



అక్కడ చుట్టల యొక్క సంఖ్యను పెంచాం. మనం ఇంకొక విధంగా ఆలోచించి పది చుట్టలు వున్న కరెంటు నుంచి బయటకు వస్తున్నటువంటి తీగలు 10 ఓల్టులున్నాయను కోండి. దానిని ఐదు చుట్లకి దింపామనుకోండి, ఆ కరెంటు 10 ఓల్టుల నుండి ఐదుఓల్టులకు తగ్గిపోతుంది. ఇది స్థూలంగా మనం అర్థం చేసికోవడానికి చెప్పే ప్రక్రియ. దాని వెనుకనున్నట్టి వైజ్ఞానికత, సిద్ధాంతాలు మనకి అవసరంలేదు, కానీ, మనం ఏం చేస్తున్నాం? శ్వాసను ఎప్పుడైతే పైనుండి క్రిందికి దింపుతున్నామో చుట్లు తగ్గుతున్నాయి. 16 Rounds నుండి 12 కు, 12 నుండి 10-6-4. అంటే ఆసూర్యుని నుండి శక్తిని Step Down Transformer లో వుండేటటువంటి ప్రక్రియే శరీరంలో కూడా జరుగుతుంది. ప్రకృతిలో మనకు లభించే అన్ని Inventions మన భౌతిక శరీరాన్ని చూసే కనిపెట్టారు. ఆఖరికి Computer కూడా మన మెదడు యొక్క కాపీయే. అలాగే కెమెరా కంటి నుండి. అలాగే మనశరీరంలో నిబిడీకృతమైనట్టి శక్తులనే బయటకు తీస్తున్నాం. శ్వాస క్రిందికి దిగి 16-12-10-6-4 (వెన్నుపైని చక్రములలోని రేకుల సంఖ్య విశుద్ధి 16, అనాహతం 12, మణిపూరకం 10 స్వాధిష్టానం 6, మూలాధారం 4, ఇది క్రిందినుండి మరలా Reverse అవుతుంది.

ఇలా Reverse అయిన శ్వాస లోనున్న కషాయ కాలుష్యాలన్నిటినీ తీసుకుంటూ పైకొచ్చి వదిలేస్తుందన్న భావన చేయాలి. అలాగే కుడివైపు నుండి పీలుస్తున్నపుడు క్రిందికి దిగుతుంది. ఎటువేపు నుంచి క్రిందికి దిగుతుంది? ఎవరి కుడి వేపు నుంచి వారికి కుడివైపుకి, మళ్ళా ఎడమ వైపునుంచి బయటకు వస్తూ వుంటుంది. అంచేత యిక్కడనుండి కాకుండా! Note That Place Only యిక్కడ (Place only) జరిగేటటువంటి ప్రక్రియను మూలాధారం వరకు తీసికెళ్ళడానికి ప్రయత్నం చేయండి. కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ఈ సూర్య వేధన ప్రాణాయామమంటే రోజూ మనం చేస్తున్న ప్రాణాయామమే. ఈ ప్రాణాయామంతో పాటు భావనకూడా కలపండి. ఏమని భావన కలపాలి? శ్వాస లోపలికి వెడుతోంది. విశుద్ధ-అనాహత-మణిపూరక-స్వాధిష్టాన-మూలాధారం వరకూ వెళ్ళి పోయింది. వెళ్ళిపోయిన తరువాత మళ్ళీ కుడివేపుకి తిరిగింది. మూలాధార-స్వాధిష్టాన-మణిపూరక-అనాహత-విశుద్ధిలో నుండి బయటకు వచ్చేసింది. మెల్లగా అలా వెడితే దాంట్లో లీనమైపోతారు మీరు. శ్వాసతోపాటు మీరు అలా లోపలికి వెళ్ళిపోండి అంటాను కదా నేను. అలా వెళ్ళిపోండి, నడుంతిన్నగా వుంచుకొని, అలా శ్వాసలో కెళ్ళిపోండి 5 ని॥లు. ఎడమ



వైపు నుంచి వెన్నుపూస ఎడమ భాగం నుంచి శ్వాస క్రిందికి దిగుతుంది. మళ్ళా అది కుడివేపుకివచ్చి, పై వేపుకి వచ్చి, కుడి శ్వాస ద్వారా లోపలికి వెళ్ళిపోతుంది. అలాగే కుడిశ్వాసద్వారా ఎడమవైపుకి తిరిగి,ఎడమ వైపునుండిపైకివచ్చి(ఎడమ)నాశిక ద్వారా పైకివెళ్ళిపోతుంది.ఆవిధంగా దాన్ని సముద్రమంథనము అన్నారు.కుడివేపునించి క్రిందికిదిగి, సముద్ర మంథనముఅంటే మామూలుగాసముద్రాన్ని మంథనంచేస్తున్నపుడుఆమంథరపర్వతంపడిపోతూవుంటేదాన్ని విష్ణువుకూర్మావతారం ఎత్తి దాన్ని వీపు మీద మోశాడు. ఇక్కడ మీరు గుర్తుంచుకోండి. అపానవాయువు తోటి లోపల వున్నటువంటి సూక్ష్మమైన వాయువుపేరు కూర్మము. మూలాధారందగ్గర వుండేటువంటి అపానవాయువుతోపాటు మహా ప్రాణముతో పాటు సంచరించేటటువంటి సూక్ష్మవాయువు పేరు కూర్మము. ఇక్కడ వాసుకి అంటే అనేక రకాలుగా మీరు అర్థం చెప్పుకోవచ్చు. కానీ దాన్ని వసుగా గనుక మనం అర్థంచేసుకుంటే ఈ శరీరాన్ని ఉపయోగించుకుంటున్నాం? మనలో ముద్రతో విత్+స అంటే 'విత్తు' 'ముద్ర' అంటే సీలు. మనలో సీలు పడిపోయి వున్నాయి, జంతు వాసనలు. మానవుడికి శోభించనటువంటి అనేక కషాయ కల్మషాలు ముద్రపడి వున్నాయి ఈ చక్రాల్లోనే, మనము ఈ షట్ చక్రాల గురించి, యోగ గ్రంథాలు చదివినపుడు ఈ షట్ చక్రాలలోనే మనలో

వున్నటువంటి అనేక సంస్కారాలు నిబిడీకృతమై వుంటాయి,
ఎప్పుడవుతే మనం శ్వాసని ఇష్టపూర్వకంగా, లోతుగా పీల్చి
పంపిస్తామా ఏమౌతాయవి? కదుల్తాయవి. ఒకసారా? ఒకసారిలా
పీలుస్తాం, ఇంకొక సారిలా పీలుస్తాం. అంటే ఏమౌతోందది?
మంధనం గావింప బడుతుంది. ఈ మంధనం ఎప్పుడౌతే
గావింప బడుతుందో? మంచీ వస్తాయి, చెడూ వస్తాయి. హాలా
హలమూ వస్తుంది. ఇటు అమృతం కూడా వస్తుంది. అంచేత
ఎప్పుతూ కూడా ఈ సముద్ర మంధనం చేస్తే అంతా హాయి
గానే వుంటుందను కోకండి. దాంతోపాటు వచ్చేటటువంటి ఆ
Negetive Aspects ని తీసేటటు వంటి ప్రయత్నం కూడా
చేయాలి. ఈ Negetive Aspects ని తీసి వేసేటటు వంటి
ప్రయత్నం చేయడానికే ఈ సూర్య వేధన ప్రాణాయామం.
తరువాత నిద్రాణమై వున్న దానిని జాగృతం చేసే విశ్వాత్మ
యగు సూర్యుని గురించి ధ్యాన ధారణ చెయ్యండి. అంచేత
ఎప్పుడైతే మనం ప్రాణాయామం చేస్తామో, ఈ ప్రాణాయా
మంలో ఏంచేశామో, మళ్ళా మీరు అక్కడది Mechanical గా
(యాంత్రికంగా) చేశారాను కోండి, ఏ Results రావు. Correct
గా చేశారను కోండి ఈ క్షణం లోనే రిజల్ట్సు రావటం మొద
లెడతాయి.

ఇప్పుడు మనం Exercises చేశాం. ఈ Exercises
Results ఎక్కడో Bank లో Deposit అయి Meturity time



వచ్చాక ఒక్కోసారి With draw చేయుటం ఏం జరగదది. ప్రతి
రోజూ మన శరీరంలో మనం చేసినటువంటి Exercises కు తగి
నటు వంటి మార్పు లొస్తుంటాయి. అలాగే ఈ ప్రాణాయామం
చేస్తున్నపుడు సముద్ర మంధనం అన్నటు వంటి కథ వున్నదే
దాన్ని జాగ్రత్తగా చదవండి. దాంతోపాటు "గాయత్రీ
మంత్రంలో మెరిసే వజ్రాలు" అనే పుస్తకం చదవండి.
14 వజ్రాలున్నాయి. 14 రత్నాలు బయటకు వచ్చాయని మనం
చదువుతాం. ఆ 14 రత్నాలనీ జాగ్రత్తగా చదవండి. ఆ 14
రత్నాలకీ సంబంధించి నటువంటి మన శరీరంలో వున్నటు
వంటి నాడీ కేంద్రాలున్నాయి. ఇడ-పింగళ-గాంధారి-హస్త
జిహ్వ-కుహ్రు-సరస్వతి-పూషా-శంఖినీ-యశశ్విని-వారుణి-
అలంబుష-విష్ణోధర-పయశ్విని. ఆ పేర్లకి-ఆ రత్నాలకీ మధ్య
వున్న Link గనుక మీరు పట్టుకోగలిగితే, శ్వాస మనం పీలు
స్తున్నప్పుడు ఏ విధమైనటువంటి ఆలోచనలు చేయాలో మీకు
తెలుస్తుంది. మీకు Confuse చేసేసి, యింతలా చెప్తే అసలు
మేం 'చెయ్యం' అనకండి. Confuse అవనక్కరలేదు, గాబరా
పడ నక్కరలేదు. అలవాటు చేసోక్కండది. మనకీ తెలిసినా తెలి
యక పోయినా స్విచ్ ఆన్ చేస్తే కరెంటు ఎలా వస్తుందో-
కరెంటలా వస్తుంది. కానీ, దాన్ని ఉపయోగించు కోవటం

నేర్చుకోటానికి ఈ సిద్ధాంతం అంతా తెలుసుకుంటున్నాం మనం. అంచేత ఎప్పుడవుతే మనం ఈ సముద్ర మంథనం చేస్తామో మన వెన్నుపూస మీద వున్నటు వంటి ప్రాణశక్తి తరంగాలతో బయటకు వచ్చేటటువంటి కుసంస్కారాలని, అక్షణమే నాశనం చేసేయటానికి చెప్పిన విశ్వాత్మ యగు సూర్యుని గురించిన ధ్యాన ధారణ. ఈ ధ్యాన ధారణ చేసే విధానంలో మీరు చాలా గుర్తుంచుకోవాలి. అంటే ఇందాక మనం చెప్పుకున్నాం, స్థూలమైనటు వంటి కర్మ, కర్మ వెనకాతల అనేక ఆలోచనలు, ఈ ఆలోచనల వెనకాతల ఒక సంకల్పము. ఒకే సంకల్పము అనేక ఆలోచనలకి కారణం అయింది. చివరికి అనేక ఆలోచనల్లోనుంచి, ఒకే ఒక్క కర్మగా మారుతుంది. అదే "ఏకోహం బహు శ్యామా" అనే Principle. అంచేత మనం ఈ సవితా ధ్యానం చేస్తున్నపుడు (ఒకసారి ప్రొద్దున్న యిక్కడ Tape పెట్టికూడా చేయించాం) అదే సవితా ధ్యానం. పూజ్య గురుదేవులు చెప్పే ప్రాతః ధ్యానమిది.

కొంచెం జాగ్రత్తగా అర్థం చేసుకుందాం. మీరు కళ్ళు మూసుకు వినండి. ఇక్కడ వచ్చినటు వంటి విధానాన్ని మీరీ క్షణమే అమల్లోకి పెట్టేయండి. ప్రాణాయామము తరువాత చేయ వలసిన ప్రక్రియ ఇది. కళ్ళు మూసుకుని నడుము నిటారుగా వుంచుకోండి. శాంతమైనటు వంటి చిత్తము. మిగతా ఏ



ఆలోచనలూ మీకు రానివ్వకండి. ఎంత మంది వున్నా కూడా సాధకుడెప్పుడూ కూడా ఒంటరి వాడే. వాడి సాధన వాడిదే తప్ప వాడితోపాటు ఎవ్వరినీ తీసి కెళ్ళలేడు. శాంతమైన చిత్తము, స్థిరమైనటువంటి శరీరము. నడుము తిన్నగా వుంది. ఎడమ చేయి క్రిందన, కుడి చేయి పైన, ఏ ధ్యానం చేయాలన్నా ఈ ఐదు షరతులూ పాటించాలి. 1) శాంత చిత్తము 2) స్థిర శరీరం 3) నడుం తిన్నగా నుండుట 4) రెండు చేతులూ ఒడిలో వుండాలి. 5) కళ్ళు మూసి వుండాలి. ఇక కళ్ళు తెరవకండి. ఈ స్థితి రావడానికి సుమారు 5 ని॥లు పడుతుంది. కానీ, మనం గత 15 రోజుల నుండీ ఇదే Mood లో వుంటున్నాం. కళ్ళు మూసుకుని ఎదురు గుండా నల్లటి చీకటి, కారుచీకటిని గమనించండి. భావనా ప్రధానమే ధ్యానమంతా కూడా. ఇక్కడ తూర్పు దిశలో బంగారు రంగు "సూర్యోదయం". బంగారు రంగు సూర్యోదయం ఇంకా స్పష్టంగా అందమైనటు వంటి Land Scrape చూసినంత అందమైన రూపకల్పన చేసుకోవాలి మీరు. ఊహా చిత్రాన్ని నిర్మించుకోవాలి. ఇక్కడి Spiritual Astrology లో 3 రంగుల గురించి E. K. గారు చెప్పింది తెలుసుకున్నాం.

సంచిత ప్రారబ్ధ సంస్కారాలేమైనా వుంటే దానిని నిర్మూలించ గలిగేటటు వంటి శక్తి "పసుపురంగు"లో వుంది. అలాగే

పెద్ద పెద్ద కార్యాలవీ తలపెట్టి నప్పుడు పసుపురంగు బట్టలు కానీ, పసుపు గడపలకు రాయటం అవీ చేస్తాం. ఎందుచేత నంటే మనలో నిద్రాణమై యున్న ఏవైనా కుసంస్కారాల వల్ల ఆ బృహత్తరమైన కార్యానికి విఘ్నం కలుగుతుందేమోనని.

మన మిప్పుడు ఏం చేస్తున్నాం? ఏ సృష్టికి, ఈ సోలార్ సిస్టంకి కారణమైన సూర్యుడున్నాడో, అతని నుంచే "Direct" గా బంగారు కిరణాలు గ్రహిస్తున్నాం మనం. చాలా అందంగా మీకు నచ్చిన రీతిలో ఆ బంగారు రంగు కిరణాలు మీ మీద పడటం ఊహించు కోండి.

సాధనా రహస్యము భావనలో వుంది. అందుకే Repeated గా శ్రీ కృష్ణుడు మొత్తు కుంటాడు, "యద్భావం, తద్భవతి" అని. మీరు ఏమిభావించు కుంటే అదే అవుతుంది. బంగారురంగు సూర్యుడు-సవిత. సవిత అంటే ఆ సూర్యుడి వెనకాతల వున్న సంకల్పశక్తి. ఇదిభౌతికంగా మన కంటికి కనిపించేది ఒకగోళం మాత్రమే. కానీ, ఈ గోళానికి ప్రాణం యిచ్చేటటు వంటి శక్తి ఒకటివుంది. దాన్ని సవిత అంటాం మనం.అంటే ఆ సూర్యుడి వెనకాతల వున్న సంకల్పశక్తి, సవితాశక్తినుంచి బంగారుకిరణాలు, తేజస్వి పరబ్రహ్మ,సవితాబ్రహ్మ. ప్రకాశము అంటే జ్ఞానము. ఆ జ్ఞానాన్ని సూర్యుడినుంచి పీల్చుకోండి. బ్లాటింగ్‌పేపరు, స్పాంజి



నీళ్ళ నెలా పీలుస్తుందో అఊహ. ఆ ఊహ చాలా ముఖ్యం. ఆ ఊహ లేకపోతే ధ్యానం ఏమీ వుండదు. ధ్యానం చేస్తామని సంవత్సరాలు గడిపేస్తాము. ఏంజరుగదు. కారణం ఏంటంటే? ఊరికే ఏం వుండ దక్కడ ఖాళీగా కూర్చుంటాం. మీలో ఆ అక్షరాలాక్కరండి. విశ్వవ్యాప్తమైనటు వంటి ఆ సూర్యుడి బంగారు వర్ణములు సువర్ణములు మీలో ధారణ చెయ్యాలి. పీలండి వాట్ని. దానినే ప్రజ్ఞ అని కూడా అంటాం. సవిత యొక్క వర్చస్సు అగ్ని ఊర్జా తీక్షణత. ఆతీక్షణత Feel అవండి. ఆ వేడి Feel అవండి. రామకృష్ణ పరమహంస ఈ ధ్యానమూ అది చేస్తున్నప్పుడు అసలా సంఘటన జరిగి పోతూ వుండేదట ఎదురు గుండా. అలాగ ఆ సవితా శక్తి బంగారు కిరణాలు ఆకర్షించండి. సవిత అనగానే బ్రహ్మ వర్చస్సు. అతడే మనకు ఉపాస్యుడు. ఆరాధ్యుడు. ఇష్ట దేవత. మనలక్ష్యం. ఈ సవిత యొక్క బంగారు కిరణాలే మన లక్ష్యం. మత్తులోని వెళ్ళ కూడదు. అసలు మంచిది కాదది. చాలా Active గా వుండాలి. పాదరసంలాగా చురుగ్గా వుండాలి. కానీ స్థిరంగా వుండాలి.

## నిద్రాణమైయున్న దానిని జాగృతం చేసే విశ్వాత్మయగు సూర్యుని గూర్చిన ధ్యాన ధారణ

ఆ సవితా శక్తి వర్షము- అమృత వర్షము, అంతరిక్షము నుండి మన మీద పడుతోంది. బ్రహ్మ రంధ్రము నుండి మీరు

స్వీకరిస్తున్నారు దాన్ని. ఆ జల్లు పడనివ్వండి. బంగారు రంగు జల్లు, బంగారు రంగు కిరణాలు ఈ అమృత వర్షంతో మనలో వున్న ఆత్మశక్తి వికసితమై, ఫులకితమై, ఉల్లాసవంతమౌతోంది. ఆ ఉల్లాసాన్ని, ఉత్సాహాన్ని Feel అవండి. ధ్యానం చేసి వచ్చిన తరువాత మత్తుగా వుంటున్నాం. కాదు, ఉల్లాసంగా వుండాలి. మనిషి చాలా Active గా వుండాలి. సూర్యుడు చూడండి ఎంత Active గా వుంటాడో! సవ్యాప్తమైన ఆత్మ యందు సమర్థత, శక్తి జాగరూకత, సరసత-మెల్లిగా సాధకుడు ఇక్కడొక High Jump చేయాలి. సాధనాత్మక మైనటు వంటి High Jump. మిమ్మల్ని మీరు ఆ సూర్యుడిలో కలిపేసుకోండి. సాధకుని యొక్క సవిత యందు సమర్పణ-విసర్జన-విలయము-సమన్వయము-సమాపన-శరణాగతి. మొత్తం మిమ్మల్ని మీరు ఆ సూర్యునిలో కలిపేసు కోండి. ఏ విధంగా అవుతే నిప్పుతో కలిసిన ఇంధనము నిప్పుగా మారిపోతుందో, సూర్యుడితో కలిసిన సాధకుడు సూర్యుడిలా మారిపోతాడు. ఆ సవితా శక్తి ఆత్మ శక్తియందు ప్రవేశం. భావ చేతన యందు తీక్షణత యొక్క అనుభూతి. మన ఆలోచనా సరళి, మన సంకల్ప సరళి, మనం జీవించే సరళి ఇదిమొత్తము కూడా ఆ సూర్యుడి యొక్క ప్రచండ తీక్షణ, సువర్ణ కిరణాలతో మారి పోతుంది. స్థూల శరీరమందు ఈ సవితా శక్తి ఓజస్సుగా, సూక్ష్మ శరీరమందు



తేజస్సుగా, కారణ శరీర మందు వర్చస్సుగా మారుతోంది. పవిత్రతత-ప్రసన్నత-విశిష్టత యొక్క దివ్య అనుభూతి. ప్రకాశ పుంజము పైపునకు అనవరత అనుగమనము. అణచి పెట్టలేని ఉల్లాసముల అనుభూతి. కళ్ళు మూసుకుని అలాగే వుండి మనస్సును నాభి చక్రము వైపుకి తీసుకురండి. నిన్ననే మనం నాభి చక్రము గురించి తెలుసుకున్నాము. ఆ బంగారు రంగు కిరణాలు నాభి చక్రమున ప్రవేశము. ఆ ఊపు. ఆ లోపలికి వెడుతున్నపుడు నాభిచక్రములో జరిగేటటు వంటి ఊపును గమనించండి. స్థూల శరీరములో మార్పు. ఆప్రచండ మైనటు వంటి ఓజశ్శక్తి, స్థూల శరీరంలోకి నాభి ద్వారా ప్రవేశిస్తుంది. వాక్కులోనే వున్నారు తప్ప భావంలోకి వెళ్ళటం లేదది. ఆవూహ తీసుకురండి. ఈ నాభి చక్రములో ప్రవేశించినటు వంటి కిరణాలే మెల్లిగా వెన్నుపూస నుంచి పైకి లేచి హృదయ స్థానంలో ప్రవేశిస్తున్నాయి. సూక్ష్మ శరీర జాగరణ చేస్తుందన్న భావన. ఇంకా తీవ్రమైనటు వంటి భావన చేయండి. ఆ Picture చాలా స్పష్టంగా వుండాలి. అప్పుడే ధ్యానాల యొక్క లాభం. వినిపూరు కుంటే శబ్దం మాత్రమే. భావం కలిపితే Bullet లాగా పని చేస్తుందది. నాభి చక్రమునుంచి బంగారు రంగు సూర్య కిరణాలు ఓజస్సుగా మారి అక్కడినుంచి పైకి వెన్నుపూస ద్వారా హృదయ చక్రములో ప్రవేశము, తద్వారా సూక్ష్మ

శరీర జాగరణ. సూక్ష్మశరీరమంటే మన ఆలోచనలు, సూర్యుడి లాంటి ఆలోచనలు. సూర్యుడి యొక్క ఆలోచనలే మన ఆలోచనలు. ఇంక సాధకుడి ఆలోచనేం వుండదు. High Voltage తో సంపర్కము ఏర్పడినప్పుడు High Potential సంపర్కం కలిగినప్పుడు Low Potential చేయగలిగేదేంలేదు. దానికి Surrender అయిపోటమే. మన ఆలోచనలన్నీ కూడా ఆ సవితా శక్తి, ధ్యానసారము అదే మార్చుకుంటుంది. మీరు చూస్తూ వుండండి అంతే. ఆ సూక్ష్మ శరీరాన్ని ఎలా మారుస్తోందో, అది హృదయమువద్ద.

ఈ రకరకాలైనటువంటి శక్తులను అది ఏ Combination లో ఆకర్షించుకుంటుంది? కొబ్బరి చెట్టవుతే, అది ఆకర్షించుకునే Combination వేరు. అదే నిమ్మ చెట్టవుతే అది ఆకర్షించుకునే Combination వేరు. ఇలాగ ఖనిజ జగత్తులోంచి ఎవల్యూషనరీ సైకిల్‌లో వృక్ష జగత్తులోకొచ్చి-వృక్ష జగత్తులోంచి ఎవల్యూషనరీ సైకిల్‌లో జంతు జగత్తులో కొచ్చినపుడు మనం ముఖ్యంగా గమనించ వలసినటువంటి మార్పు ఏంటంటే, జగత్తు వరకు కూడా జీవించే విధానం కానీ, జీవించే అలవాట్లు గానీ ఏ విధమైన మార్పు లేకుండా అనాదిగా ఒకేలా వుంటాయి. కానీ, మాన

"THERE WAS NO SECOND.
IT HAD NO PARTNER"

—అరవింద



వుడు అనేటటువంటి జంతువెప్పుడొతే ఏర్పడతాడో, వాడిలో ఓ తమాషా అయినటువంటి Situation Develop అవుతుంది. అందులో ముఖ్యంగా IVth Round లో వున్నామని చెప్తారు మనకి భవిష్యద్దర్శకులు. అంటే, ప్రతీ Planetary Cycle కూడా 7 చక్రాలు తిరుగుతుందీ అనీ, అందులో ప్రస్తుతం మనకు (3)1/2 చక్రాలు పూర్తిచేసి నాలుగో Round పూర్తి చేయుటంలో వున్నామని, నాలుగో Round ఏంటీ అంటే "సమతాస్థితి". Balancing State అంటే, అటు మంచి వేపూ వెళ్ళచ్చు - ఇటు చెడు వేపూ వెళ్ళచ్చు. ఆ స్థితిలో వున్నాం మనం. అంటే జ్యోతిశ్శాస్త్ర ప్రకారం మనం చెప్పుకోవాలంటే తులా రాశిలో వున్నాం. మన ఆసనాల భాషలో చెప్పుకోవాలంటే మయూరాసనం వేయచ్చా? వేయగలమా? లేదా అనే స్థితిలో వున్నామన్నమాట. వెనకాతల బరువెక్కువైతే కుదరదు. మయూరాసనం అది. మయూరాసనం వెయ్యగలిగామంటే సమతా స్థితిలోకి వచ్చేసినట్టే మనం. అందుకే మయూరాసనం రెండు విచిత్రమైన శక్తులకి వాహనంగా పనిచేస్తుంది. ఒకటి కార్తికేయుడికి-ఒకటి సరస్వతికి. ఈ రెండూ రెండు విచిత్రమైనటువంటి శక్తులు ప్రపంచంలో. అవి మనం తరువాత తెలుసుకుందాం. దేవతా శక్తుల గురించి మాట్లాడుతున్నపుడు, ఇక్కడ మానవ శరీర నిర్మాణంలో జరిగినటువంటి అద్భుతమైనటువంటి విషయ మేంటంటే "అష్టవసువు"లున్నారు ప్రకృతిలో. "అష్ట వసువు లంటే అర్థమేంటీ? "భూమి రాపోనలో

వాయుః ఖం మనో బుద్ధి రేవచ" పృధ్వీతత్వము, జలతత్వము, అగ్నితత్వము, వాయుతత్వము, ఆకాశతత్వము. వీటికంటే సూక్ష్మమైనటువంటి మనస్సు, మనస్సు కంటే సూక్ష్మమైనటువంటి బుద్ధి, వీటన్నంటినీ Control చేస్తున్నటువంటి ఎనిమిదవదైనటువంటి ప్రజ్ఞ. ఇవే (ఎనిమిది) అష్టవసువులు. స్థూల జగత్తులో పనిచేసేటటువంటి అష్టవసువుల్ని, మనిషి సూక్ష్మజగత్తులో ఆ అష్టవసువుల్నే వుపయోగించుకుంటూ, ఈ వైజ్ఞానిక పరమైనటువంటి Research అంతా చేస్తున్నాడు. పృధ్వీ తత్వాన్నుపయోగించుకుంటూ, జలతత్వాన్నుపయోగించుకుంటూ, అగ్నితత్వాన్నుపయోగించుకోటమే కదా! మీకు Civilization ఈనాడున్నటువంటి Civilization మనం జాగ్రత్తగా చూస్తే, దేన్నుపయోగించుకుంటున్నాం? Industries లో కానీ, ఇక్కడకానీ, అక్కడ కానీ. ప్రతీ చోటా కూడా అగ్నినే ఉపయోగించుకుంటున్నాం. సాధకుడేం చేస్తున్నాడు? వాయువునుపయోగించుకుంటున్నాడు.

## సర్వాంగ పూర్ణచికిత్స దేవాధిదేవుడైన సూర్యుని మహత్ భూమిక :-

నిన్న గాయత్రీ మంత్రానికీ, సూర్యుడికీ వున్న సంబంధం, సూర్యుడినుంచి వస్తున్నటువంటి సువర్ణమయ శక్తిధారలు

---

"కొన్ని రహస్యాలను అనంతకాలంలో
ఛేదించడానికి వదిలిపెట్టు."
—"యుక్తేశ్వర్"



"నాభి", "హృదయ", సహస్రార చక్రాలలో అవధారణ చేసుకుంటూ స్థూల, సూక్ష్మ, కారణ శరీరాల జాగృతికి ఏ విధమైనటువంటి ప్రయత్నాలు చేసుకోవాలో చదువుకున్నాం మనం. దీని తరువాత యిప్పుడు "సర్వాంగ పూర్ణ చికిత్సలో దేవాధిదేవుడైన సూర్యుని మహతీ భూమిక". ఇక్కడ ఈ సాధనలన్నీ ఈ మునులు, ఈ ఋషులందరూకూడా మానవజాతికి అందిస్తున్నటువంటి విశేషం ఏమిటనేది మనం కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోవాలి, గుర్తుంచుకోవాలి. దీన్ని మర్చిపోవటం వల్లే చాలాసార్లు మనం సాధనా మార్గంలో సాధన చేస్తున్నాం అనేటటువంటి భ్రమలో జీవిస్తుంటాం. సముద్రంలో 2-3 కిలో. మీ. దూరంలో రెండు ద్వీపాలుండేవి, ప్రతి పూర్ణిమకు ఈ రెండు ద్వీపాల మధ్య నున్న యువకుల మధ్య Boatrace జరుపబడుతూవుండేవి. ఒక పూర్ణిమకు ఈ ద్వీపం నుంచి పోటీకి ఆ ద్వీపం వెడితే, రెండో పూర్ణిమకు ఆ ద్వీపం నుండి యువకులు ఈ ద్వీపానికి వచ్చేవారు.ఒకసారి పూర్ణిమకు బాగా తర్ఫీదయినటువంటి ఒక యువకుల సమూహం ఈ ద్వీపం నుంచి ఆ ద్వీపానికి వెళ్ళడానికి పడవలో సిద్ధమయింది. చాలా ధృడంగా, చాలా బలంగా తెడ్లు వేయగల యువకులు మేమే ఈ పోటీలో ఖచ్చితంగా గెలుస్తామనే ధీమాతో తయారయ్యారు. పోటీ మరునాటి ఉదయం. వీరు ఈ సాయంత్రమే బయలుదేరి, అక్కడ Rest

పుచ్చుకుని, రెండో రోజు ప్రొద్దునే Prepare అవుదామని బయలుదేరారు.

తెడ్లు విపరీతంగా వేసేస్తున్నారు. తెడ్లుమీద తెడ్లు. సూర్యోదయం అయ్యేసరికల్లా వాళ్ళెక్కడున్నారూ? అక్కడే వున్నారు. ఎక్కడ బయలు దేరారో అక్కడే వున్నారు. కారణ మేమంటే ఆ పడవ లంగరు ఎత్తబడలేదు. పడవ బయలు దేరాలంటే మొట్ట మొదటి విషయం పడవని వదలాలి. అలాగే మనం కూడా Pre Conceived Notion తో, మనకు సత్యం అర్ధమై పోయింది. ఇదే సత్యం అనే భ్రాంతితో అనేక సాధనలు చేసి పారేస్తూ వుంటాం. కానీ, ఏమవుతుందది? ఏదో ఒక Notion కి కట్టుబడి వుండి పోతాం. మన మెక్కడ తిరిగినా "గుడు గుడు గుంచిం, గుండా రాగం" మళ్ళా అక్కడే వుంటాం. ఒక ఎద్దు ఎలాగవుతే రోజల్లా తిరిగినా ఎక్కడుందీ అదంటే? అక్కడే వుంటుంది. కానీ, అది మనుకుంటుందీ? కొన్ని వందల కి. మీ. నేను తిరిగాను అనుకుంటుంది. అంచేత మన ఋషులు ఏ సాధనా రహస్యాన్ని మనకి అందించారో, దేని కండిస్తున్నారో, ఏ ఉద్దేశ్యం కోసం మనమీ సాధనలన్నీ చేస్తున్నామో మర్చిపోతే - మీకు చాలా సార్లు చెప్పాను సాధన లీకాలంలో ఎలా అయిపోయాయంటే, సాధన సాధన కొరకే తప్ప లక్ష్య హీనమైనట్టి సాధనలొద్దు.



ఈ మధ్యకాలంలో ఒక క్రొత్త జాతివారు బయలుదేరుతున్నారు. కోరికలుండరాదనేది వారి సిద్ధాంతం. కోరికలేవుండక పోతే, అసలీ సాధన లెందుకు చేయాలో నాకూ అర్థం కాలేదింత వరకు కూడా. వాళ్ళ ననవసరంగా అడిగి నేను దెబ్బలు తినదల్చుకోలేదు. కానీ, నా మనసులో నున్న అనుమానం అదన్న మాట. మీకే కోరికా లేదు. నిష్కామ కర్మ, అసలు చేయుటం ఎందుకు? కర్మ అసలు ఎలా చేయుగలరు మీరు? నిష్కామ కర్మ చేయగలిగేటటువంటి స్థాయి ఎక్కడొస్తుంది? ఎలా వస్తుంది? ఈ ప్రశ్నలు మనం వేసోక్కవాలి. ఈ ప్రశ్నలయొక్క జవాబే "సర్వాంగపూర్ణచికిత్సలోదేవాధిదేవుడైన సూర్యుడియొక్కమహతీ భూమిక". మనల్ని కట్టిపడేసేటటువంటి గ్రంథు లేంటసలు? కట్టి పడేసేటటువంటి Problems ఏంటంటే? ఒకటి మనం ఏ దేశ, కాల, పరిస్థితులలో ఎక్కడ జన్మించామో, అక్కడ ఆచారాలు, అక్కడ వ్యవహారాలు చాలా Correct అనిపిస్తూవుంటాయి. అందరమూ ఒకటే అని పాటలు పాడేస్తూ వుంటాం. T V. లో చూపించేస్తూ వుంటాం. వేదిక లెక్కి లెక్చర్సు దంచేస్తూ వుంటాం. కానీ, 'రామ' అంటే మన హృదయం స్పందించినట్లుగా, "అల్లా" అంటే స్పందించదు. కారణమేమంటే "అల్లా" అనే ఆ శబ్దము భగవంతుడిదే అని తెలిసినా, (అంతెందుకు? శివకేశవులు బ్రహ్మాండంగా కొట్టేసుకుంటారు అనుకుంటాం.) మొట్టమొదట మన్ని

బంధించేదేమిటి? అంటే దేశ, కాల పరిస్థితులు. "అరవిందో" శిష్యురాలు "మదర్". Medicine గురించి ఒక మాట వ్రాసిందావిడ. Use the Medicine which is the Fashion of the Day. ఏదో అనారోగ్యంతో వచ్చిన వారెవరో, మందులు వాడాలా Mother? ఏం మందులు వాడమంటారు? "ఏం మందులు వాడతారు". Use the Medicine which is the Fashion of the Day అన్నారావిడ. ఒక్కొక్కసారి ఒక్కొక్క Medicine ఆ దేశ కాలాలలో ప్రాచుర్యం పొందుతూ వుంటుంది. కానీ, అక్కడ Mother చెప్పిన ఉద్దేశ్యం ఏమిటి? నువ్వు ఒక్క దానికే బంధింపబడిపోకు. ఏ మందు కూడా క్యూరాల్ (Cureall) కాదు. ఏదీ కూడా Protect కాదు. Protection కి నువ్వు వెళ్ళిపోతే ప్రతిదీ Perfect అయిపోతుంది తప్ప నీకు అన్నీ Perfect కాదు. "పూర్ణమదః" .... "ముదచ్యతే" అన్న మాట. ఋషులు అనవలసిన మాట. మనం అనవలసిన మాటే కాదు, మనకి అదే లక్ష్యం. ఆ Goal కి మనం వెళ్ళాలి. సంపూర్ణ ఆరోగ్యం కూడా ఆ పూర్ణత్వంలోని ఒక భాగమే. ఆ పూర్ణత్వంలోని ఒక భాగానికి, మనం జాగ్రత్తగా ఆలోచిస్తే మన దేశకాల పరిస్థితులలో వున్నటువంటి అలవాట్లు, ప్రకృతి ద్వారా ఇవ్వబడుతున్న అలవాట్లకి, మనకి మనస్సులోనే ఒక గీత గీసేసుకుంటాం. ఇదే Correct అని. దానికీ చాలా తేడా వుంది. ఎందుకు తేడా వుందంటే.



ప్రకృతి అప్పుడున్నటువంటి, దేశకాల పరిస్థితులు, సామూహిక కర్మ ఆధారంగా. ఆహారాన్ని నిర్ణయిస్తుంది. మనం పేరుపెట్టి నిర్ణయిస్తున్నాం మన ఆహారాన్నే. మనం చదివినటువంటి కొన్ని విషయాలను బట్టి, ఇది రైటా, తప్పా అన్న విషయాన్ని నేను చర్చించటం లేదు. ఎలా మనము ఇరుక్కుపోతున్నామో చెప్తున్నాను.

గురువుగారు చెప్తారు కదా! Common Sense _ Common Sense అని. అలా ప్రతీ చోటా మనం దాన్ని ఉపయోగిస్తూ వుండాలి. జ్వాలాకూల్ మహర్షి వీటన్నిటికీ కూడా ఒకే Answer ఇచ్చారు. అది ఏమిటంటే, "రాబోయేటటువంటి కాలంలో ఋషులందరి ప్రయత్నాలు కూడా ఎటువైపు వున్నాయి అంటే 'సూర్య కిరణ చికిత్సావిధానం' లేకపోతే సూర్యకిరణాలద్వారా రోగాలు నయం చేయుట అని. అతని శిష్యులడిగారు మాకెలా తెలుస్తుందదీ? అని. రాబోయే కాలం అంటే ఋషులతో పెద్దగొడవ. నేను చెప్పాను కదా! హిమాలయాలలో నాకు తెలుసున్న ముగ్గురు Friends వున్నారు. Friends అనలేం కామ్రెడ్స్. కామ్రెడ్స్ అంటే లెనిన్, Workers ఒకటి కాదు. కామ్రెడ్స్ అనుకుంటారు

---

కృష్ణావతారం కూడా గోపీ గోపకులచే కాలానుగుణమైన సాధనలు చేయించింది. ఇంద్రుని పూజ మాన్పించింది.

కానీ వాళ్ళు ??? అంచేత నాకు తెలుసున్న ముగ్గురు గొప్ప వ్యక్తులు హిమాలయాలలో సాధన చేసుకుంటున్నారు. వాళ్ళ స్థాయి ఎలా వుంటుందీ అంటే.... వాళ్ళలో ఒకడు ఈ రోజు ప్రకృతి సౌందర్యం చాలా బాగుందీ అన్నాడు. 500 సం॥ల తరువాత మూడోవాడు మన కెందుకన్నాడు? అదీ వాళ్ళమధ్య వెయ్యి సం॥లలో జరిగినటువంటి కమ్యూనికేష నన్నమాట. అం దరూ సాధన చేసుకుంటున్నారు. వాడెందుకో కళ్ళు తెరిచాడు కాబోలు By chance ప్రకృతి సౌందర్యం చాలా నచ్చింది వాడికి. అలాంటి వ్యక్తినికూడా కరిగించేటంత అందమైన దృశ్య మన్న మాట అది. ఆ సౌందర్యం చాలా నచ్చింది వాడికి. ఇది రెండోవాడు విన్నాడు. ముగ్గురూ ఒకేచోట కూర్చొని తపస్సు చేసుకుంటున్నారు. వాడికి 500 సం॥లు పట్టింది React అవటానికి. "ఔనన్నాడు", మూడో వాడున్నాడు కదా! వాడికి 500 సం॥లు పట్టింది "మనకెందుకు? అన్నాడు. మనం సాధన చేసుకోడానికి వచ్చాంకానీ, ప్రకృతి సౌందర్యం చూట్టానికా అని!

ఈ ఉదాహరణ నేను ఎందుకు చెప్పానంటే, ఋషులు కాల పరిమితి ఇదుగో అన్నారంటే అదో 500 సం॥లు కావచ్చు. అం చేత రాబోయే కాలంలో చికిత్సా విజ్ఞానం, రంగుల చికిత్సా విజ్ఞానం అవుతుందంటే అది మన జీవిత కాలంలో నా?



కాలంలో? అన్న Doubt వచ్చింది. అది అర్థమైంది [illegible] కూల్‌కి కూడా. అంచేత ఒకే ఒక్క మాట చెప్పాడు. ఏ కాలంలో అవుతే ఊదారంగుని, కాషాయ రంగుని చాలా ఎక్కువగా ఉప యోగిస్తారో, ఆ కాలంలో సూర్యకిరణ చికిత్సా విజ్ఞానం క్రిం దికి దిగిపోయి వుంటుంది. కానీ. క్రిందికి దిగిపోయినా ఇప్పు డొక మందు Laboratory లో కనిపెట్టినా, దాన్ని మళ్ళీ Moss Testing అని చెప్పి Group Testing అని చెప్పి ఓ 5-6 సం॥లు తీసుకుంటారు Medical Association వారు. తీసుకున్న తరు వాత దాన్ని Moss Production కి కొన్ని కంపెనీలకి Rights అమ్మేస్తారు. ఆ కంపెనీ దాని Moss Production కి కొన్ని సం॥లు తీసుకుంటుంది. అంటే ఏమిటి? ఒక మందు కనిపెట్టిన తరువాత కనీసం 7-8 సం॥ల GAP వస్తుంది. Public కి ఆ మందు రావడానికి. అలాగ ఎప్పుడైతే Orange Colour చాలా విరివిగా వాడబడుతుందో, ఎప్పుడైతే ఊదారంగు ఖచ్చితంగా రోగాల్ని నయం చేస్తుందని మనుష్యులు భావిస్తారో, అప్పుడు "సూర్యకిరణ చికిత్సా విధానం" దిగిపోయింది. కానీ, దిగిపో యిన తరువాత.... ఎన్ని సం॥లకి Common Man వరకూ వస్తుంది? చెప్పలేం అది. ఇప్పుడు EDucation దిగింది. కానీ, అది Common Man వరకూ వెళ్ళిందా? వెళ్ళ లేదది. ఇంకా మనం అక్షరజ్యోతి-అక్షర జ్ఞానం-అక్షర యజ్ఞం లాంటి కార్య

క్రమాలు చేయవలసివస్తోంది. అంచేత ఈ సూర్యకిరణ చికిత్సా విజ్ఞానం ఎలాగ ఒక మహత్తరమైనటువంటి భూమిక నిర్వహించబోతోందో ఇందులో చెప్పారు. సౌర మండలమునుండి వెలువడుతున్న ఊర్జా ప్రవాహాలతో ఒకటేమిటి, రెండేమిటి, జీవితం యొక్క సమస్త గతి విధులూ ప్రభావితం, పరివర్తితం అవుతున్నాయి. వీటన్నింటిలోనూ మానవస్వాస్థ్యానికి దోహదపడటం విశేషమైనది. ప్రాచీన కాలంలో ఔషధంతోపాటు సౌరపరివారముయొక్క ఊర్జా ప్రవాహములను గురించి రహస్యాత్మక జ్ఞానం పాలు, నీరువలె కలసి వున్నది.

సూర్యకిరణాలలో 7 రంగులుంటాయి. V.I. BGYOR. ఇందులో గ్రీన్ కలర్ నరాలకి చాలా బాగా పనిచేస్తుంది. అంటే నరాలకి సంబంధమైన వ్యాధులకి ఆకుపచ్చరంగు చాలా బాగా పనిచేస్తుందీ అని. అంచేత ఈ గోముఖాసనం అదీ వేస్తున్నప్పుడు ఆకుపచ్చరంగు కర్టెనో లేకపోతే ఆకుపచ్చరంగు దుప్పటినో ఏదో మనం వేస్కున్నామనుకోండి. అంటే మీకు మళ్ళా మీకా భావం రావచ్చు. మధ్యన ఆకుపచ్చరంగు ఉపయోగించు

---

దురాచార భూమిలో-సదాచారాన్ని నింపగల్గాలి
అర్థరహిత ఆచారంలో-సదాచార అలోచనలు రేకెత్తించాలి.
—ఖురాన్



కోమని చెప్తూ, ఆకుపచ్చరంగు దుప్పటీ ఎందుకు? ఆకుపచ్చరంగు, ఆకుపచ్చ రంగుగా కనిపించటానికి కారణం ఏంటంటే మిగతా రంగులన్నీ అది శోషించేస్కుని ఆ ఒక్కరంగునే అదిబహిర్గతం చేస్తుంది అంతే. మన కంటికి ఆకుపచ్చరంగు కనిపిస్తోందీ అంటే ఆకుపచ్చ రంగు కిరణాలు మనలోకి వస్తున్నాయనే అర్థం. అంచేత ఆకుపచ్చరంగు దుప్పటి వేసుకున్నామనుకోండి. మీరూ చూడండది. ఈ సూర్యకిరణ చికిత్సా విజ్ఞానం ఎంత బాగా అయిందీ అంటే, Operations అవీ జరుగుతున్నపుడు Nerves Cut అవుతాయి సాధారణంగా. ఏంటీ అంటే Shock అంతా కూడా నాభిచక్రం వద్ద వస్తుంది. అంచేత ఆపరేషన్ అవీ చేసేటప్పుడు గత 7-8 సం॥లు లేక 10 సం॥ల క్రిందట నుంచో తెల్లటి ఏప్రాన్‌కి బదులు ఆకుపచ్చ ఏప్రాన్ వాడుతున్నారు. international గా ప్రపంచ మంతటా కూడా ఎక్కడ ఆపరేషన్ థియేటర్ వున్నా కూడా అక్కడ Green కలరే ఉపయోగిస్తున్నారు, అంచేత దిగి పోయిందప్పుడే. సూర్యకిరణ చికిత్సా విజ్ఞానం దిగకపోటమంటూ ఏంలేదు. అలాగే పసుపు రంగు మీరు ఎంత ఎక్కువగా ఉపయోగించుకోగలిగితే సంచిత ప్రారబ్ధం అంత త్వరగా నాశనమైపోతుందని Spiritual Astrology లో జ్వాలాకూల్ చెప్తారు. ఈ Esoteric Ast.ology పుస్తకంలో మీకింకా స్పష్టంగా అవగాహన కావాలంటే Spiri-

tual Astrology అనే E. K. గారి Book ని మీరు జాగ్రత్తగా ఈ దృష్టికోణంలోచదవండి. Yellow రంగు ఎక్కడెక్కడ ప్రారబ్ధము మనకి అడ్డు తగులుతుందో, పూర్వజన్మ సంస్కారాలు అడ్డు తగులుతున్నాయో, (అందుచేతే బ్రహ్మచర్యం ఇచ్చేటప్పుడు కూడా పసుపురంగు బట్టలే వేసుకో మంటారు.) అక్కడ అది వాడబడుతుంది. పూర్వజన్మ సంస్కారములు దీక్ష యిస్తున్నప్పుడు అడ్డు తగులకుండా పసుపురంగు బట్టలు అవీ ఇస్తారు. అది ఆనవాయితీగా చేసుకున్నాం కానీ, ఆ రంగుని ఉపయోగించుకోవటం లేదా రంగుని. ఉపయోగించ గల్గితే.... రాబోయే కాలంలో ఆ రంగుల్ని ఉపయోగించుకొనే పూర్తిగా మార్చేయవచ్చు. ఇంకా సూర్యవిజ్ఞానంలో ఈ B I V మూడు రంగులున్నాయి. ఈ మూడు రంగులూ ఒక విధంగా ఒకే స్థాయి గల రంగులు. వాటిలో తేడా ఎక్కడొస్తుందంటే, "నీలము" నీలములో కొంచెం ఎరుపురంగు కలిస్తే I అవుతుంది. దాన్ని తెలుగులో వంకాయ రంగు అంటాం. ఇంకాస్త ఎరుపురంగు ఎక్కువవుతే Violet అంటాం. అంటే ఎరుపు-నీలము ఈ రెండు రంగుల మిశ్రమాలు అద్భుతమైనటువంటి ఆరోగ్యాన్ని ఎలా ఇస్తాయి అనేది ఇప్పటికింకా సవ్యమైనటువంటి అవగాహన రాలేదు. నేను చదివిన పుస్తకాల్లో కూడా లేదు. కానీ గురుదేవులు వ్రాసిన పుస్తకాల్లో ఏం చెప్తారు అంటే "నీలిరంగు సదాలోచనలకి ప్రతీక.



మంచి ఆలోచనలు నీలిరంగు ద్వారా మనలో దానంతట అవే దిగుతాయి. మంచి ఆలోచనలు ఎప్పుడొస్తాయో, సాధారణంగా, అప్పుడే రోగనివారణ జరుగుతుందీ" అని. ఇవన్నీ ఎక్కడ నుంచొస్తున్నాయ్? సూర్యుడి దగ్గరనుంచి వస్తున్నాయి కనుక రాబోయేటువంటి కాలంలో 7 రంగులున్నటువంటి అంతస్థులుగానీ, 7 రంగులున్నటువంటి గదులు కానీ, ఏర్పరచ బడతాయి. ఎవరికి ఏ విధమైనటువంటే రోగముంటే ఆరోగ్య నివారణ చేసేటువంటి కిరణాల దగ్గరికి చేర్చుకొని పడుకో బెడతారు అని........ "ఈ సర్వాంగ పూర్ణ చికిత్స".

మనకంటికి కనిపించేటువంటి 7 రంగులున్నాయి. మనకి కంటికి కనిపించనటువంటి ఇంకో రెండు రంగులు కలుపుతారు సూర్యకిరణ చికిత్సా విజ్ఞానంలో, ఏంటి? మనకి కంటికి కనిపించని ఇంకో రెండు రంగులు.... "Ultra Violet Infra Red". Infra Red ఇప్పుడు ఉపయోగించుకుంటున్నాం. ఈ T. V. Telecost, దాని తరువాత ఈ T V. ట్రాన్స్మీటర్‌ని దూరంగా వుంచుకొని, మనం, Operate చేస్తామో, ఏ మంటాం దాన్ని? "Remote Control" అంటాం ఇదంతా Infra కిరణాలు. సూర్యకిరణాలనుంచి వచ్చేటటువంటి Infra Red కిరణాలనే మనం ఉపయోగించుకుంటాం. Infra Red కిరణాలు వేరు చేయటం

ఎలా? అంటే ముందసలా ఏడు రంగులు వేరు చేయటం తెలియాలి. Infra Red అంటే తెలిసిన తరువాత దాన్ని వేరు చేయటానికి కావలసినటువంటి అపరేటస్ కావాలి. యంత్రం కావాలి. అలాంటి యంత్రాలు చాలా ఖరీదైనవి. కానీ, Infra Red కి ఇంకో మాట తెలిసికుందాం మనం.

తెలుసుకున్న తరువాత దాన్నుపయోగించుకో గలమో లేదో తెలుసుకుందాం. Infra Red అనే దానికి మామూలు భాషలో వేడి అంటాం. వేడి ఎక్కడ వుంటుందో అక్కడ Infra Red కిరణాలు వున్నాయి. వేడి ఎక్కణ్ణుంచి వస్తుంది? యజ్ఞ కుండంలో వున్నటువంటి వేడి మనం దేనికి వుపయోగించుకుంటామంటే? ఈ Infra Red కిరణాలను ఒక విశుద్ధమైనటువంటి పరిస్థితిలో కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి. Red Colour wave Length కంటే ఎక్కువగా Wave Length వున్నటువంటి వాటిని Infra Red కిరణాలు అంటాం. కిరణాలు అంటే ఏంటి? తరంగాలు ఒక తరంగానికి ఇంకో తరంగానికి మధ్యనున్న దూరాన్ని Wave Length, తరంగ దూరం అంటాం. Red యొక్క wave Length చాలా ఎక్కువ. Violet యొక్క Wave Length చాలా తక్కువ. Red Colour యొక్క Wave Length ఇంకొంచెం పెంచామనుకోండి. ఎరుపురంగు కనిపించదు మనకి. వేడి కని



పిస్తుంది. అంచేత ఎరుపురంగుకీ-వేడికీ చాలా దగ్గర సంబంధం వుంటుంది.కొంచెం వాటి Wave Length మారితే వేడికాస్తఎర్రగా మారుతుంది. ఎరుపురంగుకిరణాలలో Wave Length మారితే అది కంటికి కనిపించదు మనకిస్పర్శకొస్తుంది. "రూపము"-"స్పర్శ" ఈ రెండూ యజ్ఞకుండంలో మనం వుపయోగించుకుంటాం. ఎలా ఉపయోగించుకుంటాం? ఈనాడు ఏ Radio Waves అంటూ వుంటామో, ఈ Radio Waves అన్నీ కూడా విభిన్న Wave Length Infra Red Waves వేడితో వచ్చేటటువంటి కిరణాలనే Infra Red Wave Length అని చెప్పి, ఒక్కొక్క కి. మీ. దూరం వెళ్ళగలిగేటటువంటి Wave Length గల వాటిని ఈ "Radio Waves గా, T. V. Waves గా, వుపయోగిస్తున్నాం. అంచేత అగ్ని కుండంలో గనుక మనకు కావలసినటువంటి అగ్నిని అంటే వేడిని మనం పుట్టించగలిగితే అలాగే కావలసినటువంటి సమిధలను ఉపయోగించగలిగితే అది Transmitter Waves లాగే పనిచేస్తాయి. సూర్యోపాసనతో రోగనివారణ ఒక చమత్కారమైన రహస్యం. దీనితో బ్రహ్మాండముయొక్క ఊర్జా ప్రవాహముల సంతులనము అంతర్గ్రహములదుష్ప్రభావ నివారణ ముడివడి ఉన్నాయి. అదృశ్యమైన, మహత్వ పూర్ణమైన భూమికను నిర్వహించే సౌరమండలముయొక్క దైవీయ జ్ఞానముతోనే చికిత్సా అనుసంధాన ప్రక్రియను జోడిస్తే, రోగాల కారణం, నివారణల ఆశ్చర్య జనకమైన సూత్రంచేతికి చిక్కుతుంది.

## ఆరోగ్యదాత-జీవనప్రదాత సూర్యదేవుడు :-

మేం వీనిలో ఇంతగొప్ప సైంటిస్టులం, ట్రాన్సిమీటర్ను-
టెలీకాస్టు కనిపెట్టేశాం అన్నారే తప్ప, ఋషులు చెప్పిన Infra
Red Waves కనిపెట్టటానికి చర్మం వుంది. Red Colour కని
పెట్టటానికి కళ్ళున్నాయి. ఈ రెంటినీ వుపయోగించి మనం ఏం
Transmit చేస్తున్నాం? Sound Transmit చేస్తున్నాం. అలాగే
ఇప్పుడు దూరదర్శన్‌లో ఏం చేస్తున్నాం? ఆకృతుల్ని Trans
mit చేస్తున్నాం. అదే యజ్ఞంలో వాళ్ళు (ఋషులు) చేసేవారు.
కానీ, ఆ భావన మనం కలుపలేకపోతున్నాంగనుక, వృత్తిమంట
లాగే అయిపోయింది యజ్ఞం. ఇక్కడ మీరు చాలా జాగ్రత్తగా
అర్థం చేసుకోవలసింది ఇది. ఈ Chapter చాలా జాగ్రత్తగా
మళ్ళీ చదువుకోండి. తేజస్-వర్చస్-అంటే నాభి ద్వారా గ్రహిం
చేటటువంటి కిరణాలు, హృదయం ద్వారా గ్రహించేటటువంటి
కిరణాలు, సహస్రారం ద్వారా గ్రహించే కిరణాలని మాత్రమే
గుర్తుంచుకోండే తప్ప. వాటికి భౌతికమైన అర్థాల నివ్వకండి
మళ్ళా మీరు. ఆ అర్థాలలో ప్రయోగింపబడటంలేదిక్కడ. వేదా
లలో కూడా, ఆ అర్థాల్లోనే ప్రయోగించాం. ఇప్పుడు Short
Wave (I) Short Wave (II) Short Wave (III) వుందనుకోండి.
Bands మారుస్తాం, అలాగే "నాభి" ఇదొక Band, హృదయం



ఇదొక Band, సహస్రారం ఇందొక Band. మానవీయ జీవి తానికి సంబంధించినంతవరకు There are only Three Bands. అందుకే Three Dimentional World అంటాం.

అంచేత సూర్యుడినుంచి వస్తున్న కిరణాలకికూడా మూడు రంగులే పెట్టాంమనం. ఎరుపు-పసుపు-నీలం. ఇక్కడ ఈ మూడు రంగులుకూడా ఏది ఏ చక్రముద్వారా ఆకర్షింప బడుతున్నాయ్? ఎలా Receiving అవుతోంది అన్నది పుస్తకాల్లోకన్నా మీ అంతట మీరు పట్టుకోటం మంచిది. ఎలాగూ Receive అవుతుందది. మన కిష్టమున్నా, లేకపోయినా, Short Wave (III) on చేసుకుని, Short Wave (II) Band పట్టుకోవాలంటే పట్టుకోలేరు మీరు. అంచేత మీరిక్కడ మీ ఇష్టం వచ్చిన రంగులు ఊహించుకున్నా, ప్రవేశించే రంగులు మాత్రం ప్రకృతి నిర్ధారించిన రంగులే వెడతాయి తప్ప, మనం ఊహించిన రంగులు వెళ్ళవు. అది మీరు గుర్తుంచుకోండి, జాగ్రత్తగా.

అందువల్ల ఈ మూడు రంగులు పైనుంచి క్రిందికి దిగిపోతున్నాయని ఆలోచించు తున్నామే తప్ప వీటికి రంగులు

---

ఋషిత్వం సిద్ధించడానికి, ఆధ్యాత్మిక శక్తిప్రాప్తికి ప్రచండమైన మనోనిబ్బరం ప్రతికూల పరిస్థితు లను అనుకూలంగా మార్చుకోవడం, క్రూరజంతువులకేగాక,మృత్యువు అన్నా భయపడకపోవడం చాలా అవసరం - "వేదమూర్తి"

నిర్ధారణ చేయకండి. ఈ మూడు రకాలైనటువంటి వానిని జాగ్రత్తగా చూడండి. "ఓజస్" కిరణాలేం చేస్తాయ్? శారీరకమైనటువంటి రోగాలను పోగొడతాయి. ఓజస్ కిరణాల ప్రభావం వల్ల తయారవుతున్న మందులను ఈ కాలంలో అల్లోపతీ మందులన్నారు. ఇదంతా కూడా సూర్యవిజ్ఞానం యొక్క విస్తృతమైన స్వరూపమే. కేవలం శరీరం మీద తన ప్రభావాన్ని చూపిస్తూ అంతవరకే పని చేయగల మందుల్ని అల్లోపతి అంటున్నాం. శరీరంలో ఇక్కడ మట్టంటుకుంది. ఏం చేస్తాం? మనం తీసెయ్యటానికి ప్రయత్నం చేస్తాం. అంచేత Opposit Effect ఇచ్చేటటువంటి మందులు వాడతాం. సూర్యుడిలో నుంచి వచ్చేటటువంటి ఈ ఓజస్ కిరణాలు ఏ శాస్త్రజ్ఞుడి మనస్సులోపనిచేస్తాయో, ఏ వ్యక్తి మనసులో పనిచేస్తాయో, వాడికి అల్లోపతీ మందు మీదున్న అభిమానం మనమెప్పుడూ తీసివేయలేం. తీసివేయడానికి ప్రయత్నించినా వినడు. వాడు వినడు అనడంలో, వాడిని Criticise చేయటంలేదు. వాడికా మందులే పనిచేస్తాయి. అంచేత, అది గుర్తుంచుకోండి (ఓజస్)

రెండవది "తేజస్సు". ఈ తేజస్సు హోమియోపతికి బేసిస్. వైటల్ బాడీ, దాన్నే ఈథరిక్ బాడీ అనికూడా అంటూ వుంటాం. ఇక్కడ ఏమౌతోంది? మీరు కాస్త జాగ్రత్తగా అర్థం



చేసుకోండి. బంగారము-ఇనుము-రాగి మూడు లోహాలున్నాయి. బంగారానికి కొంత బరువుంది, ఇనుముకి కొంత బరువుంది, అలాగే రాగికి కొంత బరువుంది. ఏ తేజస్సు వల్ల అంటే ఏ అగ్ని కిరణ సమూహం వల్ల.... "అగ్ని" అనే పదాన్ని మీరు జాగ్రత్తగా అర్థం చేసుకోండి. 'ఉత్కృష్టమైనటువంటి ఆలోచనల సమూహాన్ని అగ్ని' అన్నారు ఋగ్వేదంలో. "అగ్ని" ఈ భౌతికమైనటువంటి అగ్ని గురించి మనం వెళ్ళిపోక, ఆలోచన అగ్ని అంటే. కొన్ని ఆలోచనల సమూహము. కొన్ని ఆలోచనల సమూహము బాగా స్థూల జగత్తుకి దిగిపోగలిగితే అంటే ఓజస్సుతో సంపర్కమేర్పడగలిగితే "లోహాలు" మారుతాయి. ఖనిజాలుగా మారుతాయి, వృక్షాలుగా మారుతాయి అంటే అర్థం ఏంటీ ?

ఇక్కడ కొబ్బరిచెట్టు వుంది. కొబ్బరిచెట్టు కొబ్బరిచెట్టుగా మారటానికి కొన్ని ఆలోచనల సమూహం వుంది. ఆ ఆలోచనల ప్రేరణవల్ల ఇది కొబ్బరిచెట్టుగా మారుతుంది. అంచేతహోమియో విజ్ఞానంలో మనమేం చేస్తాం. ఆ ఆలోచనలను పట్టుకుంటాం. అంచేత భౌతిక శరీరాన్ని కాదు మనం Treat చేసేది. ఏ ఆలోచనల సమూహము ఈ వ్యక్తిగా ఏర్పడిందో, ఆ ఆలోచనలమీద ప్రభావం చూపించటానికి మనం ప్రయత్నం చేస్తాం. ఈ

భౌతిక శరీరానికి ఏదైనా రోగం వచ్చిందంటే అర్థమేంటి? ఏ ఆలోచనల సమూహంతో ఈ భౌతిక శరీరం ఏర్పడిందో, అక్కడ Change వచ్చింది ఆలోచనల్లో. ఏం చేయాలీ? ఏ ఆలోచనవల్ల ఈ శరీర మొచ్చిందో అదే అక్కడ ప్రవేశ పెట్టాలి. Logic అర్థమౌతోందా మీకు ? అందువల్ల Life Cures Like అన్నారు హోమియోపతిలో. ఎంచేతా? ఒక ఆరోగ్యమైనటువంటి శరీరం నిర్మించటానికి ఒక ఆలోచనతో మానవ శరీరం ధరించాడు. Sudden గా రోగగ్రస్తుడయ్యాడు ? ఏ ఆలోచనలతో అవుతే మానవ శరీరం నిర్మించుకున్నాడో, ఆలోచనలలో మార్పు వచ్చింది. అంచేత ఏం చేయాలి మీరు? ఆ ఆలోచనలు వుండేటటువంటి ఒక పదార్థముయొక్క ఆలోచనా స్థాయిని Interduce చేయాలి. పదార్థాన్ని Interduce చేస్తే లాభం లేదిక్కడ, ఆ పదార్థం యొక్క ఆలోచనలను Interduce చేయాలి. దాన్నే Rough Picture, Mentas Picture అంటాం. కానీ, అక్కడ కూడా మనం కాస్త జాగ్రత్తగా చూస్తే మళ్ళా మూడు గుణాలే వస్తాయి. మనం ఇక్కడ ఏవవుతే సత్వ - రజ - స్తమోగుణాలంటూ వుంటామో, అక్కడ Psora Sypslis Phychosis అం

---

స్వాధ్యాయం వలననే యుగపరివర్తన, నవనిర్మాణానికి అవసరమయ్యే జ్ఞానాన్ని సంపాదించగలవు. 'యుగఋషి'



అంటాం. పేర్లుమారిపోయాయి. ఎంచేతంటే జర్మనీలో వుండేటటువంటి ఒక వ్యక్తి దాన్ని కనిపెట్టాడు కనుక. మౌలికమైనటువంటి పదార్థ జగత్తులో వుండేటటువంటి గుణాల్నే వాళ్ళు వాడేది. కానీ, అతనికీ సత్వ, రజస్, తమో గుణాలనేటువంటి మాటలు తెలియవు గనుక ఆతను ఇంకో రకమైన మాటలు వాడారు.

అంచేత మళ్ళా ఓజస్ - తేజస్ అంటే అర్థమైంది కదా! ఆలోచనా సమూహం. ఈ ఆలోచనా సమూహం ఇంకొక్క Step కాస్త జాగ్రత్తగా అర్థం చేసుకోండి. ముఖ్యంగా హోమియోపతిలో Interesr వున్న వాళ్ళు దీన్నింకాస్త బాగా అర్థం చేసోక్కగలరు. సాధారణంగా మనం "Life Cures; Life అంటుంటాం కదా! కానీ Life Cures, Life కాకుండా హోమియోపతీ విజ్ఞానంలోఇంకొక విధానమైనటువంటి మందులు వాడుతూ వుంటాం. అక్కడ "లక్షణాలకి" ప్రాముఖ్యత నివ్వం. Cause కి ప్రాముఖ్యత నిస్తాం. "కజేషన్" ఉదా :- ఆకలివల్ల బాదొచ్చిందనుంకోండి. Dioscoria వేస్తాం. అక్కడా ఏ లక్షణాలున్నాయని కాదు. ముఖ్యం Cause ఏంటి? అన్నదే Grief విచారం వల్ల వచ్చింది IGnatia వేస్తాం. కజేషన్ అన్నా సంకల్పం అన్నా ఒక్కటే, వర్చస్ అన్నా ఒకటే. భాషా భేదం వల్ల ఈ గందర గోళం అంతా వస్తుందంతే, రామకృష్ణ పరమహంస అందుకే చాలా స్పష్టంగా చెప్పాడు. ముగ్గురు వ్యక్తులు మాట్లాడు

కుంటున్నారు. ఒకడు "పానీలావో" అన్నాడు. రెండవవాడు ఇంగ్లీషులో అనుకుంటాడు "పానీ" నహీ "వాటర్" అన్నాడట. మూడవవాడు వాటర్ నహీ, పానీ నహీ, "నీళ్ళు అన్నాడట. చివరికి మన జీవిత విధానమంతా భ్రష్టుత్వం చెందిపోతోంది. అందరూ ఒకటే విషయం చెప్పుకుంటున్నారు. కానీ, ఆ విషయం గురించి మాత్రం స్పష్టమైనటువంటి అవగాహన లేదు. అంచేత ఈ ఓజస్-తేజస్-వర్చస్-సత్వ, రజస్తమో గుణాలన్నా లేకపోతే సూర్యకిరణాలలో వున్నటువంటి Ultra Violet-Vibgyor-Infra Red కిరణాలన్నా, ఇవన్నీ కూడా ఒకే విధమైనటువంటి అలోచనా సరళిని చెప్తుంది. చివరికి మళ్ళా దాన్ని మనం Astrological Aspectలోకి,వచ్చేసరికల్లా E K. గారు చెప్పినటువంటి ద్రవ్యమయ, శక్తిమయ, ప్రజ్ఞామయ అంటాం. ఈ పదాలలో మనం కూరుకుపోతున్నాం తప్ప. పదాల వెనుకాతల వున్నటువంటీ అవగాహన వచ్చేస్తే ఏ పదాలు వాడినా మనకి Confusion రాదు. ఆ Confusion తీసివేయట మేమనం చేస్తున్నటువంటి ప్రయత్నం మనం క్రొత్త ప్రయత్నాలేం చేయుటంలేదు. క్రొత్త సాధనేం నేర్చుకోటంలేదు. క్రొత్త సాధనలు మనం నేర్పలేంకూడా. (1) మనం Preconceived Ideas నుంచి విముక్తి పొందాలి. (2) సూర్యకిరణాలలో వున్నటువంటి ఈ మూడు రకాల కిరణాలను Infra Red, Visible light, Ultra



Violet, Visible Light మళ్లా 7 రంగులుగా మారుతూవుంటుంది అంచేత మొత్తం వస్తాయి. "నవద్వారే పురేదేహి" అని. సూర్య చికిత్సా విజ్ఞానం వల్ల అన్నిరోగాలూ; సూర్యకిరణాలతో నయమవుతాయని తెలుస్తుంది. నేత్రరోగాలు,మానసిక అసంతులనం మొ॥ వానిని కూడా సూర్యకిరణ చికిత్స పోగొడుతుంది. సూర్యరశ్మి చికిత్సా క్రమంలో పసుపుపచ్చ రంగు జీర్ణశక్తిని అభివృద్ధి చేస్తుంది. నీలిరంగు చల్లదనాన్ని, శాంతిని ప్రసాదిస్తుంది. ఎరుపురంగు వేడిని కలిగిస్తుంది. వీటిని కలపటంతో ఇతర రంగులు తయారవుతాయి. సూర్యచికిత్సా ప్రక్రియలలో సూర్యస్నానం-సూర్యనమస్కారాలు ప్రయోజనకరంగా వుంటాయి. 'బహిరంగ వాయువు, సూర్యసంపర్కము'-పౌష్టికాహారముకన్నా ఎక్కువ ఆరోగ్యాన్ని ప్రసాదించగలదు. దీన్ని ఎన్నివిధాలుగా, ఎలా చెప్పుకున్నా కూడా మళ్ళీ తిరిగి తిరిగి, సూర్యుడి దగ్గరికే వస్తాం. లేకపోతే గాయత్రి మంత్రం దగ్గరికి. అంచేత "ఆరోగ్యదాత, జీవనప్రదాత సూర్యదేవుడు. సాధనాత్మకమైనటువంటి రహస్యాలెన్ని చెప్పుకున్నా కూడా అన్నింటికంటె పెద్ద రహస్యం ఏంటంటే, అందరం సుఖంగా ఉండాలని కోరుకోగల్గడం.

---

'నిజాయితీగా నిరంతరం భగవంతుని అన్వేషించు'

— మెహర్‌బాబా

## ఆదివారం ఉపవాసం ఎందుకు?

సాధారణంగా, మనం ఏమనుకుంటూ వుంటామంటే ఉపవాసము అనేది మన జీర్ణకోశాన్ని శుద్ధి చేయటానికి అరుగుదల మెరుగు చేయటానికి అంటే కేవలము ఈ స్థూల శరీరానికి సంబంధించినంత వరకే ఈనాడు మనయొక్క ఆలోచనలు వెడుతున్నాయి. కానీ, ఋషులు ఉపవాసం చెప్పింది, భౌతిక శరీరాన్ని శుద్ధి చేయటానికి కాదు. ఈ భౌతికశరీరం, ఏ అన్నమయ కోశం అవుతే వున్నదో ఆ అన్నమయ కోశంలో అనేక నాడీ సముదాయాలుంటాయి. ఇక్కడి నాడీ సముదాయాలని, ఋషులు వుపయోగించిన మాటకీ, ఈనాడు ఆధునిక శాస్త్రజ్ఞులు వుపయోగిస్తున్నటువంటి మాటకీ కొంచెం తేడా వుంది. ఋషులేం చెప్తున్నారంటే, ఈ భౌతిక శరీరము ఈ విధమైనటువంటి విశేషమైన ఆకృతి, ఈ విధమైనటువంటి మానసికలక్షణాలు అంటే కొందరు స్థిరంగా వుంటారు. కొందరు చంచలత్వం కలిగి వుంటారు. కొందరు ఎంత గుచ్చినా వినరు. వాళ్ళు చెయ్యదలచింది చేసేస్తూ వుంటారు. కొందరు ఇవతలి వాళ్ళు ఏమనుకుంటారోనని వాళ్ళకి ఇష్టంలేని పన్లు కూడా చేసేస్తూ వుంటారు. వీటన్నిటికీ ఋషులు చెప్పినటువంటి కారణం ఏంటి? అంటే, అన్నమయ కోశం, అన్నమయ కోశంలో ఋషులు చెప్పిందేంటి? మనం పీల్చు



కునేటటువంటి శ్వాస-72 వేల వాయునాళికల గుండా ప్రవహిస్తుంది. అతి సూక్ష్మమైనటువంటి నాళికలు అవి. రక్తప్రసరణా అవీ కాదు, వాయువు మాత్రమే అందులోంచి వెడుతుంది. రక్తప్రసరణ కాదు. వాయువు ఎలా కంటికి కనిపించదో వాయువుని ధారణ చేసేటువంటి ఈ నాళికలు కూడా తొందరగా కనిపించవు. ఇది చూడటం అంత అసంభవం కాదు. సంధ్య వేళల్లో సాధన చేయమని చెప్పటం ఇదే కారణం Main గా. మీరెవరైనా మసక మసక వెలుతురున్నపుడు గనుక చేతులిలా దగ్గరగా పెట్టుకుంటే, చేతుల మధ్య ఆ నాడీ సముదాయం ఖచ్చితంగా కనిపిస్తుంది. అది పెద్ద కష్టమేం కాదు, ఎవరైనా చూస్కోవచ్చు. అది మసక వెల్తురులోనే కనిపిస్తుంది. ఆ నాడీ సముదాయాల రంగు Smoky Gray Colour. ఆ నాడీ సముదాయాలలో 16 నాడీ సముదాయాలను ఉపత్సికలు అంటారు. ఇవి ప్రముఖ పాత్ర వహిస్తుంటాయి. ఆ నాడీ సముదాయాల పేర్లు ఇంధక, దీపిక, భోచిక, ఆప్యాయినీ. పూషా, చంద్రిక, కపిల, ధూసార్వీ, ఊష్మా, అమాయ, ఉద్గీధ, అసిత, యుక్తహిస్రా మొదలగునవి.

ఇంధకాజాతి ఉపత్యికలు చంచలత, అస్థిరత, ఉద్విగ్నతలకు ప్రతీకలు. దీపికా జాతి ఉపత్సికలు ఆవేశం కోపం కలుగచేస్తాయి. భోచికా జాతి ఉపత్యికలు అధికమైన చెమట, కఫము ,

చీము, పుసి మొదలైనవి ఎక్కువగా కన్పింప చేస్తాయి. ఆప్యోయినీ జాతి సోమరితనం, అతి నిద్ర మొదలైన వాని నుత్పత్తి చేస్తాయి. పూషాజాతి కామవాసనలను అధికం చేస్తాయి. చంద్రికా జాతి సౌందర్యాన్ని పెంచుతాయి, వాక్కు మధురంగా చేస్తాయి. కపిల జాతి వలన నమ్రత, పిరికితనం కలుగుతాయి. ధూసార్వి వలన సంకోచన శక్తి అధికమౌతుంది. ఊష్మా జాతి వలన మనుష్యునికి రొప్పు, శరీరం వేడి, తొందరపాటు, కోపం వస్తుంది. అమాయజాతి వలన ధృడత, శరీరబలం మొండితనం కలుగుతుంది. ఉద్గీధజాతి ఉపత్యికలు ఎక్కువగా నున్నవారికి ఆ, లింగమునకు చెందిన బిడ్డలు కలుగుతారు. యుక్తహిస్రాజాతి గుచ్ఛకములు క్రూరత్వమును, దుర్మార్గమునూ, పరపీడననూ ప్రేరేపిస్తాయి. వారు ధనవంతులైనప్పటికీ, అవినీతికి పాల్పడతారు. కారణం లేకుండానే ఇతరుల యెడ ఈర్ష్య, ద్వేషం, వ్యసనం పెంచుకుని అనవసరంగా దౌర్జన్యాలు చేస్తారు. ఈ జాతి ఉపత్యికలు అశాంతిని ప్రేరేపిస్తాయి. వారు, వారి శరీరాలను గూడా హింసించుకోవచ్చు. ఆత్మహత్య చేసుకోవచ్చు. వారువారి సంతానాన్ని కూడా హింసించవచ్చు. ఈనాడు Standerdగా. పనిచేస్తున్నటువంటివి యుక్తహిస్రామిశ్రజాం ఉపత్యకలే. ఉపవాసానికి, ఈతి ఉత్యికల సంశోధన, పరిమార్జనలకు చాలా దగ్గర సంబంధం వుంది. ఇలా యోగ శాస్త్రాలలో 16 జాతుల ఉపత్యికలున్నాయి.



ఋతువుల ననుసరించి శరీరంలోని అగ్నులు ఎక్కువ తక్కువలు అవుతుంటాయి. ఊష్మ, బహువృచ, హ్వాది, రోహిత అతృత, వ్యాపి అనే ఆరు శరీరగత అగ్నులున్నాయి. ఈ ఉపవాసం ఏం చేస్తుందంటే ఆ ఆరు శరీరగత అగ్నులు, శరీరంలో వున్నటువంటి ఆ 16 రకాలైనట్టి ఉపత్యికలు.(మీరు జాగ్రత్తగా ఈ 16 జాతుల ఉపత్యికల పేర్లను చదువుకొని, లక్షణాలు చదువుకుంటే అమావాస్య నుంచి పౌర్ణమి వరకు ఒక్కొక్క ఉపత్యక తనతన స్వభావాన్ని అలా వెలిగి అలా తగ్గిపోతూ వుంటుంది. ఒక్కొక్క ఉపత్యిక అమావాస్యనుంచి Start చేస్తుంది. పూర్ణిమ లోపల ఒక్కొక్క ఉపత్యిక లేచి పెరుగుతూ వుంటుంది.) ఋషులు ఏకాదశినాడు గనుక ఉపవాసం చేయగలిగితే, ఒక విశిష్టమైనటువంటి ఉపత్యిక ఏదైతే వీటన్నిటికీ మూలకారణమో, దానిమీద తన ప్రభావాన్ని చూపిస్తుందని చెప్పారు. కానీ, గురుదేవులేం చెప్తారంటే ఆదివారం నాడు ఉపవాసం చేయుటం మంచిదని. ఎందుచేత? ఉపత్యికల యొక్క విజ్ఞానం కానీ, ఉపత్యికలు ఏ విధంగా Develop అవుతున్నాయో. ఏ విధంగా తగ్గుతున్నాయో, తగ్గుతున్నపుడు ఏ విధమైనటువంటి ఉపవాసం చెయ్యాలో అనేటటువంటి విశిష్టమైనటువంటి జ్ఞానం ఈనాడు సమాజంలో లేదు ఎక్కడా కూడా. భౌతిక శరీరమైనటువంటి జ్ఞానం అయితే వుంది గానీ ఉపవాసం గురించి, ఉపత్యికల యొక్క వేడిని తగ్గించి ఉపత్యికలను సన్మార్గంపై పుత్రిప్పగలిగేటటువంటి జ్ఞానం లేదు.

కనుక గ్రహాలనుంచి వస్తున్నటువంటి 7 రకాలైనటువంటి రంగులను ఉపయోగించుకుంటూ, ఆదివారం నాడు వచ్చేటటువంటి అన్ని గ్రహాలకీ కలిపినటువంటి ధారను మనం ఉపయోగించుకొంటే ఎవరికేది కావాలో శరీరం అది లాక్కుంటూ వుంటుంది. ఎంచేతంటే ఎవరికీ Correct గా తెలీదు ఏది కావాలో? ఏది తినాలో (అంచేత ఆదివారం నాడు ఉపవాసం చేస్తే) 12 ఆదివారాలు ఉపవాసం చేస్తున్నపుడు, ఆ ద్వాదశాదిత్యులు అనేటటువంటి దాని Link ఏర్పడుతుందని. 12 రవివారాలు, సూర్య వ్రతం చేయడంలో ద్వాదశాదిత్యుల ఉపాసన చేయడం అనే లౌకిక విజ్ఞానం దాగి వున్నది. ఈ ఉపవాసం చేస్తున్నప్పుడు ఏం చెప్పారంటే, సాధ్యమైనంత వరకు తెల్లటి ఆహారం తీస్కుంటూ, తెలుపు లేక పసుపురంగు బట్టలు వేసుకుంటూ సూర్యుడియొక్క కిరణాలు నాలో ప్రవేశించి నన్ను ప్రేమిస్తున్నాయి. నేను రోగరహితుణ్ణి. అంటే ఏ కోరికతో అయితే మనం ఉపవాసం చేస్తున్నామో, ఆ భావం నిరంతరం వుంచుకోమన్నారు. సూర్యుడు తపస్సుకు అధిదేవత. రవివారం నాడు ఉపవాసం తపస్సుకు ప్రతీక. దాని పరిణామము సాధకునిలో పవిత్రత, ప్రఖరత, తేజస్వితల రూపంలో అనుభవంలోనికి వస్తుంది.



సర్వాంగ పూర్ణచికిత్సా విధానం గురించి చెప్పేశాను. అయినా ఒకసారి చూద్దాం మెడిసన్ Long Vity ని పెంచటానికుపయోగ పడాల్సిన విద్య. కానీ, అన్ని విద్యలూ ఏ విధంగా అవుతే భ్రష్టుపట్టి పోయాయో .... అలాగే Medicine ఈనాడు ఎందుకుపయోగపడుతోందంటే, రోగం తగ్గించటానికి. రోగం తగ్గించటానికి ఔషధాలు వాడాల్సిన అవసరం లేదు. ఋషులు చెప్పిన దాని ప్రకారం ఔషధాలు ఎందుకు వాడాలీ? ఆయుర్దాయం పెంచటానికి. ఆ రెంటికి తేడా ఇంకా మీకు అర్ధం కాలేదనుకుంటాను. చూడండీ! ఒక డాక్టరు మందు వేస్తున్నాడు ఒకడికి, మందు వేశాడు, రోగం తగ్గిపోయింది. అదే డాక్టరు అదే రోగానికి యింకొకడికి మందు వేశాడు. రోగం తగ్గలేదు. అదే జబ్బు, అదే జ్ఞానంతో వేశాడు. రోగం తగ్గిపోతే, నా ప్రభావం నాకు Fees యిచ్చెయండి అంటాడు. తగ్గలేదనుకోండి, "ఏం చేస్తాం, నా ప్రయత్నం నేను చేశాను అలా జరిగింది అంటాడు. కానీ, మందువేసినపుడు తగ్గిపోవాలిగా? అదే జబ్బు, అదే డాక్టరు, అదే మందు, అదే జ్ఞానం కానీ తగ్గలేదని మనం ఆలోచించం. గురువుగారు చెప్తారు "సమర్థుదారి" అని. అది ఉపయోగించం. ఎందుకుపయోగించం అంటే, ప్రపంచంలో అందరూ ఆలోచించుతామంటారే కానీ, ఋషుల ఆలోచనా విధానం వేరు. వారి వుద్దేశ్యంలో ఆలోచన దర్శనానికి దారి తీయాలి. ఆయుర్వే

దాన్ని ఉపయోగించి, ఆయుర్దాయాన్ని 2 వేల సం॥ల నుండి 5000 సం॥లకు పొడిగించవచ్చు అన్నది ఆయుర్వేదం. అంచేత ఆ ఆయుర్వేదం యొక్క మూర్ధన్య విద్వాంసులలో చరకుడు, శుశ్రుత, వాగ్భటాదుల నామాలు ముందు వస్తాయి. వీరందరూ చికిత్సా విజ్ఞానం వరకే పరిమితంగాక, జ్యోతిర్విజ్ఞానాన్ని కూడా తెలుసుకున్నారు. అంటే అన్నమయ కోశానికి కావలసిన ఆహారాన్నే సుసంస్కారితంగా ఎన్నుకోగలిగితే తద్వారా అతి పరిశుద్ధమైన మనోమయ కోశం నిర్మింపబడుతుంది. శక్తివంతమైన మనోమయకోశం శరీరంలోని బలహీనతలను Adjust చేస్తుంది. అన్నమయ కోశం యొక్క లాంజివిటీ - శక్తిని పెంచడానికి కావలసిన విద్య ఆయుర్వేదం. ఆ ఆయుర్వేదం పర్మనెంటు క్యూర్‌లోకి తోడ్పడుతుంది. అసలు మనం అన్నమయ కోశం గురించి తెలుసుకోం గదా! సూర్యుడు తపస్సుకు అధిదేవత. అందువల్ల తపస్సు అన్నమయ కోశాన్ని సవరించుతూ, సూర్యునిలో జరిగే ఆలోచనాత్మక ప్రక్రియలు (భౌతిక ప్రక్రియలు కాదు) ఉపాసించగలిగితే ఋషి సాంప్రదాయంగా ఆయుర్వేదాన్ని పునః స్థాపించవచ్చు.

## సూర్యగ్రహణము - సాధనాత్మక రహస్యాలు :-

ఆకాశంలో సూర్యుని మార్గం 16 డిగ్రీల వెడల్పు. అందులో సూర్యచంద్రులు, ఇతర గ్రహాలు చలిస్తూ కనిపిస్తాయి.



దీనిని గుర్తించటానికి 12 భాగాలుగా విభజించి, వానిని రాశులని పిలుస్తారు. ప్రతి రాశి ప్రమాణం 30 డిగ్రీ లుంటుంది. సూర్యుడు ఒక రాశి నుండి, రెండవ రాశిలోకి ప్రవేశించడానికి రెండు గంటలు పడుతుంది. సవత్సరంలో కనీసం రెండు సూర్య గ్రహణాలు కలుగుతాయి. కానీ, అవి భూమిపైకి కనిపించకపోవచ్చు.

భారతీయ తత్వవేత్తలు గ్రహణము యొక్క బ్రహ్మాండీయ రహస్యములను పిండములో, స్వయముగా శరీరములో సాక్షాత్కరింప చేశారు. ఇడానాడి నుండి ఎప్పుడు ప్రాణము కుండలినీ నాడివద్దకు ప్రయాణం చేస్తుందో అప్పుడు చంద్రగ్రహణం-పింగళా నాడినుండి ప్రాణం కుండలినిని చేరినపుడు సూర్యగ్రహణం కలుగుతుంది. తీర్థములలో సూర్యగ్రహణ - చంద్రగ్రహణ వేళలలో మంత్ర దీక్ష తీసుకొనుటకు సందేహం ఏ మాత్రం వద్దు. సూర్యగ్రహణ సమయంలో అనాయాసంగా మంత్రసిద్ధి కలుగుతుంది. గ్రహణముల వలన వాతావరణంలో కలిగే పరివర్తన మన వ్యక్తిత్వంలో, సార్థకమైన పరివర్తనను కలుగచేస్తుంది. అందువల్ల మన ఉపాసనాత్మక ఆధారం పెంపు చేసి, బలీయం చేసుకోవాలి. ఇది సంధివేళ కాబట్టి ఈ అవధిలో చేయబడే సాధన నిశ్చిత రూపంలో, భగవంతుడైన భువన భాస్కరుని అను కంపములను పొందుటలో సందేహం లేదు.

## సౌర కళంకములు-దైవీ ప్రకోపము-మహాక్రాంతి :-

పృథ్వియొక్కజీవనం సూర్యునినుండి లభించింది. ఆయన యొక్క వెలుగు, వేడిని, ధరాతలంపై అగణిత గతివిధులను నడుపుతున్నది. అనేక సంపదలను ఉత్పన్నం చేస్తున్నది. సౌరమండలము యొక్క ఇతర గ్రిహ, ఉపగ్రహములతో పోలిస్తే. ధరిత్రియొక్క వాతావరణాన్ని, వనస్పతి జగత్తును, ప్రాణి సముదాయాన్ని, సూర్యుడే అన్నింటి కన్న ఎక్కువగా ప్రభావితం చేస్తున్నాడు. ఎప్పుడైతే, సూర్యునియొక్క స్వాభావిక వ్యవస్థా క్రమంలో తేడా వస్తుందో, అప్పుడు విపత్కర పరిస్థితులు ఏర్పడి సంతులనం దెబ్బతింటుంది. ఇది భూమిపై అనేక పరిస్థితులను ప్రభావం చేయటమేగాక, ప్రాణులలోని విశేషతలను మనుష్యుల మనఃస్థితిలో కూడా మార్పులను కలిగిస్తుంది.

ఈ మధ్య సూర్యునియందు కొన్ని ప్రక్రియలు జరుగుతున్నాయి. వాని పరోక్ష ప్రక్రియ జనసామాన్యాన్ని అసాధారణ రూపంలో ప్రభావితం చేస్తున్నది. సౌరకళంకాలు, సౌరవిస్ఫోటముల అభివృద్ధి వల్ల పృధ్వీ జీవనం పైని గంభీరమైన ప్రభావం పడుతున్నది. సూర్యగ్రహంలో ఈ కళంకాలు ఉత్పన్నమవుతాయో, అప్పుడు వాని అంతరాళంలో భయంకరమైన తుఫా



నులు వచ్చి, లక్షల మైళ్ళ పరిధిలో అగ్ని జ్వాలలు వ్యాపిస్తున్నాయి. విద్యుదయస్కాంత తరంగాలు. మొత్తం సౌరమండలాన్నే ప్రభావితంగా చేసేంతగా వెలువడుతాయి. భూమికి, సూర్యునికి మధ్య ఆదాన, ప్రదానముల (లావాదేవీలు) విశిష్ట సూత్రసంబంధం ముడివడి వుంది. అందువల్ల భూమిమీద వాని యొక్క విషమ ప్రభావం అధికంగా వుంటుంది, సామాన్య స్థితి మారిపోతుంది. ఉత్పన్నమైన విపన్నత వల్ల, దృశ్యాదృశ్య ప్రభావం వల్ల మేలుకన్నా కీడు ఎక్కువగా కలుగుతుంది. ఋతువులు చలిని పెంపొందిస్తాయి. భారీ హిమపాతం జరుగుతుంది. తుఫానులు, సుడిగాలులు వస్తాయి. గాలి తీవ్రంగా వుంటుంది. ఓజోన్ పొరలోనూ, ఆక్సిజన్ ప్రమాణంలోనూ, తగ్గుదల కనిపిస్తుంది.

సూర్య కళంకాల సంఖ్యలో, అభివృద్ధి కలిగినప్పుడు, కేవలం వ్యక్తిగతం గాక, సమిష్టిగత మానవ సమాజ యొక్క ప్రవృత్తులపైనగూడా సౌర పరివర్తనల ప్రభావం పడుతుంది. హిమాలయాలలోని ఒక యోగి ఒక ఆధ్యాత్మిక కల కన్నాడు. తన సమాధిలో Liberty (స్వేచ్ఛ) Equality (సమానత్వం), Fraternity (సౌభ్రాతృత్వం) యొక్క స్వప్నం చూశాడు. అది 1781 ఫ్రెంచి విప్లవంగా రూపు దాల్చింది. భారత ప్రథమ స్వాతంత్ర్య పోరాటం, రష్యా-జపానుల మధ్య యుద్ధం మొదటి


ద్వితీయ ప్రపంచ యుద్ధాలు-భారతదేశ స్వాతంత్ర్యం ఇవన్నీ సౌర కళంకాల వలననే జరిగాయి. 1995 లోను, 1999 లోనూ సంపూర్ణ సూర్యగ్రహణం పడుతుంది. దీని వల్ల 20వ శతాబ్ధపు చివరి సంవత్సరములు చాలా భయంకరంగా వుంటాయి. మానవ జాతికీ సంవత్సరాలు అతి కష్ట కాలంగా, పరివర్తనా కాలంగా వుంటాయి.

ఆధ్యాత్మిక వేత్తలు, దివ్యదృష్టి గలవారు చెప్పే దానిని బట్టి, కాలచక్రము ననుసరించి, రాబోయే రోజులలో అధిక తీవ్రతను గలిగి, అతి శీఘ్రమైన పరివర్తననూ కలుగ చేస్తాయి. మానవుని దుర్బుద్ధిపై అంకుశం ప్రయోగించబడుతుంది. కొన్ని అజ్ఞాత కిరణాలతో, నియమాలకు తిలాంజలి వదిలి, సూర్యుడు భూమిపై గొప్ప పరివర్తనను తీసుకువస్తాడు. సూర్యుడు కేవలం భౌతిక జగత్తుకే ప్రాణం కాదు. ప్రాణులయొక్క ప్రాణ చేతనకు కూడా ప్రభువు.

---

1990, జూన్ 4, 5, 6 తేదీలలో ఏర్పడే సూర్య కళంకాల మూలంగా మానవుజాతికి కల్గే ఉపద్రవాలను Control చేయడానికే, పరమపూజ్య గురుదేవులు "శ్రీరామశర్మ ఆచార్య"గారు తన శరీరాన్ని వదిలేశారు.

# గాయత్రి అక్షయస్రోతం



# సవరణ పత్రిక

| పేజీ | తప్పు | సవరణ |
|---|---|---|
| 1. | సంసుప్తి | సుషుప్తి |
| 1. | విజ్ఞానం | విజ్ఞానం |
| 2. | మండంలో | మండలంలో |
| 6. | ఆనే | అనే |
| 7. | ఫాల్యు | ఫాల్సు |
| 13, | కరస్పాండెంట్సు | కరసాండెన్సు |
| 13. | ఆధాత్మికంగా | అధ్యాత్మికంగా |
| 14. | ABSERVE | OBSERVE |
| 14 | BELOVE, BELLOW | BELOW |
| 28. | చెపేందేమంటే | చెప్పేదేమంటే |
| 29. | పస్తొందని· | వస్తోందని |
| 30. | CURRECT | CORRECT |
| 30. | కమూనిషిక్ / కమ్యునిషిక్ | కమ్యూనిష్టిక్ / కమ్యూనిష్టిక్ |
| 3B. | SCENCE | SENCE |
| 42. | సంమృద్ధి | సమృద్ధి |
| 43. | అంటే | అంటే |
| 44. | ఇపడు | ఇప్పుడు |
| 4[illegible]. | సంపూర్ణ | సంపూర్ణ |

| | | |
|---|---|---|
| 49. | అడుగడు | [illegible]ుగడు |
| 57. | పరమహంప | పరమహంస |
| ,, | బయటకు | బయటకు |
| 59. | గుహ విజ్ఞానం | గుహ్య విజ్ఞానం |
| 62. | అయన | ఆయన |
| 64. | ప్రజ | ప్రజ్ఞ |
| 78. | కళ్లారా | కళ్హారా |
| 71. | శక్తి స్తో్త్రం | శక్తి స్రోతం |
| 74 & 75 | OF | OFF |
| 77. | వీలుటే | వీలుంటే |
| 87. | THE SOO PHYSICAL | THEOSOPHYICAL |
| 87. | EXCERCISES | EXERCISE |
| 90. | TRANSILATE | TRANSLATE |
| 91. | BRUTAS | BRUTS |
| 100. | సూర్యవేదన | సూర్యవేధన |
| 125. | ASTOLOGY | ASTROLOGY |
| 140. | మానవు జాతి | మానవ జాతి |
| 135. | LIFE CURE LIFE | LIFE CURU LIKE |